www.trinetnews.com
ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

## పిల్లనివ్వలేదని కోపం.. మేనమామ ఇంటికి కన్నం

జైపూర్: ఇష్టపడిన మరదలిని తనకు కాకుండా వేరే వ్యక్తికి ఇచ్చి పెళ్లిచేశాడనే కోపంతో ఓ యువకుడు.. ఏకంగా మేనమామ ఇంటికే కన్నమేసిన ఘటన మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారంలో చోటు చేసుకుంది. కేసు వివరాలను ఏసీపీ వెంకటేశ్వర్లు శుక్రవారం మీడియాకు వివరించారు. బెల్లంపల్లి పట్టణంలోని కాంట్రాక్టర్ బస్తీకి చెందిన వెల్డింగ్ పని చేసే మహ్మద్ మగ్ధూం, సబ్బని లక్ష్మీనారాయణ స్నేహితులు. ఇద్దరూ కలిసి మద్యం సేవిస్తున్న సందర్భంలో జైపూర్ మండలం ఇందారం గ్రామంలోని కాసింపల్లిలో తనకు ముగ్గురు మేనమామలు ఉన్నారని, మరదలు అంటే ఎంతో ఇష్టమని ఆమెను తనకు కాకుండా వేరే వ్యక్తికి ఇచ్చి వివాహం చేశారని మగ్ధూం

సంపుటి 01 సంచిక 59 ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు శనివారం అక్టోబర్ 03, 2026 పేజీలు:12 వెల.10/-

# జాతిపితకు ఘననివాళి

## గాంధీ జయంతి సందర్భంగా బాపూ ఘాట్‌లో నివాళులు.

- గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, సీఎం రేవంత్ రెడ్డి నివాళులు.
- బాపూ ఘాట్‌లో డిజిటల్ మ్యూజియం ప్రారంభం.
- కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు.
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హాజరు.
- మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.
- సీఎస్ సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్ హాజరు.
- పలువురు ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.





**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 02 :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా లంగర్ హౌస్ బాపూ ఘాట్ లో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాపూ ఘాట్ లో డిజిటల్ మ్యూజియాన్ని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అజరుద్దీన్ , ఎంపీ వేం నరేందర్ రెడ్డి , ప్రభుత్వ సలహాదారు వి హనుమంత రావు, ప్రభుత్వ విప్ లు అద్దంకి దయాకర్, రామచంద్ర నాయక్ , ఎంఎల్‌ఏలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## ఐఐఏసీలో మొక్కలు నాటిన కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్

- మనసు పరిశుభ్రంగా ఉన్నప్పుడే నిజమైన స్వచ్ఛత

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2 (ట్రైనెట్ న్యూస్):** ప్రత్యేక ప్రచారం--6, 'స్వచ్ఛతా హీ సేవ--2026'లో భాగంగా కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని వసంత్‌కుంజ్ ఇండియా ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్ (ఐఐఏసీ) ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని 'ఏక్ పేడ్ మా కే నామ్' నినాదంతో అక్టోబర్ 1న చేపట్టిన ఈ కార్యక్రమానికి కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) అర్జున్ రామ్ మేఘ్వాల్ నాయకత్వం వహించారు.

2లో

## ప్రపంచ వాణిజ్య వక్రీకరణల సవరణకు డబ్ల్యూటీఓ నిబంధనలే ప్రామాణికం

**జీ20 వాణిజ్య మంత్రుల సమావేశంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్**
**వెట్టిచాకిరి నిర్మూలనకు భారత్ కట్టుబడి ఉంది**
**ఆధారాలతో కూడిన వాణిజ్య చర్యలకే మద్దతు**




**న్యూఢిల్లీ, అక్టోబర్ 2 (ట్రైనెట్ న్యూస్):** ప్రపంచ వాణిజ్యంలో ఏర్పడుతున్న వక్రీకరణలను సరిచేసేందుకు ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) నిబంధనలకు అనుగుణమైన విధానాలనే అనుసరించాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ పిలుపునిచ్చారు. అమెరికాలోని విస్కాన్సిన్ రాష్ట్రం మిల్వాకీలో జరిగిన జీ20 వాణిజ్య మంత్రుల సమావేశం ముగింపు రోజు ఆయన పాల్గొని పలు కీలక అంశాలపై ప్రసంగించారు.

2లో

# 40 ఏళ్లుగా మరసం కొనసాగడం కవుల నిబద్ధతకు నిదర్శనం

## మంజీరా రచయితల సంఘం మహాసభలో మాజీ మంత్రి హరీశ్‌రావు



2లో

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 02 :** సంఘాన్ని ఏర్పాటు చేయడం సులువేనని, అయితే ఎన్నో ఒత్తిళ్లను ఎదుర్కొంటూ 40 ఏళ్లుగా మంజీరా రచయితల సంఘం (మరసం) కొనసాగడం అందులోని కవుల నిబద్ధత, నిజాయితీకి నిదర్శనమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి. హరీశ్‌రావు అన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మరసం 40 వసంతాల మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

మంజీరా రచయితల సంఘంతో తనకు రెండు దశాబ్దాలకు పైగా అనుబంధం ఉందని హరీశ్‌రావు తెలిపారు. ప్రభుత్వాల ఒత్తిళ్లు, బెదిరింపులు ఎదురైనా సంస్థ తన ప్రస్థానాన్ని కొనసాగించిందన్నారు. 1992 మద్యపాన నిషేధ ఉద్యమం, ఆకలి చావులు, రైతుల ఆత్మహత్యలు, గుట్కా నిషేధం తదితర ప్రజా, సామాజిక సమస్యలపై మరసం పోరాడిందని పేర్కొన్నారు.

**'నాగేటి సాలల్లో నా తెలంగాణ'కు ప్రత్యేక గుర్తింపు**

తెలంగాణ ఉద్యమ తొలినాళ్లలో తెలంగాణ రచయితలు, మేధావులపై ఉన్న చిన్నచూపును నందిని సిద్ధారెడ్డి తెలంగాణ రచయితల వేదిక ద్వారా తిప్పికొట్టారని హరీశ్‌రావు అన్నారు. సిద్ధారెడ్డి రచించిన 'నాగేటి సాలల్లో నా తెలంగాణ' పాట ఉద్యమానికి కొత్త ఊపునిచ్చిందని, అమరులకు నివాళులర్పించే ఆయన పాటలు ఉద్యమంలో కీలక పాత్ర పోషించాయని తెలిపారు. పదవులు, డబ్బు కంటే సిద్ధాంతానికే ప్రాధాన్యం ఇచ్చిన సిద్ధారెడ్డి, తనకు వచ్చిన అవకాశాలను సైతం వదులుకున్నారని పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రజా రవాణాలో డిజిటల్ విప్లవం

- ఆర్టీసీ--మెట్రో ఉమ్మడి పాస్, 'వీవమఅఎనెవ్' యాప్ ప్రారంభం
- 12 సంవత్సరాల తర్వాత ఆటో రిక్షా చార్జీల సవరణ చేస్తూ జీవో విడుదల
- మంత్రులకు డబ్బులు ఇచ్చి ఆర్టీసీ - మెట్రో కామన్ పాస్ లు కొనుగోలు చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- కామన్ పాస్ ద్వారా రేపు బేగంపేట నుండి మెట్రోలో అనంతరం ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు

2లో




## పట్టాలెక్కనున్న మరో వందేభారత్ స్లీపర్.. ఏపీలో ఈ స్టేషన్ల మీదుగా!



2లో

## మియాపూర్‌లో యువ వైద్యురాలి అనుమానాస్పద మృతి



2లో

## శంషాబాద్‌లో ప్రయాణికుడి వీరంగం.. ఎమర్జెన్సీ డోర్ తెరిచేందుకు యత్నం




హైదరాబాద్: శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి టేకాఫ్ అవుతున్న విమానంలో ఓ ప్రయాణికుడు వీరంగం సృష్టించారు. గురువారం అర్ధరాత్రి దాటాక ఇండిగో విమానం శంషాబాద్ నుంచి కడపకు బయలుదేరింది. విమానం టేకాఫ్ అవుతుండగా ఓ ప్రయాణికుడు ఎమర్జెన్సీ డోర్ తెరిచేందుకు ప్రయత్నించగా.. వెంటనే ఎయిర్‌లైన్స్ సిబ్బంది అప్రమత్తమై అతడిని పట్టుకున్నారు. అనంతరం ఆర్‌జీఐఏ పోలీసులకు అప్పగించారు. దీనిపై కేసు నమోదైంది. ఈ ఘటనతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు.

# దేశ ప్రజలు కాంగ్రెస్ ముక్త్ భారత్ కోరుకుంటున్నారు: బండి సంజయ్



2లో

జమ్మికుంట: దేశ ప్రజలు కాంగ్రెస్ ముక్త్ భారత్ కోరుకుంటున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట గాంధీచౌక్‌లో మహాత్ముడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. వారసత్వ రాజకీయాలకు మహాత్మా గాంధీ వ్యతిరేకమని, గాంధీ అసలైన వారసుడు ప్రధాని నరేంద్ర మోదీ, భాజపానే అన్నారు. ప్రస్తుతం ఉన్న ఇటలీ నేషనల్ కాంగ్రెస్ డూప్లికేట్ గాంధీ కుటుంబానిదేనని విమర్శించారు. రాబోయే రోజుల్లో గాంధీ వారసులుగా తెలంగాణ రాష్ట్రంలో రామరాజ్యం తీసుకొస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవుళ్ల పేరుతో హిందువులను చీల్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

# సంపాదకీయం

## పాన్ ఐఐటీ.. రాష్ట్ర భవిష్యత్తుకు ఇన్నోవేషన్ ఇంజిన్

ఒక రాష్ట్రాన్ని మార్చేది కేవలం భారీ పెట్టుబడులు కాదు. ఆ పెట్టుబడులకు దారితీసే ఆలోచనలు, ఆ ఆలోచనలను ఆవిష్కరణలుగా మలిచే పరిశోధన, ఆ ఆవిష్కరణలను పరిశ్రమలుగా తీర్చిదిద్దే సమర్థ వ్యవస్థ. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వేగంగా మారుతున్న ప్రస్తుత సమయంలో ఒక రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించేది కేవలం సహజ వనరులు మాత్రమే కాదు.. జ్ఞానం, నైపుణ్యం, సాంకేతికత, ఆవిష్కరణ సామర్థ్యం. అందుకే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణంలో పాన్ ఐఐటీ వంటి మేధో వేదికకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది.

నేడు విజయవాడలో జరగనున్న పాన్ ఐఐటీ ఆంధ్రప్రదేశ్ సమ్మిట్ ఈ దిశగా ఒక ముఖ్యమైన ప్రయత్నం. దేశ విదేశాల్లో ఉన్న ఐఐటీ పూర్వ విద్యార్థులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, సాంకేతిక నిపుణులు, పరిశోధకులు, విద్యావేత్తలు, పాలసీ రూపకర్తలను ఒకే వేదికపైకి తీసుకురావడం దీని ప్రధాన ఉద్దేశం. వారి అనుభవం, పరిజ్ఞానం, పరిచయాలు, పెట్టుబడి సామర్థ్యాన్ని ఏపీ అభివృద్ధికి అనుసంధానం చేయడం ద్వారా కొత్త అవకాశాలను సృష్టించవచ్చు.

అమెరికాలో స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం చుట్టూ ఏర్పడిన పరిశోధన, పరిశ్రమ వాతావరణం సిలికాన్ వ్యాలీకి బలమైన పునాది వేసింది. జర్మనీలోని ఫ్రాన్‌హోఫర్ సంస్థలు పరిశోధనను పరిశ్రమ అవసరాలతో అనుసంధానం చేసి సాంకేతికతను వాణిజ్యీకరణ దిశగా తీసుకెళుతున్నాయి. ఇజ్రాయెల్ స్టార్టప్ వ్యవస్థ, సింగపూర్ పరిశోధన-- పరిశ్రమ అనుసంధానం, తైవాన్ సెమీకండక్టర్ పర్యావరణం కూడా నాలెడ్జ్ ఆర్థిక శక్తిగా ఎలా మారుతుందో చూపిస్తున్నాయి.

ఈ నమూనాల నుంచి రాష్ట్రం నేర్చుకోవాల్సిన ప్రధాన విషయం ఒక్కటే. ప్రతిభను ఒకచోట చేర్చడం మాత్రమే కాదు.. ఆ ప్రతిభను రాష్ట్రాభివృద్ధి అవసరాలతో అనుసంధానం చేయాలి. రాష్ట్రంలోని సమస్యలకు ఐఐటీలు, పరిశోధన సంస్థలు, పరిశ్రమలు కలిసి పరిష్కారాలు చూపే విధానం రావాలి. కొత్త ఆలోచనలు ప్రోటోటైప్‌లుగా మారాలి. ప్రోటోటైప్‌లు స్టార్టప్‌లుగా మారాలి. స్టార్టప్‌లకు పెట్టుబడులు రావాలి. అవి పరిశ్రమలుగా ఎదిగి ఉపాధి కల్పించాలి. ఆ ఉపాధి, ఉత్పాదకత చివరకు... రాష్ట్ర ఆర్థిక వృద్ధికి బాట వేయాలి అనే వ్యవస్థ రాష్ట్రంలో ఏర్పడాలి. ఇదే నిజమైన ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్.

దేశం కూడా ఇదే దిశగా అడుగులు వేస్తోంది. ఇండియా ఏఐ మిషన్, నేషనల్ క్వాంటమ్ మిషన్, రీసెర్చ్ డెవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ వంటి కార్యక్రమాల ద్వారా కృత్రిమ మేధస్సు, క్వాంటమ్, డీప్‌టెక్, రోబోటిక్స్, సెమీకండక్టర్లు, బయోటెక్నాలజీ, మెడికల్ డివైజెస్ వంటి రంగాల్లో పరిశోధన, ప్రైవేట్ పెట్టుబడులకు ప్రాధాన్యం పెరుగుతోంది. ఈ జాతీయ అవకాశాలను రాష్ట్ర అవసరాలతో అనుసంధానం చేసుకోవడం కీలకం. ఈ నేపథ్యంలో అమరావతిలో ఏఐ, క్వాంటమ్ రంగాలకు ప్రత్యేక యూనివర్సిటీ క్యాంపస్ ఏర్పాటుకు ఎన్ఐఈఎల్ఐటీ, రాష్ట్రం మధ్య జరిగిన ఒప్పందం కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. క్వాంటమ్ కంప్యూటింగ్ ఏఐ/ఎంఎల్, సైబర్ సెక్యూరిటీ, హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్, క్వాంటమ్ హార్డ్‌వేర్, ఏఐ--క్వాంటమ్ రీసెర్చ్, ఇండస్ట్రీ లింక్డ్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్, డీప్‌టెక్ ఇంక్యుబేషన్ వంటి రంగాలను ఒకే పరిధిలోకి తీసుకురావాలనే ఆలోచన భవిష్యత్ సాంకేతిక అవసరాలకు అనుగుణంగా ఉంది. అమరావతి క్వాంటమ్ వ్యాలీలో ఐబీఎంతో భాగస్వామ్యం, క్వాంటమ్ కంప్యూటింగ్ మౌలిక వసతుల ఏర్పాటుకు జరుగుతున్న ప్రయత్నాలు కూడా ఈ దిశలోనే ఉన్నాయి.

అయితే ఇలాంటి ప్రాజెక్టులు, సంస్థలు ఏర్పడితేనే సరిపోదు. వాటి చుట్టూ పరిశోధన, పెట్టుబడి, పరిశ్రమ, స్టార్టప్ వ్యవస్థ ఏర్పడాలి. ఒక ఆలోచనకు నిధులు దొరకాలి. ఒక పరిశోధనకు పరిశ్రమ భాగస్వామ్యం కావాలి. ఒక స్టార్టప్‌కు మార్కెట్ దొరకాలి. ఒక విద్యార్థికి ప్రపంచస్థాయి మెంటార్ లభించాలి. ఒక పరిశ్రమకు అవసరమైన నైపుణ్యం రాష్ట్రంలోనే అందుబాటులో ఉండాలి.

## దేశ ప్రజలు కాంగ్రెస్ ముక్త్ భారత్ కోరుకుంటున్నారు: బండి సంజయ్

మొదటి పేజీ తరువాయి

ఖైరతాబాద్‌లో 32 వేల మంది ముస్లింలు ఉంటే కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరుతుందని ఆ పార్టీ నాయకులంటున్నారని, 2 లక్షల పైగా హిందువుల ఓట్లు ఉన్నాయనే విషయాన్ని మర్చిపోతున్నారన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే అభివృద్ధి సాకారం అవుతుందన్నారు.

## మియాపూర్‌లో యువ వైద్యురాలి అనుమానాస్పద మృతి

మొదటి పేజీ తరువాయి

మియాపూర్(హైదరాబాద్): మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హఫీజ్ పేటలో ఓ యువ వైద్యురాలు (27) అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. మూడు రోజుల క్రితం ఆమె వరంగల్ నుంచి స్నేహితుడితో కలిసి వచ్చి ఆదిత్య నగర్‌లోని ప్రైవేట్ సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో బస చేశారు. కుటుంబ సభ్యులకు అందుబాటులో లేకపోవడంతో ఆందోళన చెందిన ఆమె తల్లిదండ్రులు శుక్రవారం.. ఫోన్ లొకేషన్ ఆధారంగా మియాపూర్ పోలీసులను సంప్రదించారు. వెంటనే స్పందించిన మియాపూర్ పోలీసులు సర్వీస్ అపార్ట్‌మెంట్‌ను గుర్తించి.. పరిశీలించగా అప్పటికే ఆమె అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఆమెతో పాటు వచ్చిన యువకుడు పరారీలో ఉన్నట్లు సీఐ జయరాం తెలిపారు. సంగారెడ్డికి చెందిన యువ వైద్యురాలు.. మహబూబ్‌నగర్‌లో వైద్య విద్య పూర్తి చేసుకుని.. వరంగల్‌లో ఇటీవలే పీడియాట్రిషన్ విభాగంలో పీజీ పూర్తి చేశారు.

## పట్టాలెక్కనున్న మరో వందేభారత్ స్లీపర్.. ఏపీలో ఈ స్టేషన్ల మీదుగా!

మొదటి పేజీ తరువాయి

సుదూర ప్రయాణాలు చేసే ప్రయాణికుల కోసం ఉద్దేశించిన వందేభారత్ స్లీపర్ రైలు మరో మార్గంలో త్వరలో అందుబాటులోకి రానుంది. దేశ ఆర్థిక రాజధాని ముంబయి, టెక్నాలజీ రాజధానిగా గుర్తింపు పొందిన బెంగళూరు మధ్య రెండో వందేభారత్ స్లీపర్ రైలు సేవలందించనుంది. దసరా కానుకగా ఈ రైలు సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ కొత్త రైలుకు రైల్వే బోర్డు ఆమోదం తెలపగా.. ప్రారంభ తేదీపై త్వరలోనే స్పష్టత రానుంది.

ముంబయి- బెంగళూరు వందేభారత్ స్లీపర్ రైలు వారానికి ఆరు రోజులు నడవనుంది. బెంగళూరు నుంచి సోమవారం మినహా, ముంబయి నుంచి మంగళవారం మినహా ఈ రైలు ప్రయాణికులకు సేవలందించనుంది. ప్రతి రోజూ రాత్రి 10 గంటలకు బెంగళూరులో బయల్దేరి మరుసటి రోజు మధ్యాహ్నం 1.50 గంటలకు ముంబయి చేరుకుంటుంది. ముంబయి నుంచి రాత్రి 10.30 గంటలకు బయల్దేరే ఈ స్లీపర్ రైలు మరుసటి రోజు మధ్యాహ్నం 2.50 గంటలకు బెంగళూరు చేరుతుంది. మొత్తం 16 గంటల సమయం పడుతుంది.

ఆగే స్టేషన్లు ఇవే: బెంగళూరు -ముంబయి వందేభారత్ స్లీపర్ రైలు మార్గమధ్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం, గుంతకల్లు స్టేషన్లలో ఆగుతుంది. వీటితో పాటు రాయచూర్, కలబురగి, సోలాపూర్, పుణె, కల్యాణ్ స్టేషన్లలో హాల్ట్ ఉంటుంది. ప్రస్తుతం ముంబయి-బెంగళూరు నగరాల మధ్య ఉద్యాన్ ఎక్స్‌ప్రెస్ నడుస్తుండగా.. దాదాపు 22 గంటల ప్రయాణ సమయం పడుతోంది. పశ్చిమ బెంగాల్‌లోని హౌవ్‌డా- అస్సాంలోని గువాహటి (కామాఖ్య) మధ్య తొలి వందేభారత్ స్లీపర్ రైలు ఈ ఏడాది జనవరిలో అందుబాటులోకి వచ్చిన విషయం తెలిసిందే.

## ప్రపంచ వాణిజ్య వక్రీకరణల సవరణకు డబ్ల్యూటీఓ నిబంధనలే ప్రామాణికం

మొదటి పేజీ తరువాయి

నిర్మాణాత్మక అదనపు ఉత్పత్తి సామర్థ్యం, ఉత్పాదకత, మోస్ట్ ఫేవర్డ్ నేషన్ (ఎంఎఫ్ఎన్) సూత్రం ఆధునికీకరణ, అంతర్జాతీయ సరఫరా వ్యవస్థల్లో వెట్టిచాకిరి నిర్మూలన తదితర అంశాలపై జరిగిన సమావేశాల్లో పీయూష్ గోయల్ భారత్ వైఖరిని వివరించారు.

**భారత్‌లో అదనపు ఉత్పత్తి సామర్థ్యం లేదు**

ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ భారత్‌దేనని పీయూష్ గోయల్ తెలిపారు. దేశంలోని 140 కోట్ల మంది ప్రజల అవసరాలే భారత్ ఆర్థిక వ్యవస్థకు ప్రధాన చోదకశక్తిగా ఉన్నాయని పేర్కొన్నారు. ఉత్పత్తుల రూపకల్పన నుంచి తుది తయారీ వరకు సమగ్ర విలువ ఆధారిత వ్యవస్థలను భారత్ అభివృద్ధి చేస్తోందన్నారు. భారత్ ఉత్పాదక సామర్థ్యం దేశీయ అవసరాలతోపాటు ప్రపంచ అవసరాలను కూడా తీర్చుతోందని చెప్పారు. జీ20 అధ్యక్ష దేశం గుర్తించిన రంగాల్లో భారత్‌కు నిర్మాణాత్మక అదనపు ఉత్పత్తి సామర్థ్యం లేదని స్పష్టం చేశారు.

**డంపింగ్‌పై డబ్ల్యూటీఓ నిబంధనల ప్రకారమే చర్యలు**

కొన్ని దేశాలు తమ పరిశ్రమలకు అందిస్తున్న వాణిజ్య వక్రీకరణ ప్రోత్సాహకాల కారణంగా డంపింగ్, దోపిడీ ధరల విధానం పెరుగుతోందన్న ఆందోళనలను భారత్ కూడా పంచుకుంటోందని మంత్రి తెలిపారు. ఇటువంటి సమస్యలను సాక్ష్యాధారాల ఆధారంగా, న్యాయ సమీక్షకు లోబడి యాంటీ డంపింగ్, కౌంటర్‌వైలింగ్ సుంకాల వంటి డబ్ల్యూటీఓ అనుమతించిన చర్యలతోనే పరిష్కరించాలని సూచించారు. పారిశ్రామిక సామర్థ్యం కలిగి ఉండటమే సమస్య కాదని, రహస్య రాయితీలు, ప్రభుత్వ మద్దతుతో ఉత్పత్తి కొన్ని ప్రాంతాల్లోనే కేంద్రీకృతమైనప్పుడు వక్రీకరణలు ఏర్పడతాయని చెప్పారు. ఉత్పత్తి, సరఫరా వ్యవస్థలను విస్తరించడం సముచితమైన లక్ష్యమే అయినప్పటికీ, డబ్ల్యూటీఓ నిబంధనలకు విరుద్ధమైన చర్యలకు దానిని సాకుగా చూపకూడదన్నారు. అభివృద్ధి చెందిన దేశాల సర్దుబాటు భారాన్ని వర్ధమాన దేశాలపై మోపకూడదని స్పష్టం చేశారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు వర్ధమాన దేశాలకు అవసరమైన విధానపరమైన స్వేచ్ఛను కొనసాగించాలని కోరారు.

**ఎంఎఫ్ఎన్ సూత్రాన్ని పరిరక్షించాలి**

జీ20 దేశాలతో భారత్ వాణిజ్యం పారదర్శకమైన, వివక్షరహితమైన, నిబంధనల ఆధారిత అంతర్జాతీయ వాణిజ్య వ్యవస్థపై ఆధారపడి ఉందని పీయూష్ గోయల్ తెలిపారు. చిన్న వ్యాపారితోపాటు అతిపెద్ద వ్యాపార సంస్థకూ సమాన నిబంధనలు వర్తించేలా చూడటంలో మోస్ట్ ఫేవర్డ్ నేషన్ విధానం కీలకమన్నారు. డబ్ల్యూటీఓ నిర్ణయాల్లో ఏకాభిప్రాయ విధానమే ప్రధానంగా కొనసాగాలని చెప్పారు. అభివృద్ధి చెందిన దేశాలతో సమాన స్థాయికి చేరేందుకు వర్ధమాన దేశాలకు ప్రత్యేక, భిన్నమైన ప్రాధాన్య నిబంధనలను కొనసాగించాలన్నారు. రెండు అంచెల వివాద పరిష్కార వ్యవస్థను పునరుద్ధరించాలని కోరారు.

**వెట్టిచాకిరి నిర్మూలనకు సంపూర్ణ కట్టుబాటు**

అంతర్జాతీయ సరఫరా వ్యవస్థల్లో వెట్టిచాకిరిని నిర్మూలించేందుకు భారత్ సంపూర్ణంగా, బేషరతుగా కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 23 వెట్టిచాకిరిని నిషేధిస్తోందని, ఈ ప్రాథమిక హక్కును సుప్రీంకోర్టు ద్వారా అమలు చేయవచ్చని గుర్తుచేశారు. అంతర్జాతీయ కార్మిక సంస్థకు చెందిన 29, 105 ఒప్పందాలను భారత్ ఆమోదించిందన్నారు. వెట్టిచాకిరితో తయారైన వస్తువుల దిగుమతులను నిషేధిస్తూ 2026 జూలైలో విదేశీ వాణిజ్య విధానాన్ని సవరించినట్లు తెలిపారు.

సరిహద్దుల వద్ద తీసుకునే వాణిజ్య చర్యలు నిర్దిష్టమైన, ధ్రువీకరించగల ఆధారాలపైనే ఉండాలని స్పష్టం చేశారు. దేశాలు, ప్రాంతాలు లేదా పరిశ్రమలపై సాధారణ అనుమానాలతో చర్యలు తీసుకోకూడదన్నారు. న్యాయబద్ధమైన విచారణ ప్రక్రియతోపాటు డబ్ల్యూటీఓ నిబంధనలను తప్పనిసరిగా గౌరవించాలని సూచించారు.

కార్మిక ప్రమాణాలకు సంబంధించి అంతర్జాతీయ కార్మిక సంస్థే సమర్థమైన, సార్వత్రిక త్రైపాక్షిక సంస్థ అని పేర్కొన్నారు. వెట్టిచాకిరి నిర్మూలనకు సంబంధించిన ఉత్తమ విధానాలను జీ20 దేశాలు స్వచ్ఛందంగా పంచుకోవడానికి భారత్ మద్దతు ఇస్తుందని తెలిపారు. అయితే సభ్య దేశాలపై పర్యవేక్షణ, కొత్త బాధ్యతల విధింపు లేదా ఏకపక్ష వాణిజ్య చర్యలకు సమాచారాన్ని వినియోగించడం వంటి వాటికి అంగీకరించబోమన్నారు.

**వర్ధమాన దేశాల ప్రయోజనాలు కాపాడాలి**

డబ్ల్యూటీఓ కేంద్రంగా నిబంధనల ఆధారిత, న్యాయమైన, సమానమైన, వివక్షరహితమైన, పారదర్శకమైన, స్వేచ్ఛాయుతమైన, సమగ్ర బహుళపక్ష వాణిజ్య వ్యవస్థకు భారత్ కట్టుబడి ఉందని పీయూష్ గోయల్ పునరుద్ఘాటించారు. వర్ధమాన దేశాలు అభివృద్ధి చెందడానికి, తమ ప్రజల ఆహార అవసరాలను తీర్చడానికి అవసరమైన విధానపరమైన స్వేచ్ఛను పరిరక్షించాలని కోరారు.

సమావేశ ఏర్పాట్లు, ఆతిథ్యం అందించిన అమెరికా జీ20 అధ్యక్ష బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమష్టిగా పరిష్కరించలేని అంశాలు, పరిష్కరించగల అంశాలకు అడ్డంకిగా మారకూడదన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాటలను గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో భారత్ సమావేశంలో పాల్గొని నాలుగు ప్రధాన అంశాలపై నిర్మాణాత్మక సూచనలు చేసినట్లు చెప్పారు.

2027లో జీ20 అధ్యక్ష బాధ్యతలు చేపట్టనున్న యునైటెడ్ కింగ్‌డమ్‌కు భారత్ సంపూర్ణ సహకారం అందిస్తుందని ప్రకటించారు.

సమావేశం సందర్భంగా ఆస్ట్రేలియా, సౌదీ అరేబియా, ఫ్రాన్స్, దక్షిణ కొరియా, కెనడా దేశాల వాణిజ్య మంత్రులతో పీయూష్ గోయల్ ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు.

## ఐఐఏసీలో మొక్కలు నాటిన కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్

మొదటి పేజీ తరువాయి

శాసన విభాగం, న్యాయ వ్యవహారాల శాఖ కార్యదర్శి, ఐఐఏసీ చైర్‌పర్సన్ డాక్టర్ రాజీవ్ మణి, వివిధ విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా అర్జున్ రామ్ మేఘ్వాల్ మాట్లాడుతూ.. వీధులు, బహిరంగ ప్రదేశాలను శుభ్రంగా ఉంచడంతోనే పరిశుభ్రత పూర్తికాదని, స్వచ్ఛమైన మనసు, మంచి ఆలోచనలు, సమాజం పట్ల బాధ్యతతోనే నిజమైన పరిశుభ్రత ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. 'స్వచ్ఛతా హీ సేవ' ప్రజా ఉద్యమమని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ 1917లో చంపారన్‌లో చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాలను మంత్రి గుర్తుచేశారు. పరిశుభ్రత, క్రమశిక్షణ, సేవాభావం స్వతంత్ర, స్వావలంబన భారతదేశంపై గాంధీజీ దార్శనికతలో అంతర్భాగమని తెలిపారు. చంపారన్ ఉద్యమం మనకు నేర్పిన పాఠం నేటికీ ప్రాసంగికమని, స్వచ్ఛత అనేది కేవలం ప్రచారం మాత్రమే కాకుండా పరస్పర సహకారం, సమష్టి బాధ్యతతో కూడిన మహోన్నత లక్ష్యమని వివరించారు.

అందరి సమష్టి కృషితో ఐఐఏసీ ప్రపంచస్థాయి సమర్థవంతమైన, విశ్వసనీయ మధ్యవర్తిత్వ కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. పారదర్శకత, క్రమశిక్షణ, సేవాభావాన్ని ఈ సంస్థ ప్రతిబింబించాలని సూచించారు.

డాక్టర్ రాజీవ్ మణి మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత, మానసిక పరిశుభ్రత ఒకదానితో మరొకటి ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు. సంస్థలు స్థిరమైన పర్యావరణ విధానాలను అవలంబిస్తూ స్వచ్ఛ భారత్ లక్ష్యాల సాధనకు తోడ్పడాలని కోరారు. అంతర్జాతీయ మధ్యవర్తిత్వానికి భారత్‌ను ప్రాధాన్య కేంద్రంగా తీర్చిదిద్దడంలో ఐఐఏసీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

ఐఐఏసీ సీఈఓ నవీన్ కుమార్ సింగ్ అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన అభివృద్ధికి ఐఐఏసీ కట్టుబడి ఉందని వెల్లడించారు. పరిశుభ్రత కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ పచ్చదనం, స్థిరమైన పర్యావరణాన్ని ప్రోత్సహిస్తామని ప్రతిజ్ఞ చేయడంతో కార్యక్రమం ముగిసింది.

## 40 ఏళ్లుగా మరసం కొనసాగడం కవుల నిబద్ధతకు నిదర్శనం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ఉద్యమంలో దేశపతి శ్రీనివాస్, దేవి ప్రసాద్ వంటి వారు కీలకంగా పనిచేశారని హరీశ్‌రావు గుర్తుచేశారు. సకల జనుల సమ్మె వెనుక దేవి ప్రసాద్ వ్యూహం, ప్రధాన కార్యదర్శిగా ఆయన పోషించిన పాత్ర ముఖ్యమైనదన్నారు.

మంజీరాను జీవనదిగా మార్చాం

ఉమ్మడి రాష్ట్రంలో మంజీరా నదిపై నీటిని వినియోగించుకునేందుకు అనేక ఆంక్షలు ఉండేవని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం మంజీరాపై అనేక చెక్‌డ్యాంలు నిర్మించడంతో మెదక్ జిల్లాకు సాగునీటి ప్రయోజనం కలిగిందని పేర్కొన్నారు.

తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం సాహిత్య అకాడమీని పునరుద్ధరించి, నందిని సిద్ధారెడ్డిని తొలి చైర్మన్‌గా నియమించిందని హరీశ్‌రావు తెలిపారు. ప్రపంచ తెలుగు మహాసభలను ఘనంగా నిర్వహించామని చెప్పారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సాహిత్య అకాడమీకి చైర్మన్‌ను నియమించలేదని ఆయన విమర్శించారు.

తెలంగాణ రాష్ట్ర పండుగలుగా బతుకమ్మ, బోనాలకు గుర్తింపు లభించిందని, జయశంకర్, సర్వాయి పాపన్న, దొడ్డి కొమురయ్య వంటి మహనీయులకు తగిన గౌరవం దక్కిందని అన్నారు. సుమారు 550 మంది కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

పుస్తక పఠనాన్ని పెంచాలి

డిజిటల్ యుగంలో పిల్లల్లో పుస్తక పఠనం తగ్గిపోతోందని హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, ప్రభుత్వాలు పుస్తక పఠనాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కృత్రిమ మేధ (ఏఐ) ద్వారా కవితలు, పుస్తకాలు రూపొందించే పరిస్థితి వచ్చినప్పటికీ.. కవి తన అనుభవం, భావోద్వేగాలతో గుండెల్లోంచి రాసే సాహిత్యానికి ఉన్న జీవత్వం, నిజాయితీకి ఏఐ ప్రత్యామ్నాయం కాదన్నారు.

రాబోయే తరాలకు తెలంగాణ ఉద్యమం, ప్రజా పోరాటాల చరిత్రను అందించడంలో పుస్తకాలు కీలకమని, సామాజిక అణిచివేతకు వ్యతిరేకంగా కవిత, పాటలు ఆయుధాలుగా పనిచేస్తాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. సాహిత్యాన్ని, కవులను ప్రోత్సహించడం అందరి బాధ్యత అని అన్నారు. మంజీరా రచయితల సంఘం అధ్యక్షుడు కే. రంగాచారి అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ నందిని సిధారెడ్డి, రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవి ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కె. విరాహత్ అలీ, ప్రముఖ కవి, రచయిత నాళేశ్వరం శంకరం, ప్రముఖ జర్నలిస్టు కే. అంజయ్య, ప్రముఖ కవి అల్లాజిపూర్ కిషన్, ఎన్. భగవాన్ రెడ్డి, జి. తిరుపతిరెడ్డి, తోట అశోక్ తదితర కవులు, రచయితలు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా రవాణాలో డిజిటల్ విప్లవం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 02: తెలంగాణ ప్రజా రవాణా వ్యవస్థను మరింత ఆధునికంగా, సమగ్రంగా, ప్రయాణికులకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది., టీజీఎస్ఆర్టీసీ, హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ సంయుక్తంగా ఆర్టీసీ - మెట్రో కామన్ పాస్, 'వీవమఅఎనెవ్' మొబైల్ యాప్, డిజిటల్ వీక్లీ బస్ పాస్లను అందుబాటులోకి తీసుకొచ్చాయి. హైదరాబాద్ ప్రజాభవన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కామన్ పాస్, వీవమఅఎనెవ్ యాప్, డిజిటల్ వీక్లీ బస్ పాస్‌లను లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు వివేక్ వెంకటస్వామి, మహమ్మద్ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఒకే పాస్‌తో ఆర్టీసీ -మెట్రో ప్రయాణం

హైదరాబాద్‌లో ప్రతిరోజూ భారీ సంఖ్యలో ప్రజలు ఆర్టీసీ బస్సులు, మెట్రో రైళ్లను వినియోగిస్తున్న నేపథ్యంలో రెండు ప్రజా రవాణా వ్యవస్థలను అనుసంధానం చేస్తూ కామన్ పాస్‌ను ప్రవేశపెట్టారు. ఈ పాస్‌తో ఓఆర్ఆర్ పరిధిలో నడిచే టీజీఎస్ఆర్టీసీ సిటీ బస్సుల్లో (పుష్పక్ మినహా), మెట్రో రైళ్లలో ప్రయాణించవచ్చు. కామన్ పాస్‌లు అన్ని మెట్రో స్టేషన్లలో అందుబాటులో ఉంటాయి. మొదటిసారి కార్డు తీసుకునేటప్పుడు రూ.100 డిపాజిట్ చెల్లించాలి. కార్డును తిరిగి అప్పగించినప్పుడు ఆ మొత్తాన్ని రీఫండ్ చేస్తారు.

కామన్ పాస్ ధరలు:

- రోజువారీ పాస్ - రూ.400
- మెట్రో - రూ.300
- ఆర్టీసీ - రూ.100
- నెలవారీ పాస్ - రూ. 8,500
- మెట్రో - రూ.7,000
- ఆర్టీసీ - రూ.1,500

ఈ కామన్ పాస్ ద్వారా మెట్రో స్టేషన్ల నుంచి నివాస, వాణిజ్య ప్రాంతాలకు లాస్ట్ మైల్ కనెక్టివిటీ మరింత సులభతరం కానుంది. ప్రజా రవాణా వినియోగం పెరగడం ద్వారా ట్రాఫిక్ రద్దీ, వాహన కాలుష్యం తగ్గించేందుకు కూడా ఇది దోహదపడుతుంది.

వీవమఅఎనెవ్' యాప్‌తో డిజిటల్ ప్రయాణం

సిటీ బస్సు ప్రయాణికుల కోసం టీజీఎస్ఆర్టీసీ 'వీవమఅఎనెవ్' మొబైల్ యాప్ను అందుబాటులోకి తీసుకొచ్చింది.

- మొబైల్‌లోనే బస్ టికెట్లు కొనుగోలు చేయవచ్చు
- బోర్డింగ్ పాయింట్, గమ్యస్థానాన్ని ఎంచుకోవచ్చు
- ఆన్‌లైన్‌లో చెల్లింపు చేయవచ్చు.
- డైనమిక్ ఞ= కోడ్‌తో డిజిటల్ టికెట్ పొందవచ్చు
- రోజువారీ, వారపు, నెలవారీ పాస్‌లను పొందవచ్చు.
- ?దీంతో కాగితపు టికెట్ల అవసరం తగ్గడంతో పాటు నగదు, చిల్లర సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ప్రయాణికుల సమయం కూడా ఆదా అవుతుంది.

రూ.600తో డిజిటల్ వీక్లీ బస్ పాస్

రోజువారీ ప్రయాణికుల సౌకర్యార్థం రూ.600తో డిజిటల్ వీక్లీ బస్ పాస్ను ప్రారంభించారు.

వీవమఅఎనెవ్ యాప్ ద్వారా ఈ పాస్‌ను కొనుగోలు చేసుకోవచ్చు. డైనమిక్ ఞ= కోడ్‌తో కూడిన పాస్‌ను బస్సులో సులభంగా వినియోగించుకోవచ్చు. పాస్ గడువు పూర్తయిన తర్వాత యాప్ ద్వారానే రెన్యూవల్ చేసుకునే సదుపాయం కల్పించారు.

మంత్రులతో కలిసి కామన్ పాస్ ప్రయాణం

కామన్ పాస్ విధానాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వయంగా రాష్ట్ర మంత్రుల కోసం వన్‌డే కామన్ పాస్‌లను కొనుగోలు చేశారు. శనివారం ఉదయం 10 గంటలకు బేగంపేట మెట్రో స్టేషన్ నుంచి కామన్ పాస్‌తో మెట్రోలో ప్రయాణించి, అనంతరం ఆర్టీసీ బస్సులో ప్రయాణించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

ఆటో రిక్షా చార్జీల సవరణ

ప్రజా రవాణా వ్యవస్థలో ఆర్టీసీ, మెట్రోతో పాటు ఆటో రంగాన్ని కూడా కీలక భాగస్వామిగా గుర్తిస్తూ ప్రభుత్వం 12 ఏళ్లుగా తర్వాత ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఆటో రిక్షా చార్జీలను సవరించింది. గతంలో 14.02.2014న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన +.వా.వీం.చీశీ.20 ప్రకారం అమల్లో ఉన్న చార్జీలను తాజాగా సవరించారు.

సవరించిన ఆటో చార్జీలు

- మొదటి 1.6 కిలోమీటర్లకు కనీస చార్జీ: రూ.30
- ప్రతి తదుపరి కిలోమీటర్‌కు: రూ.14
- నిరీక్షణ చార్జీ: నిమిషానికి రూ.0.75
- అర్హత కలిగిన సామాను ప్యాకేజీ చార్జీ: రూ.0.50
- గరిష్ఠ సామాను పరిమితి: 100 కిలోలు
- రాత్రి 11 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు సాధారణ చార్జీకి 1.5 రెట్లు

ఆటో డ్రైవర్ల జీవనోపాధి, పెరిగిన నిర్వహణ వ్యయాలు, ప్రయాణికుల ప్రయోజనాలను సమతుల్యం చేస్తూ ఈ చార్జీల సవరణ చేపట్టినట్లు ప్రభుత్వం తెలిపింది.

**ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు**

ఆటో డ్రైవర్లు ప్రజా రవాణా వ్యవస్థలో కీలక భాగస్వాములని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆటో డ్రైవర్ల సమస్యలు, జీవనోపాధి, సంక్షేమాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుంటుందని చెప్పారు. ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తామని వెల్లడించారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమంతో పాటు ఆటో కార్మికుల సంక్షేమానికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.

ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలిలి

ఆర్టీసీకి ప్రస్తుతం నెలకు రూ.300 కోట్లు విడుదల చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అదనంగా మరో రూ.50 కోట్లు కలిపి నెలకు మొత్తం రూ.350 కోట్లు విడుదల చేసి, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కోరారు. ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తూ మహాలక్ష్మి పథకాన్ని

# ట్రైనెట్ న్యూస్ శశిమోహన కాంతి కిరణం...

**●అనుబంధం ఆత్మీయత అంతా ఒక బూటకం**

**●ఆత్మ తృప్తికై మనుషులు ఆడుకునే నాటకం వింత నాటకం.**

అనుబంధం, ఆత్మీయత అన్నవి బూటకం అనే మాట వినడానికి కఠినంగా ఉండొచ్చు. కానీ, ఇందులో గొప్ప తార్కికత ఉంది.

వేదాంత సిద్ధాంతం ప్రకారం ఈ జగతి అంతా మాయ ఈ జగాన ఏదీ శాశ్వతం కాదు. మనిషి పుట్టి ,పోయే లోపల మధ్యలో గడిపే జీవన ప్రయాణంలో ఒంటరితనాన్ని తట్టుకోలేక, భద్రత కోసం ,తన భావోద్వేగాలను పంచుకోవడం కోసం ఇతరులపై ఆధారపడతాడు. దీన్నే మనం ప్రేమ ,ఆప్యాయత, అనుబంధం అని భ్రమ పడతాం. ఒంటరిగా ఉండలేక ఒక కుటుంబాన్ని ఏర్పరచుకుంటాడు. బంధుమిత్ర సమూహాన్ని ఏర్పరచుకుంటాడు. ఎప్పుడైతే ఆశలు ఆప్యాయతలు అన్నవి నెరవేరవో , ఆ బంధాలు విడిపోతాయి .అనుబంధాలు తెగిపోతాయి.

దీనిని బట్టి బంధాలు అన్నవి కేవలం "వఞజూవమ్ఞ్ఒశీఅం". అని అర్థమవుతుంది. కాబట్టి బంధాలు అన్నవి బూటకం అని జీవితం పై విరక్తి పెంచుకోకుండా, సత్యాన్ని గ్రహించి, బంధాల వెనుక ఉన్న స్వభావాన్ని అర్థం చేసుకొని ఇతరులపై మితిమీరిన అంచనాలు పెట్టుకోకుండా మోహాన్ని విడనాడి, ఎంతలో ఉండాలో అంతలో ఉంటూ మన కర్తవ్యాన్ని మనం నిర్వహిస్తూ ఉండటమే అత్యవసరం. ఎందుకంటే ఈ నాగరిక సమాజంలో చాలామంది వ్యక్తులు అవతలి వ్యక్తి వల్ల తమకు ఏమి లాభం కలుగుతుందో లెక్కలు వేసుకొని మరీ స్నేహం నటించి, అవసరం తీరిపోయాక పలకరించటానికి కూడా ఇష్టపడటం లేదు సోషల్ మీడియా అనే విప్లవం వచ్చాక మానవ సంబంధాలలోని అసహజత్వం ఇంకా స్పష్టంగా బయటపడుతున్నది. ఈరోజుల్లో ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి వేదికలు వచ్చాక వందల మంది ఫ్రెండ్స్ ఏర్పడుతున్నారు. మనం వీటిల్లో పెట్టిన మెసేజీలు చూసి ఒక్క ముక్కలో స్పందిస్తూ ఉంటారు. నిజంగా ఈ రోజుల్లో ఈ స్పందన కోసం కూడా ఆప్యాయతలు ,అనురాగాలు ప్రదర్శించుకుంటూ ఫోటోలు పెట్టడం తమకంటూ ఒక మంచి ఇమేజిని ఏర్పరచుకోవటం ,తాము ఎంతో భక్తి పరులమని ఎంతో ప్రేమ



పూర్వక హృదయం కలవారమని లోకానికి చూపించుకోవడం కోసం ఎక్కువ మంది మీడియాలను కూడా వాడుకుంటున్నారు.

ఇక కుటుంబ వ్యవస్థకు వస్తే కుటుంబం అనేది ఒకప్పుడు రక్షణ కవచం లాగా ఉండేది .ఆ కుటుంబంలో వ్యక్తుల జోలికి రావాలంటే భయపడేవారు .కానీ నేడు ఆ కుటుంబ వ్యవస్థ అన్నదే లేదు .కుటుంబంలో రక్తసంబంధీకులు,ఒకే కడుపున పుట్టిన తోబుట్టువులు డబ్బు కోసం, లేకపోతే ఆస్తిపాస్తులు కోసం ఒకరినొకరు తిట్టుకోవడం, కొట్టుకోవడం లాంటివి కూడా మనం రోజూ చూస్తూ ఉన్నాం.

మన చుట్టూ వృద్ధాప్యంలో అనాధలవుతున్న తల్లిదండ్రులు ,వారి కోసం ఏర్పడే వృద్ధాశ్రమాలు పెరిగిపోయాయి. పిల్లలను ఎంతో కష్టపడి పెంచి , పెద్ద చేసి వారి ప్రయోజనాల కోసం తమ జీవితాలను ధారబోసిన తల్లిదండ్రులను వారు ముసలివారయ్యాక భారంగా భావించి వదిలివేసే సంస్కృతి బాగా పెరిగిపోయింది. పిల్లల బాధ్యతలు కూడా మోయటం కూడా కష్టమైపోయి, ఒకరు లేదా ఇద్దరు పిల్లలను మాత్రమే కంటూ (కొంతమంది అసలు కనడం కూడా లేదు), ఉన్న వారిని కూడా వసతి ఉంటే వారి కొరకు ఆయాలను నియమించడం లేదా దూరంగా హాస్టల్స్ లో ఉంచి పెంచడం ఇటువంటి నాగరికత బాగా పెరిగిపోయింది. అందుకే పిల్లలలో కూడా ఆ అనుబంధాలు తగ్గిపోయాయి. "జీవితమున సగభాగం నిద్దురకే సరిపోవు మిగిలిన ఆ సగభాగం చిత్తశుద్ధి లేకపోవు "అన్నాడు ఒక కవి .ఇప్పుడైతే మిగిలిన ఆ సగభాగం మీడియాకే అంకితమైపోవు అని చెప్పుకోవాలి.

. ఒక్కోసారి సందేహం వస్తూ ఉంటుంది సాంకేతికత పెరిగిపోయింది. విజ్ఞానం పెరిగిపోయింది. కానీ ఈ



పెరుగుతున్న విజ్ఞానం సాంకేతికత పురోభివృద్ధికా, లేక నాశనానికా అర్థం కావటం లేదు. అలా ఉంది నేటి పరిస్థితి.

ప్రతి మనిషికి అహం అన్నది పెరిగిపోయింది. ఎంతసేపు ఎదుట వ్యక్తి మనల్ని పొగడాలని, మనకు లొంగి ఉండాలని లేదా మన భావాలను అంగీకరించాలని కోరుకుంటున్నారు .ఎప్పుడైతే అవతలి వ్యక్తి వారి అహానికి ఎదురు తిరుగుతారో అప్పుడు ఆ ఆత్మీయత కాస్తా ద్వేషంగా మారిపోతుంది. అన్నాళ్లు పెనవేసుకున్న అనుబంధాలు దూరమైపోతున్నాయి.

కనుక అనుబంధం ఆత్మీయత అంతా ఒక బూటకం అనే సత్యాన్ని గ్రహించి నిరాశను పెంచుకోకుండా ,జీవితం పైన అవగాహన పెంచుకొని ఒంటరితనాన్ని కూడా అంగీకరిస్తూ మానసిక ప్రశాంతతను వెతుక్కోవడమే మనిషి చేయవలసిన సాధన.

ధన్యవాదాలు.

శుభోదయం ...శశిబాల

# సైబర్ క్రైమ్ నిర్మూలనకు ప్రపంచ దేశాలు ఏకతాటిపైకి రావాలి

**-అంతర్జాతీయ లాయర్ డా. కరణం రాజేష్ కుమార్**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 02 :**

ప్రపంచవ్యాప్తంగా సైబర్ నేరాలు తీవ్రమైన సమస్యగా మారుతున్న నేపథ్యంలో, వాటిని కేవలం తగ్గించడమే కాకుండా పూర్తిస్థాయిలో అరికట్టేందుకు ప్రపంచ దేశాలన్నీ ఏకతాటిపైకి వచ్చి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని అంతర్జాతీయ లాయర్, ఇంటర్నేషనల్ లీగల్ ప్రాసెసింగ్ యూనిట్ (ఐఎల్పీయూ) డైరెక్టర్ డా. కరణం రాజేష్ కుమార్ పేర్కొన్నారు. సైబర్ నేరాలు దేశాల సరిహద్దులు దాటి జరుగుతున్నందున ఒక్క భారతదేశం మాత్రమే కాకుండా ప్రపంచ దేశాలన్నీ కలిసి ఒక ఉమ్మడి తీర్మానం, అంతర్జాతీయ ప్రోటోకాల్ మరియు సమన్వయ కార్యాచరణ విధానాన్ని రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థికంగా వెనుకబడిన దేశాల ప్రజలు సైబర్ నేరాల వల్ల తీవ్రంగా నష్టపోకుండా ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ వంటి వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సంబంధిత ప్రభుత్వ శాఖలు, అంతర్జాతీయ సంస్థలు మరియు వివిధ దేశాలకు చెందిన సైబర్ నిపుణులు సమన్వయంతో పనిచేసి, ఆధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ ) సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సైబర్ నేరాలను ముందుగానే




గుర్తించి నిరోధించే వ్యవస్థలను అభివృద్ధి చేయాలని తెలిపారు. సైబర్ క్రైమ్ ప్రభావాన్ని తగ్గించడం మాత్రమే లక్ష్యంగా కాకుండా, సైబర్ నేరాలకు అవకాశం లేకుండా చేయగల బలమైన అంతర్జాతీయ వ్యవస్థను రూపొందించే దిశగా ప్రపంచ దేశాలు ముందుకు సాగాలని డా. కరణం రాజేష్ కుమార్ అభిప్రాయపడ్డారు. సైబర్ నేరాలకు అంతర్జాతీయ సంబంధాలు, డిజిటల్ నెట్‌వర్క్‌లు సరిహద్దులు దాటిన లావాదేవీలతో సంబంధం ఉండే అవకాశం ఉన్నందున దేశాల మధ్య వేగవంతమైన సమాచార మార్పిడి, పరస్పర సహకారం మరియు సాంకేతిక సమన్వయం అత్యంత అవసరమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 2 తేదీన నిర్వహించిన "నైట్ వాక్ అవేర్‌నెస్" కార్యక్రమంలో అంతర్జాతీయ లాయర్ డా. కరణం రాజేష్ కుమార్ తన బృందంతో కలిసి పాల్గొన్నారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, డిజిటల్ లావాదేవీలు తదితర అంశాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. సురక్షితమైన డిజిటల్ వినియోగంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా ఐఎల్పీయూ

చీఫ్ లీగల్ అడ్వైజర్ శ్రీ రాపోలు భాస్కర్ మాట్లాడుతూ, సైబర్ నేరాల నియంత్రణ ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను అభినందిస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ, న్యాయ నిపుణులు, సాంకేతిక నిపుణులు, ప్రజలు సమిష్టిగా పనిచేసినప్పుడే సైబర్ నేరాలపై సమర్థవంతమైన నియంత్రణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బద్దం రఘువీర్ రెడ్డి, సైమన్ సుధాకర్, శ్రీరాం, వంశిక, అడ్వకేట్ రోహిణి, సురేష్‌తో పాటు ఐఎల్పీయూ సభ్యులు హైకోర్టు న్యాయవాదులు పాల్గొన్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని ఐఎల్పీయూ ప్రతినిధులు పేర్కొన్నారు.

# సందర్భం, సంరక్షణ, కరుణ ఎంతో ముఖ్యం

**●ఎంఎన్ఎస్ శతాబ్ది వైజ్ఞానిక సదస్సులో 'భాషిణి' సీఈవో అమితాబ్ నాగ్**

**●నర్సింగ్ సేవల్లో డిజిటల్ ఆవిష్కరణలపై విస్తృత చర్చ**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2 (ట్రైనెట్ న్యూస్):**

రోగులకు అర్థమయ్యే భాషలో వైద్య సేవలకు సంబంధించిన సమాచారాన్ని అందించేటప్పుడు సందర్భం, సంరక్షణ, కరుణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని 'భాషిణి' సీఈవో అమితాబ్ నాగ్ పేర్కొన్నారు. మిలిటరీ నర్సింగ్ సర్వీస్ (ఎంఎన్ఎస్) శతాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా ఢిల్లీ కంటోన్మెంట్‌లోని మానెక్‌షా కేంద్రంలో వైజ్ఞానిక సదస్సు నిర్వహించారు.

'నర్సింగ్ సేవల్లో డిజిటల్ ఆవిష్కరణలు--సాంకేతికతను కరుణతో కూడిన సంరక్షణతో సమన్వయం చేయడం' అనే అంశంపై నిర్వహించిన ఈ సదస్సులో ఉన్నతాధికారులు, నర్సింగ్ నిపుణులు, వైద్య సిబ్బంది, సాంకేతిక రంగ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆరోగ్య సేవలు, నర్సింగ్ విధానాలను బలోపేతం చేయడంలో డిజిటల్ ఆవిష్కరణల పాత్రపై చర్చించారు.

ప్రారంభ కార్యక్రమంలో అమితాబ్ నాగ్ ముఖ్య వక్తగా పాల్గొని 'వైర్డ్ ఇన్ వెల్‌నెస్: ఆరోగ్య రంగ స్వరూపాన్ని మార్చడంలో డిజిటల్ హెల్త్ అవకాశాలు' అనే అంశంపై ప్రసంగించారు. ఆర్మీ స్టాఫ్ చీఫ్ జనరల్ ధీరజ్ సేథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎంఎన్ఎస్ డైరీ, నర్సింగ్ పరిశోధనల సంకలనాన్ని విడుదల చేశారు. 'డిజిటల్ పల్స్ ఆఫ్ నర్సింగ్: కనెక్టింగ్ టెక్నాలజీ, ట్రాన్స్‌ఫార్మింగ్ కేర్' పేరుతో రూపొందించిన వైజ్ఞానిక సావనీర్‌ను ఆన్‌లైన్‌లో ఆవిష్కరించారు.

ఆరోగ్య సంరక్షణ రంగాన్ని మార్చగల సామర్థ్యం డిజిటల్ సాంకేతికతకు ఉందని అమితాబ్ నాగ్ తెలిపారు. రోగులు, వైద్య నిపుణుల అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉండే, కచ్చితమైన సాంకేతిక వ్యవస్థలను రూపొందించడానికి భాష, సందర్భం, ఆరోగ్య రంగానికి సంబంధించిన ప్రత్యేక




సమాచారం అవసరమన్నారు.'భాషిణి' నాలుగు ప్రధాన స్తంభాలు, ఆరోగ్య రంగంలో దాని విస్తరిస్తున్న పాత్రను ఆయన వివరించారు. మాటలను గుర్తించడం, అనువాదం, ఇతర భాషా సాంకేతికతల ద్వారా సమాచార అవరోధాలను తగ్గించవచ్చన్నారు. భారతదేశంలోని భాషా వైవిధ్యానికి అనుగుణంగా ఆరోగ్య వ్యవస్థలను మరింత సమ్మిళితంగా తీర్చిదిద్దవచ్చని తెలిపారు.

ఆరోగ్య రంగానికి సంబంధించిన కృత్రిమ మేధ వ్యవస్థల కోసం వైద్య, నర్సింగ్ పదకోశాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైద్య పరిభాషలో స్థిరత్వం అవసరమైనప్పటికీ రోగులు తమ లక్షణాలను సాధారణ భాషలో వివరిస్తారని చెప్పారు. ఒకే అనారోగ్య పరిస్థితిని వివిధ భాషలు, ప్రాంతాలు, సందర్భాల్లో భిన్నంగా వ్యక్తపరుస్తారని పేర్కొన్నారు. ఈ వైవిధ్యాన్ని సరిగ్గా అర్థం చేసుకునేందుకు ఏఐ వ్యవస్థలకు ఆరోగ్య రంగానికి సంబంధించిన ప్రత్యేక భాషా సమాచారం అవసరమన్నారు.

క్లినికల్ పరిభాషను సాధారణ ప్రజల భాషతో అనుసంధానించే సమగ్ర పదకోశం ద్వారా వైద్య నిపుణులు, రోగులు, ఏఐ వ్యవస్థల మధ్య ఉమ్మడి భాషా వ్యవస్థను నిర్మించవచ్చని వివరించారు. డిజిటల్ ఆరోగ్య సాంకేతికతలను సమర్థంగా అమలు చేయడానికి భాష, సమాచార నిధులు, డిజిటల్ పరిజ్ఞానం, వైద్యపరమైన కచ్చితత్వం కీలకమని స్పష్టం చేశారు.

ఆరోగ్య సమాచార సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను ప్రోత్సహించేందుకు చేపట్టిన 'భాషిణి డొమైన్ ఇన్నోవేషన్ ఛాలెంజ్' గురించి ఆయన వివరించారు. ఓపీడీ మందుల చీటీలను రూపొందించేందుకు ఉపయోగపడే ఏఐ ఆధారిత వాయిస్-టు-టెక్స్ట్ సాధనాన్ని ఉదాహరణగా పేర్కొన్నారు. వాయిస్ ఆధారిత, బహుభాషా సాంకేతికతలు వైద్య విధానాలను సులభతరం చేసి, సమాచార నమోదు సామర్థ్యాన్ని పెంచుతాయని తెలిపారు.

సాంకేతిక పురోగతితోపాటు వైద్య సంరక్షణలోని మానవీయ కోణాన్ని కాపాడుకోవాల్సిన అవసరాన్ని సదస్సు నొక్కిచెప్పింది. మిలిటరీ నర్సింగ్ సర్వీస్ శతాబ్ది ముగింపు ఉత్సవాల్లో భాగంగా జరిగిన ఈ సదస్సు, సంస్థ అందించిన వందేళ్ల సేవలను స్మరించడంతోపాటు సాంకేతిక ఆధారిత ఆరోగ్య వ్యవస్థలో నర్సింగ్ రంగం పోషిస్తున్న కీలక పాత్రను ప్రతిబింబించింది.

# ప్రజా రవాణా వ్యవస్థను మరింత పటిష్టం

**-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,అక్టోబర్ 2 :**



హైదరాబాద్ నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను మరింత పటిష్టం చేసి ప్రయాణికులకు సౌకర్యవంతంగా చేయడానికి తగుచర్యలు చేపడుతున్నామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. ?

ప్రజాభవన్‌లో శుక్రవారం తెలంగాణ ఆర్టీసీ--మెట్రో రైల్ కామన్ పాస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ, నగర ప్రయాణికుల ఇబ్బందులను తగ్గించేందుకు ఆర్టీసీ, మెట్రో రైల్ కామన్ పాస్ విధానాన్ని ప్రారంభించడం శుభ పరిణామమని అన్నారు.

హైదరాబాద్ లో ప్రజా రవాణా వ్యవస్థను మరింత పటిష్టం చేయడం ద్వారా నగర కాలుష్యాన్ని తగ్గించడం తో పాటు ప్రామాణికమైన జీవనానికి అవసరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మొదటి దశలో మెట్రో రైల్, ఆర్టీసీ బస్సులలో ప్రయాణించేందుకు కామన్ బస్ పాస్ విధానాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు.

హైదరాబాద్ లో ప్రతీ రోజు దాదాపు 30 లక్షల మంది ఆర్టీసీ బస్సులలో ప్రయాణిస్తున్నారని, అదేవిధంగా దాదాపు ఐదు లక్షల మంది మెట్రో రైల్ లలో ప్రయాణం చేస్తున్నారని వెల్లడించారు. ఒక్కో ప్రయాణికుడు ఇంటి వద్ద నుండి మెట్రో రైల్ స్టేషన్ వరకు, మెట్రో రైల్ స్టేషన్ నుండి తాను పని చేసే కేంద్రం స్టేషన్ కు, అక్కడి నుండి వారు పనిచేసే కేంద్రానికి మూడు విడతలుగా ప్రయాణం చేస్తున్నారని దీనితో అధిక వ్యయ ప్రయాసలకు గురవుతున్నారని అన్నారు. సాంకేతికత ఉపయోగం ద్వారా ఈ మెట్రో- ఆర్టీసీ కామన్ బస్సు పాస్ లను ప్రారంభించామని వెల్లడించారు. ఆటో సర్వీసులను కూడా ఈ కామన్ పాస్ పరిధిలోకి తీసుకు వచ్చే ప్రయత్నాలను చేపట్టామని అన్నారు. రానున్న కాలంలో ఆర్టీసీ, హైదరాబాద్ మెట్రో సర్వీసులను మరింత పటిష్టం చేసి ప్రయాణికులకు సౌకర్యవంతం చేస్తామని పేర్కొన్నారు. 2011 లో ప్రారంభించిన మీ-సేవ కేంద్రాల ద్వారా దాదాపు 400 సేవలను అందచేస్తున్నామని , ఈ మీసేవా కేంద్రాల ద్వారా కూడా మెట్రో రైల్- ఆర్టీసీ కామన్ బస్సు పాస్ లను జారీ చేస్తామని తెలిపారు.

# విజయ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ , ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 02 :**

తెలంగాణ రాజకీయాల్లో ఖైరతాబాద్ ఉప ఎన్నిక జరుగుతుందా లేదా అనే దానిపై సస్పెన్స్ కొనసాగుతోంది. 2023 ఎన్నికల్లో దానం నాగేందర్ గెలుపుపై కాంగ్రెస్ నాయకురాలు విజయారెడ్డి హైకోర్టును ఆశ్రయించిన నేపథఅయంలో ఖైరతాబాద్ ఉప ఎన్నికకు తాత్కాలికంగా బ్రేక్ వేస్తున్నట్లు ఈసీ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో విజయారెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. దానం నాగేందర్ విషయంలో ఎన్నికల పిటిషన్ వేశానని, కోర్టుపై తనకు పూర్తి నమ్మకం ఉందన్నారు. దానం ఎన్నిక చెల్లకపోతే నన్నే ఎమ్మెల్యేగా ప్రకటించే అవకాశం ఉందని, నా వాదనను కోర్టు



అంగీకరిస్తుందని విశ్వసిస్తున్ననన్నారు. ఎన్నికల పిటిషన్ పై తీర్పు రాకుండా ఉప ఎన్నిక వద్దని సుప్రీంకోర్టు తీర్పు ఉందని ఒక వేళ నా పిటిషన్ పక్కన పెడితే కారణాలపై మళ్లీ కోర్టుకు వెళ్తానన్నారు. ఉప ఎన్నిక వస్తే అధిష్టానంఏం చేస్తుందో చూడాలన్నారు.

# వ్యవసాయ సహకారం మరింత బలోపేతం

**భారత్--నెదర్లాండ్స్ మంత్రుల మధ్య ద్వైపాక్షిక చర్చలు**

**సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్, విత్తన రంగం, మార్కెట్ అవకాశాలు, వ్యవసాయ ఆవిష్కరణలపై దృష్టి**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2 (ట్రైనెట్ న్యూస్):**



వ్యవసాయ రంగంలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు భారత్, నెదర్లాండ్స్ ముందుకొచ్చాయి. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, నెదర్లాండ్స్ వ్యవసాయం, మత్స్య, ఆహార భద్రత, ప్రకృతి శాఖ మంత్రి సిల్వియో ఎర్కెన్స్‌తో సెప్టెంబర్ 28న న్యూఢిల్లీలో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు.

వ్యవసాయ రంగంలో కొనసాగుతున్న సహకార కార్యక్రమాల పురోగతిని ఇరువురు మంత్రులు సమీక్షించారు. కొత్త రంగాల్లో భాగస్వామ్య అవకాశాలను అన్వేషించడం ద్వారా వ్యవసాయ సహకారాన్ని మరింత విస్తరించాలని నిర్ణయించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వినూత్న ఆవిష్కరణలు, విజ్ఞాన మార్పిడి ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు కట్టుబడి ఉన్నట్లు ఇరుపక్షాలు స్పష్టం చేశాయి.

వ్యవసాయం, ఉద్యానవన రంగాల్లో 25 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు సంబంధించిన పురోగతిపై సమావేశంలో చర్చించారు. విత్తన రంగంలో సహకారాన్ని విస్తరించేందుకు కీలక అంశాలతో కూడిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని నిర్ణయించారు. ఈ ప్రణాళిక ద్వారా కార్యక్రమాలను సమర్థంగా అమలు చేసేందుకు స్పష్టమైన విధానాన్ని ఏర్పాటు చేయనున్నారు.

వ్యవసాయ ఆవిష్కరణల రంగంలో భారత్, నెదర్లాండ్స్ సాధించిన పురోగతిని పరిగణనలోకి తీసుకుని, పరస్పర సహకారానికి అనువైన కొత్త రంగాలను గుర్తించాలని ఇరుదేశాల ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. మార్కెట్ అవకాశాలకు సంబంధించిన అంశాలపైనా చర్చలు జరిపారు.

నెదర్లాండ్స్ ప్రతినిధి బృందంలో డైరెక్టర్ జనరల్ మార్టెన్ వాన్ డెన్ బెర్గ్, ఆ దేశ వ్యవసాయ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు, భారత్‌లోని నెదర్లాండ్స్ రాయబారి మారిసా గెరార్డ్స్, రాయబార కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

భారత ప్రతినిధి బృందంలో వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ కార్యదర్శి అతీష్ చంద్ర, వ్యవసాయ పరిశోధన--విద్యా విభాగం కార్యదర్శి డాక్టర్ ఎం.ఎల్. జాట్‌తోపాటు పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

శనివారం అక్టోబర్ 03, 2026

www.trinetnews.com

# కాంగ్రెస్ నేతలారా... గాంధీ సంపన్నుడు కాబట్టే రాముడిని కొలిచారా?

- గాంధీ నోట నిత్యం రామ నామమే
- జీవితాంతం హిందూ సనాతన ధర్మాన్ని ఆచరించిన మహనీయుడు
- ముస్లిం ఓట్లతో కాంగ్రెస్ గెలవాలనుకుంటోంది
- హిందూ ఓట్లను ఏకం చేస్తాం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్..

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 02:**
శ్రీరాముడు డబ్బున్నోళ్ల దేవుడు. బీజేపోళ్లు సంపన్నులు కాబట్టే శ్రీరాముడిని కొలుస్తారని సీఎం, కాంగ్రెస్ నాయకులు అంటున్నారు కదా?...మరి జీవిత పర్యంతం "రామ నామమే జపించిన మహనీయుడు మహాత్మాగాంధీ. ఒంటిపై గోచీ తప్ప నూలు పోగు కూడా లేకుండా కటిక నేలపై నిద్రించిన గాంధీ సంపన్నుడా? అంత గొప్ప మహనీయుడు నిత్యం పూజించే శ్రీరాముడు సంపన్నుల దేవుడా? లేక ప్రజలంతా నిత్యం తలచి కొలిచి ఆచరించాల్సిన ఆరాధ్య దైవమా?..." అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. జమ్మికుంటలో మహాత్మాగాంధీ విగ్రహానికి బండి సంజయ్ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పదవులను కాంక్షించిన మహనీయుడు గాంధీజీ కుటుంబ వారసత్వ, అవినీతిమయ రాజకీయాలకు పూర్తి వ్యతిరేకమని, ప్రస్తుతమున్న డూప్లికేట్ గాంధీ కుటుంబం



మాత్రం అందుకు భిన్నంగా వారసత్వ, అవినీతిమయ రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. గాంధీ హిందుధర్మాన్ని ఆచరించారని, ప్రస్తుతమున్న ఇటలీ నేషనల్ కాంగ్రెస్ మాత్రం... హిందువులను చీల్చేందుకు కుట్రలు చేస్తోందని ధ్వజమెత్తారు. అక్టోబర్ 2 అంటే ప్రపంచ ప్రజలందరికీ గుర్తుకొచ్చే ఒకే ఒక్క పేరు మహాత్మాగాంధీ. దేశం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయులను మనం ఎన్నో సందర్భాల్లో గుర్తు చేసుకుంటాం. కానీ గాంధీని ప్రపంచమంతా ఎందుకు గుర్తు పెట్టుకుంటోంది? అసలు ఎవరీ గాంధీ? ఈ తరానికి గాంధీలోని గొప్పతనాన్ని ఎందుకు తెలియజేయాలి? కొన్ని రాజకీయ పార్టీలు ఎవరి రాజకీయ ప్రయోజనాల కోసం వారు గాంధీ పేరును వాడుకుంటూ ఆయన గొప్పతనాన్ని ఎట్లా దిగజారుస్తున్నారో అర్థం చేసుకోవాల్సిన అవసరం మనందరిపైనా ఉందన్నారు.

తన జీవితం మొత్తం ప్రజల కోసమే ధారపోసిన మహనీయుడు గాంధీజీ. ఒంటిపై నూలు పోగు లేకుండా కటిక నేలపై నిద్రిస్తూ సామాన్యుడి ప్రతిరూపంగా చివరి శ్వాస వరకు జీవించిన మహాత్ముడు. సత్యం, ధర్మం, న్యాయమే ఆయన మార్గం అని కేంద్ర మంత్రి కొనియాడారు. గాంధీజీ బతికినంత కాలం నేను "హిందువుని"...అని గర్వంగా చెప్పిన మహనీయుడు అని ఆయన అన్నారు. ఆ మాట ఎందుకు పదేపదే చెప్పారో తెలుసా? ..... ప్రపంచంలోనే అత్యంత సహనశీలమైనది, ఇతర మతాల్లోని మంచిని కూడా గౌరవంగా స్వీకరించే విశాల హృదయమున్న గొప్ప మతం ఏదైనా ఉందంటే....దటీజ్ హిందూత్వ....దటీజ్ భారతీయ సనాతన ధర్మ.... ఇది నా మాట కాదు... సాక్షాత్తు మహాత్ముడే చెప్పిన అక్షర సత్యమిది అన్నారు. గాంధీ పేరు చెప్పుకుని వేల కోట్లు సంపాదించి స్టార్ హోటల్ సౌకర్యాలను అనుభవిస్తున్న మీరు అసలు మీరు గాంధీ వారసులేనా?... కానే కాదు. మూమ్మాటికీ డూప్లికేట్ గాంధీ వారుసులే... ఎందుకంటే ఇటలీ నేషనల్ కాంగ్రెస్ వారసులే మీరంతా... గాంధీ జీ ఏనాడూ కుటుంబ వారసత్వ రాజకీయాలను ప్రోత్సహించలేదు. అందుకే గాంధీజీ వారసులెవరూ ఈనాడు అధికారంలో లేరు.... మరి మీరు? అంటూ ప్రశ్నించారు.

# రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ నియోజకవర్గం లోని మెట్టుగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వద్ద ఘనంగా గాంధీ జయంతి వేడుకలు.

**ట్రైన్ నైట్ న్యూస్ హైదరాబాద్**
**అక్టోబర్: 2/10/2026**
మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మెట్టుగూడ డివిజన్ పార్టీ కార్యాలయ ఆవరణలో సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ ర్యాల రాజేందర్ యాదవ్ గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలకు సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ ఆడం సంతోష్ కుమార్ , ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ పోషించిన కీలక పాత్రను, దేశం కోసం ఆయన చేసిన సేవలను,



త్యాగాలను స్మరించుకున్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెట్టుగూడ డివిజన్ అధ్యక్షులు బెన్న , సీనియర్ కాంగ్రెస్ నాయకులు,అమర్ నాథ్ గౌడ్, గండి కొత్త కుమార్, అనిలకుమార్ చక్రి, ప్రతివి రాజ్, ప్రెస్ శ్రీను, గడ్డం మహేందర్, టెంపుల్ శ్రీను, శ్రీను అన్న, లింగం, సుధాకర్, రఘు, అంజయ్య, గోవిందన్, మహిళా నాయకురాలు రేఖ, రాజేశ్వరి, రూత్ క్లారి, ఎలిజబెత్రాణి , రమణి, శ్రీదేవి, మాధవి, సుజత, సంతోషి, కస్తూరి, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించారు.

# తెలంగాణ ప్రజా రవాణాలో డిజిటల్ విప్లవం

- ఆర్టీసీ--మెట్రో ఉమ్మడి పాస్, 'వీవమఅఎనెవ్' యాప్ ప్రారంభం
- 12 సంవత్సరాల తర్వాత ఆటో రిక్షా చార్జీల సవరణ చేస్తూ జీవో విడుదల
- మంత్రులకు డబ్బులు ఇచ్చి ఆర్టీసీ - మెట్రో కామన్ పాస్ లు కొనుగోలు చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- కామన్ పాస్ ద్వారా రేపు బేగంపేట నుండి మెట్రోలో అనంతరం ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు

**హైదరాబాద్: అక్టోబర్ 2 జన తెలంగాణ**
తెలంగాణ ప్రజా రవాణా వ్యవస్థను మరింత ఆధునికంగా, సమగ్రంగా, ప్రయాణికులకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. తెలంగాణ ప్రభుత్వం, ు+ూ=ుజ, హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (ఎవీ=ూ) సంయుక్తంగా ఆర్టీసీ - మెట్రో కామన్ పాస్, 'వీవమఅఎనెవ్' మొబైల్ యాప్, డిజిటల్ వీక్లీ బస్ పాస్లను అందుబాటులోకి తీసుకొచ్చాయి.
హైదరాబాద్ ప్రజాభవన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కామన్ పాస్, వీవమఅఎనెవ్ యాప్, డిజిటల్ వీక్లీ బస్ పాస్‌లను లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు వివేక్ వెంకటస్వామి, మహమ్మద్ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

**ఒకే పాస్‌తో ఆర్టీసీ -మెట్రో ప్రయాణం**
హైదరాబాద్‌లో ప్రతిరోజూ భారీ సంఖ్యలో ప్రజలు ఆర్టీసీ బస్సులు, మెట్రో రైళ్లను వినియోగిస్తున్న నేపథ్యంలో రెండు ప్రజా రవాణా వ్యవస్థలను అనుసంధానం చేస్తూ కామన్ పాస్‌ను ప్రవేశపెట్టారు.
ఈ పాస్‌తో ూ== పరిధిలో నడిచే ు+ూ=ుజ సిటీ బస్సుల్లో (పుష్పక్ మినహా), మెట్రో రైళ్లలో ప్రయాణించవచ్చు. కామన్ పాస్‌లు అన్ని మెట్రో స్టేషన్లలో అందుబాటులో ఉంటాయి. మొదటిసారి కార్డు తీసుకునేటప్పుడు రూ.100 డిపాజిట్ చెల్లించాలి. కార్డును తిరిగి అప్పగించినప్పుడు ఆ మొత్తాన్ని రీఫండ్ చేస్తారు.కామన్ పాస్ ధరలు:
– రోజువారీ పాస్ – రూ.400
– మెట్రో – రూ.300 – ఆర్టీసీ – రూ.100
– నెలవారీ పాస్ – రూ.8,500 – మెట్రో – రూ.7,000
– ఆర్టీసీ – రూ.1,500ఈ కామన్ పాస్ ద్వారా మెట్రో స్టేషన్ల నుంచి నివాస, వాణిజ్య ప్రాంతాలకు లాస్ట్ మైల్ కనెక్టివిటీ మరింత సులభతరం కానుంది. ప్రజా రవాణా వినియోగం పెరగడం ద్వారా ట్రాఫిక్ రద్దీ, వాహన కాలుష్యం తగ్గించేందుకు కూడా ఇది దోహదపడుతుంది.'వీవమఅఎనెవ్' యాప్‌తో డిజిటల్ ప్రయాణంసిటీ బస్సు ప్రయాణికుల కోసం ు+ూ=ుజ 'వీవమఅఎనెవ్' మొబైల్ యాప్ను అందుబాటులోకి తీసుకొచ్చింది.– మొబైల్‌లోనే బస్ టికెట్లు కొనుగోలు చేయవచ్చు– బోర్డింగ్ పాయింట్, గమ్యస్థానాన్ని ఎంచుకోవచ్చు– ఆన్‌లైన్‌లో చెల్లింపు చేయవచ్చు– డైనమిక్ ూ= కోడ్‌తో డిజిటల్ టికెట్ పొందవచ్చు– రోజువారీ, వారపు, నెలవారీ పాస్‌లను పొందవచ్చు.దీంతో కాగితపు టికెట్ల అవసరం తగ్గడంతో పాటు నగదు, చిల్లర సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ప్రయాణికుల సమయం కూడా ఆదా అవుతుంది.రూ.600తో డిజిటల్ వీక్లీ బస్ పాస్రోజువారీ ప్రయాణికుల సౌకర్యార్థం రూ.600తో డిజిటల్ వీక్లీ బస్ పాస్ను ప్రారంభించారు.వీవమఅఎనెవ్ యాప్ ద్వారా ఈ పాస్‌ను కొనుగోలు చేసుకోవచ్చు. డైనమిక్ ూ= కోడ్‌తో



కూడిన పాస్‌ను బస్సులో సులభంగా వినియోగించుకోవచ్చు. పాస్ గడువు పూర్తయిన తర్వాత యాప్ ద్వారానే రెన్యూవల్ చేసుకునే సదుపాయం కల్పించారు.మంత్రులతో కలిసి కామన్ పాస్ ప్రయాణంకామన్ పాస్ విధానాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వయంగా రాష్ట్ర మంత్రుల కోసం వన్‌డే కామన్ పాస్‌లను కొనుగోలు చేశారు.రేపు ఉదయం 10 గంటలకు బేగంపేట మెట్రో స్టేషన్ నుంచి కామన్ పాస్‌తో మెట్రోలో ప్రయాణించి, అనంతరం ఆర్టీసీ బస్సులో ప్రయాణించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ఆటో రిక్షా చార్జీల సవరణప్రజా రవాణా వ్యవస్థలో ఆర్టీసీ, మెట్రోతో పాటు ఆటో రంగాన్ని కూడా కీలక భాగస్వామిగా గుర్తిస్తూ ప్రభుత్వం 12 సంవత్సరాల తర్వాత ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఆటో రిక్షా చార్జీలను సవరించింది.గతంలో 14.02.2014న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన +.ా.వీం.చీశీ.20 ప్రకారం అమల్లో ఉన్న చార్జీలను తాజాగా సవరించారు.సవరించిన ఆటో చార్జీలు:– మొదటి 1.6 కిలోమీటర్లకు కనీస చార్జీ: రూ.30– ప్రతి తదుపరి కిలోమీటర్‌కు: రూ.14– నిరీక్షణ చార్జీ: నిమిషానికి రూ.0.75– అర్హత కలిగిన సామాను ప్యాకేజీ చార్జీ: రూ.0.50– గరిష్ఠ సామాను పరిమితి: 100 కిలోలు– రాత్రి 11 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు సాధారణ చార్జీకి 1.5 రెట్లుఆటో డ్రైవర్ల జీవనోపాధి, పెరిగిన నిర్వహణ వ్యయాలు, ప్రయాణికుల ప్రయోజనాలను సమతుల్యం చేస్తూ ఈ చార్జీల సవరణ చేపట్టినట్లు ప్రభుత్వం తెలిపింది.ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలుఆటో డ్రైవర్లు ప్రజా రవాణా వ్యవస్థలో కీలక భాగస్వాములని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ఆటో డ్రైవర్ల సమస్యలు, జీవనోపాధి, సంక్షేమాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుంటుందని చెప్పారు. ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తామని వెల్లడించారు.ఆర్టీసీ కార్మికుల సంక్షేమంతో పాటు ఆటో కార్మికుల సంక్షేమానికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలిఆర్టీసీకి ప్రస్తుతం నెలకు రూ.300 కోట్లు విడుదల చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.అదనంగా మరో రూ.50 కోట్లు కలిపి నెలకు మొత్తం రూ.350 కోట్లు విడుదల చేసి, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కోరారు. ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తూ మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నామని, ఈ పథకం ద్వారా ఆర్టీసీపై పెరిగిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బందిని అభినందించారు.గ్రామీణ ప్రాంతాల నుంచి హైదరాబాద్ వరకు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతం అయితే ట్రాఫిక్ రద్దీ, వాహన కాలుష్యం తగ్గుతాయని తెలిపారు.ఫస్ట్ మైల్ – లాస్ట్ మైల్ కనెక్టివిటీపై ప్రత్యేక దృష్టిఆర్టీసీ, మెట్రో, ఆటో సేవలను సమన్వయం చేస్తూ ప్రజలకు సులభమైన ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు.ఫస్ట్ మైల్ – లాస్ట్ మైల్ కనెక్టివిటీపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ఆర్టీసీ, మెట్రోతో పాటు ఆటో రంగాన్ని కూడా ప్రజా రవాణా వ్యవస్థలో భాగస్వామ్యం చేస్తూ సమగ్ర రవాణా వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.విజన్--2047లో ప్రజా రవాణాకు ప్రాధాన్యతవిజన్--2047ను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్ తరాలకు అనుగుణంగా సమగ్ర ప్రజా రవాణా వ్యవస్థను అభివృద్ధి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్‌లో ఆర్టీసీ, మెట్రో, ఆటో తదితర రవాణా వ్యవస్థలను టెక్నాలజీతో అనుసంధానం చేస్తామని చెప్పారు.ప్రయాణికులకు సులభమైన, సురక్షితమైన, వేగవంతమైన రవాణా సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.భవిష్యత్‌లో మరిన్ని రవాణా సేవలను ఒకే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పైకి తీసుకురావడానికి చర్యలు చేపడతామని తెలిపారు.---
హైదరాబాద్ అభివృద్ధికి రూ.52 వేల కోట్ల పనులు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కప్రజాపాలనలో హైదరాబాద్ నగర అభివృద్ధికి రూ.52 వేల కోట్ల విలువైన మౌలిక వసతుల పనులు కొనసాగుతున్నాయని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రోడ్లు, ఫ్లైఓవర్లు, బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లు, తాగునీటి వసతులు తదితర రంగాల్లో భారీగా పనులు చేపడుతున్నామని చెప్పారు.ఎవీణూ పరిధిలో రూ.35 వేల కోట్లతో రోడ్లు, ఫ్లైఓవర్లు, బ్రిడ్జిల వంటి మౌలిక వసతుల పనులు చేపట్టామని, +ఎవీజ, వాటర్ వర్క్స్, అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్లు తదితర అభివృద్ధి పనులతో కలిపి నగరంలో మొత్తం రూ.52 వేల కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.మెట్రో విస్తరణకు రూ.38 వేల కోట్లతో ఫేజ్--2హైదరాబాద్‌లో ప్రజా రవాణాను మరింత మెరుగుపరిచేందుకు మెట్రో రైల్‌ను 122 కిలోమీటర్ల మేర విస్తరించనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.ఓల్డ్ సిటీ, ఎయిర్‌పోర్టు, పటాన్‌చెరు, హయత్‌నగర్ ప్రాంతాలకు మెట్రో కనెక్టివిటీ కల్పించేందుకు సుమారు రూ.38 వేల కోట్లతో ఫేజ్--2 ప్రాజెక్టును చేపట్టనున్నట్లు చెప్పారు.=== – ూ== అనుసంధానానికి రేడియల్ రోడ్లుహైదరాబాద్ అభివృద్ధిని నగర పరిధి దాటి రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు 362 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రోడ్డు (===) ప్రాజెక్టును చేపట్టామని భట్టి విక్రమార్క తెలిపారు. ూ==--===లను అనుసంధానం చేస్తూ 21 రేడియల్ రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని, ఇప్పటికే 10 రోడ్ల అలైన్‌మెంట్‌కు అనుమతులు ఇచ్చామని, రెండు రోడ్ల పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. హైదరాబాద్ నగరానికి కీలకమైన మూసీ నది పునరుజ్జీవనానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని భట్టి విక్రమార్క తెలిపారు.సుమారు 55--56 కిలోమీటర్ల మేర ప్రవహించే మూసీని ప్రక్షాళన చేసి నగరానికి మెరుగైన పర్యావరణ వాతావరణాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.హైదరాబాద్‌లో వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు డీజిల్ ఆర్టీసీ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడుతున్నామని తెలిపారు.ఇప్పటికే 550 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వచ్చాయని, భవిష్యత్‌లో మరో 2,200 ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. ఆటో డ్రైవర్లు డీజిల్ ఆటోలను ఎలక్ట్రిక్ ఆటోలుగా మార్చుకునేందుకు రెట్రోఫిట్టింగ్ కోసం రూ.200 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్ అభివృద్ధిహైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో 30 వేల

# బంగారు పతకం సాధించిన భారత మహిళల హాకీ జట్టుకు

**అభినందనలు తెల్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్ , ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 02:**
జపాన్‌లో జరుగుతున్న 2026 ఆసియా క్రీడల్లో అద్భుత ప్రదర్శన కనబరిచి హాకీ తుదిపోరులో చైనాపై విజయంతో బంగారు పతకం సాధించిన భారత మహిళల హాకీ జట్టుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుభాభినందనలు తెలిపారు.
1982 తర్వాత మహిళల హాకీ జట్టు ఆసియా క్రీడల్లో మళ్లీ అత్యద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకం కోసం 44 ఏళ్ల నిరీక్షణకు తెరదించడం ఎంతో ప్రశంసనీయమైన విషయమని పేర్కొన్నారు. భారత్ జట్టులో లాల్‌రెమ్సియామి హ్మార్జోటే 10వ నిమిషంలో చేసిన గోల్‌తో చైనాపై ఆధిక్యం సాధించడమే కాకుండా, రెండో క్వార్టర్‌లో సవితా పూనియా పెనాల్టీ స్ట్రోక్‌ను అడ్డుకుని జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచిందని అభినందించారు.
ఆసియా క్రీడలు ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో ఇప్పటికే 16 స్వర్ణాలతో మొత్తం 76 పతకాలు సాధించి 5వ స్థానానికి చేరుకోవడం భారత దేశం గర్వించదగిన విషయమని అన్నారు. టీమ్ ఇండియా మహిళల జట్టు దృఢ సంకల్పంతో ఆడిన తీరు అద్భుతమని, మహిళల జట్టు సాధించిన విజయం క్రీడాకారులందరికీ ఎంతో స్ఫూర్తినిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

# స్పెయిన్‌లోని వాలెన్సియాకు చేరుకున్న ఐఎన్‌ఎస్ త్రిశూల్

**స్పానిష్ నౌకాదళంతో వృత్తిపరమైన, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 2 (ట్రైనెట్ న్యూస్):**
భారత నౌకాదళానికి చెందిన అత్యాధునిక గైడెడ్ మిసైల్ స్టెల్త్ ఫ్రిగేట్ ఐఎన్‌ఎస్ త్రిశూల్, సెప్టెంబర్ 30న స్పెయిన్‌లోని వాలెన్సియా నౌకాశ్రయానికి చేరుకుంది. మధ్యధరా సముద్రం, అట్లాంటిక్ మహాసముద్రం, పరిసర సముద్ర ప్రాంతాల్లో కొనసాగుతున్న మోహరింపులో భాగంగా ఈ నౌక స్పెయిన్‌ను సందర్శిస్తోంది.వాలెన్సియా పర్యటన సందర్భంగా ఐఎన్‌ఎస్ త్రిశూల్ సిబ్బంది స్పానిష్ నౌకాదళంతో వృత్తిపరమైన సమావేశాలు, పరస్పర నౌకా సందర్శనలు, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమాల ద్వారా ఇరుదేశాల నౌకాదళాలు తమ కార్యాచరణ అనుభవాలను పంచుకోవడంతోపాటు పరస్పర అవగాహనను మరింత పెంపొందించుకోనున్నాయి.మిత్రదేశాలు, భాగస్వామ్య నౌకాదళాలతో భారత్ కొనసాగిస్తున్న సముద్ర సహకార కార్యక్రమాల్లో భాగంగా ఈ పర్యటన జరుగుతోంది. ప్రస్తుత మోహరింపులో భాగంగా ఐఎన్‌ఎస్ త్రిశూల్ ఇప్పటికే ఫ్రాన్స్‌లోని టౌలాన్‌లో ఫ్రెంచ్ నౌకాదళంతో నిర్వహించిన 24వ 'వరుణ' విన్యాసంలో పాల్గొంది. నౌకాశ్రయం, సముద్ర దశల్లో నిర్వహించిన పలు వృత్తిపరమైన కార్యక్రమాల్లోనూ నౌకా సిబ్బంది పాలుపంచుకున్నారు.

# సాంస్కృతిక అన్వేషణలో మధ్యప్రదేశ్--కర్ణాటక యువత

**'యువ సంగమం' ఏడో దశలో యువజన మార్పిడి యాత్ర**
**కర్ణాటక గవర్నర్‌తో ప్రతినిధుల సమావేశం**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2 (ట్రైనెట్ న్యూస్):**
యువత మధ్య పరస్పర సంబంధాలను బలోపేతం చేసి, జాతీయ సమైక్యతను ప్రోత్సహించేందుకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 'ఏక్ భారత్--శ్రేష్ఠ భారత్' కార్యక్రమంలో భాగంగా యువ సంగమం ఏడో దశ నిర్వహిస్తున్నారు.భోపాల్‌లోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ నోడల్ సంస్థగా వ్యవహరిస్తున్న మధ్యప్రదేశ్--




కర్ణాటక ప్రతినిధి బృందం యాత్రను సెప్టెంబర్ 26న ప్రారంభించారు. కర్ణాటక కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆతిథ్యమిస్తున్న ఈ పర్యటనలో ప్రతినిధులు రాష్ట్ర వారసత్వం, సంప్రదాయాలు, వంటకాలు, ప్రకృతి సౌందర్యం, సాంస్కృతిక వైవిధ్యాన్ని తెలుసుకుంటున్నారు.ఈ పర్యటనలో భాగంగా మధ్యప్రదేశ్ యువ ప్రతినిధులు అక్టోబర్ 1న కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్‌తో సమావేశమయ్యారు. కర్ణాటక సాంస్కృతిక వారసత్వంతోపాటు జాతీయ ఐక్యత, ప్రజల మధ్య సంబంధాల బలోపేతంలో యువత పాత్ర గురించి తెలుసుకున్నారు.సాంస్కృతిక, విద్యా అధ్యయనంలో భాగంగా ప్రతినిధులు బీదర్ కోట, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్--బెంగళూరు (ఐఐఎం బెంగళూరు)ను సందర్శించారు. సెప్టెంబర్ 30న సంప్రదాయ బిద్రీ కళకు విశేష సేవలందించిన పద్మశ్రీ రషీద్ అహ్మద్ ఖాద్రీతో సమావేశమయ్యారు. బిద్రీ కళా నైపుణ్యం, దాని ఘనమైన చరిత్ర, భారతీయ సంప్రదాయ విజ్ఞానం, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ ప్రాధాన్యాన్ని తెలుసుకున్నారు.చారిత్రక గురుద్వారా శ్రీ నానక్ ఝీరా సాహిబ్‌ను కూడా ప్రతినిధులు సందర్శించారు. అక్కడి ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలను ప్రత్యక్షంగా అనుభవించడంతోపాటు ప్రాంతంలోని మత, సాంస్కృతిక వైవిధ్యాన్ని అధ్యయనం చేశారు.కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఉన్నత విద్యా విభాగం చేపట్టిన ప్రధాన యువజన మార్పిడి కార్యక్రమమే 'యువ సంగమం'. అనుభవపూర్వక అభ్యాసం, సాంస్కృతిక మార్పిడి ద్వారా వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల యువత మధ్య పరస్పర అవగాహన, సంబంధాలను బలోపేతం చేయడం దీని లక్ష్యం. వివిధ ప్రాంతాల సంస్కృతులు, విద్యాసంస్థలు, ఆవిష్కరణ వ్యవస్థలు, అభివృద్ధి కార్యక్రమాలను తెలుసుకునే అవకాశాన్ని ఈ కార్యక్రమం కల్పిస్తుంది.పర్యాటన్ (పర్యాటకం), పరంపర (సంప్రదాయాలు), ప్రగతి (అభివృద్ధి), పరస్పర సంపర్క్ (ప్రజల మధ్య అనుసంధానం), ప్రౌద్యోగికీ (సాంకేతికత) అనే ఐదు ప్రధాన అంశాల ఆధారంగా 'యువ సంగమం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛతా సేవలో ఎస్‌బీఐ

- పెద్ద చెరువు గట్టుపై పారిశుధ్య పనులు చేపట్టిన ఎస్‌బీఐ
- అధికారులు, సిబ్బంది
- స్వచ్ఛత హి సేవా--2026
- కార్యక్రమంలో భాగంగా భారీగా పాల్గొన్న సిబ్బంది





మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని విజయనగరంలోని పెద్ద చెరువు గట్టు వద్ద "స్వచ్ఛత హి సేవా--2026" కార్యక్రమాన్ని ఎస్‌బీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. చెరువు గట్టు పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలను ఎస్‌బీఐ అధికారులు, సిబ్బంది స్వయంగా తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు.

ఎస్‌బీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లాలోని వివిధ ఎస్‌బీఐ శాఖలకు చెందిన సిబ్బందితో పాటు ఎస్‌బీఐ రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (రాదీ×=రాజు×) విజయనగరంకు చెందిన అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పారిశుధ్య పనుల్లో ఉత్సాహంగా పాల్గొని ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు.

అదే కార్యక్రమంలో భాగంగా ఫైనాన్షియల్ లిటరసీ క్యాంప్ నిర్వహించి సైబర్ మోసాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ర్యూ, ౹×చీ, పాస్‌వర్డ్‌లను ఇతరులతో పంచుకోకూడదని, అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆన్‌లైన్ లావాదేవీలకు ముందు వివరాలను ధృవీకరించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ప్రఫుల్ల కుమార్ జెనా, డిప్యూటీ జనరల్ మేనేజర్ రాహుల్ సంకృత్య, రీజినల్ మేనేజర్ బిభూతి భూషణ్ సాహూ, =ూావీ??జుజజ చా+వీ ఎం. భీమారావు, రాదీ×ూణ డైరెక్టర్ కె. రామచంద్ర, హెచ్‌ఆర్ మేనేజర్ జి. భాస్కరరావు తదితర అధికారులు పాల్గొన్నారు. "స్వచ్ఛమైన విజయనగరం -- ఆరోగ్యకరమైన సమాజం" లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతలో భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు.

# పరిగి సబ్ జైల్ లో గాంధీ జయంతి వేడుకలు





గాంధీ జయంతి ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని పరిగి సబ్ జైల్ నందు జైలు సూపరింటెండెంట్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శిల్ప, పరిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ కొండల్ రెడ్డి, జిల్లా న్యాయ సేవా సంస్థ డిఫెన్స్ కౌన్సెల్ వెంకటేష్,రాము, పరిగి కోర్ట్ లీగల్ న్యాయవాది గౌస్ పాషా, పరిగి కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు భక్త కుమార్ అతిథులుగా హాజరయ్యారు. జైలు సూపరిండెంట్ రాజ్ కుమార్ మాట్లాడుతూ... జైళ్ళలో అనేక సంస్కరణలు ప్రవేశ పెట్టడం జరిగిందని ముఖ్యంగా నాణ్యమైన భోజనం, చదువు రాని ఖైదీలకు చదువు నేర్పించడం, బ్యాంకు ఖాతాలు లేని ఖైదీలకు బ్యాంకు ఖాతాలు తెరవడం, ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు న్యాయ సేవా సంస్థ ద్వారా బెయిలు మంజూరు చేయించడం, శారీరక ఆరోగ్యం కోసం పిటి,పరేడ్,యోగ చేయించడం జరుగుతుందని అన్నారు. వారానికి రెండు సార్లు వైద్య పరీక్షలు చేయించడం మానసిక ఉల్లాసం కోసం గేమ్స్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శిల్ప మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు గాంధీ చూపిన అహింసా మార్గాన్ని ఎంచుకొని నడవాలన్నారు. పుట్టుకతోనే ఎవరూ నేరస్తులు కారని వారి చుట్టూ ఉన్న పరిస్థితులు వారిని నేరస్తులను చేస్తాయని ముఖ్యంగా చెడు స్నేహాలు చేయరాదని మంచి వారితో స్నేహం మంచికి దారి తీస్తుందని చెడ్డవారితో స్నేహం చెడుకు దారితీస్తుందని అన్నారు. తన కోపమే తనకు శత్రువు తన శాంతమే తనకు రక్ష అని ప్రతి ఒక్కరూ ఓర్పు సహానాన్ని కలిగి ఉండాలన్నారు. క్షనికావేషంలో చేసే చిన్న చిన్న తప్పులు తీవ్ర నష్టాలను కలిగిస్తాయని క్షణికావేశంలో చేసిన తప్పులు నేరాలు కావని వాటిని పునరావృతం చేయడం నేరమని ఇతరులకు సహాయం చేసే గుణాన్ని కలిగి ఉండాలన్నారు.మనం చేసిన నేరాల వలన మన కుటుంబ సభ్యులు కూడా మానసికంగా వేదనకు గురి అవుతారని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. అదేవిదంగా న్యాయవాదిని పెట్టుకునే ఆర్థిక స్థోమత లేని పేద ఖైదీలకు జిల్లా న్యాయధికార సంస్థ ద్వారా ఉచితంగా గవర్నమెంట్ లాయర్ ని నియమించి బెయిల్ మంజూరు చేయించడం జరుగుతుంది అని అన్నారు.అనంతరం ఖైదీలకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జైలు సిబ్బంది హెడ్ వార్డర్ సుధాకర్ వార్డర్స్ రాజు , నరేష్ , హరి కృష్ణ, విద్యా వాలంటీర్ చుక్కాని బాబు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గాంధీజీ,లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి





పరిగి పిఆర్టియు పరిగి మండల శాఖ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను శుక్రవారం పరిగిలోని గాంధీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి దోమ అమర్నాథ్ మాట్లాడుతూ...మహాత్మా గాంధీజీని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.విద్యార్థి దశ నుంచే శాంతి, సహనం, అహింస వంటి విలువలను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. తరగతి గదిలోనే దేశ భవిష్యత్తుకు పునాది పడుతుందని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. గాంధీజీ జీవితం,లాల్ బాహుదూర్ శాస్త్రి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అనంతరం పరిగి బాలసదనంలోని విద్యార్థులకు పండ్లు, పెన్నులు, ఇతర విద్యా సామగ్రిని అందజేశారు.

ఈ కార్యక్రమంలో పరిగి మండల అభివృద్ధి అధికారి హరిప్రియ రెడ్డి, పరిగి మండల విద్యాధికారి అంజయ్య,దోమ మండల విద్యాధికారి వెంకట్, ప్రధానోపాధ్యాయులు గోపాల్,సుభాష్ ,లాల్యా నాయక్, కృష్ణారెడ్డి, పిఆర్టియు పరిగి మండల శాఖ అధ్యక్షులు మంచనపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి డి. మనోహర్,గౌరవ అధ్యక్షులు ఉస్మాన్ అలీ, పూడూరు మండల శాఖ అధ్యక్షులు ఈ.అంజిలయ్య, దోమ మండల శాఖ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ సింగ్, కుల్కచర్ల మండల శాఖ అధ్యక్షులు శ్యామ్ సుందర్, బొంరాస్‌పేట్ మండల ప్రధాన కార్యదర్శి శశిధర్ కుమార్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామాంజనేయులు, గిరిమోని గోపాల్, మధుసూదన్,జహంగీర్, రాష్ట్ర నాయకులు వీరేశం, శ్రీశైలం,రాజశేఖర్ రెడ్డి, కిష్టయ్య, ప్రకాశ్, బుగ్గయ్య,వేణుగోపాల్,
కుందేటి వెంకటయ్య ,జిల్లా నాయకులు నిరంజన్ రెడ్డి, రాకేష్, బాల్‌రాజు, జైపాల్ రెడ్డి, విరానందం, ఇబ్రహీం, నర్సిములు, బస్వరాజు, నర్సింహరాజు, భీమయ్య, ప్రవీణ్,బీమ్యనాయక్, ఆదిశంకర్,రవి, రాంచందర్, శ్రీనివాస్,సూరి,సత్యనారాయణ,వీరప్ప,సాయిలు, రాంచెందర్ రెడ్డి,బాలు నాయక్,నర్సిములు,చెంద్రశేఖర్ రెడ్డి,చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ మార్గం అందరికీ ఆదర్శం:చైర్ పర్సన్ రజిత



మహాత్మా గాంధీ చూపిన మార్గం అనుసరించిన విధానాలు అందరికీ ఆదర్శనీయమని పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని గాంధీ చౌక్ లో నిర్వహించిన జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గాంధీ జయంతిని భక్తిశ్రద్ధలతో సర్వమత ప్రార్థనలతో నిర్వహించడం ఆనవాయితీగా వస్తునందున ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.గాంధీజీ ఆశయ సాధనాలకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గాంధీజీ సిద్ధాంతాలను విధానాలను అనుసరించడం ద్వారా దేశభక్తి విలువలు పొందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి పంతులు, మున్సిపల్ వైస్ చైర్మన్ హనుమంతు కమల్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్,లాల్ కృష్ణ ప్రసాద్,కౌన్సిలర్లు యూసుఫ్, అక్కమ్మ బాలరాజు,ఆరిఫ్ పటేల్, లక్ష్మి చంద్రయ్య,బాదం అఖిల శ్రీనివాస్,వారాల రవీంద్ర,సమీనా మీరు తాహిర్ అలీ,బి.రవికుమార్, సునీత శశాంక్ రెడ్డి,శ్రీనివాస్, ఆంజనేయులు,కో ఆప్షన్ నెంబర్లు ఆనం ఆంజనేయులు,అక్బర్ హుస్సేన్,కమల ఆనంద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సుల్తాన్, సురేఖ రెడ్డి,అబ్దుల్ గని,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## రోగికి బాసటగా నిలిచిన ఎం.ఎల్.ఏ. పద్మారావు గౌడ్



సికింద్రాబాద్ :అడ్డగుట్ట ప్రాంతానికి చెందిన జీ.ఆర్యన్ కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో సతమతమవుతూ తగిన సాయానికి సీతాఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు తీగుల్ల పద్మారావు గౌడ్ ను ఆశ్రయించారు. వెంటనే ముఖ్యమంత్రి కార్యాలయాన్ని సంప్రదించిన ఎం.ఎల్.ఏ. పద్మారావు గౌడ్ ఆయనకు రూ. ఆరు లక్షల మేరకు విలువజేసే వైద్య చికిత్స మంజూరు మంజూరు పత్రాన్ని సమకూర్చి ఎల్.ఓ.సి. మంజూరు పత్రాన్ని సితఫలమండీ లోని తమ కార్యాలయంలో అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల వైద్యానికి ప్రాముఖ్యతను కల్పిస్తామని, ప్రజలు తమ అవసరాలకు సితాఫలమండీ లోని కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా సూచించారు. తాజా మాజీ కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, లింగాని ప్రసన్న లక్ష్మి, రాసురి సునీత, బీ.ఆర్.ఎస్. నేతలు పాల్గొన్నారు.

## 317 జీవో బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయుల గాంధీభవన్ ధర్నా

**సిద్దిపేట నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లిన ఉద్యోగ, ఉపాధ్యాయులు**



సిద్దిపేట: 317 జీవోతో స్థానికత కోల్పోయిన ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ సమస్యల పరిష్కారం కోసం గురువారం గాంధీ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని గాంధీభవన్ వద్ద ధర్నా నిర్వహించారు. సిద్దిపేట నుంచి 317 జీవో బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి తరలివెళ్లారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 317 జీవో కారణంగా పలువురు ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ స్థానికతను కోల్పోయారని బాధితులు తెలిపారు. 2023 అక్టోబర్ 2న అప్పటి పీసీసీ అధ్యక్షుడి హోదాలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 48 గంటల్లో 317 జీవో బాధితుల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోనూ ఈ అంశాన్ని చేర్చి, బాధితులను వారి స్థానికత ఆధారంగా సొంత జిల్లాలు, జోన్లకు కేటాయిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు అమలు కాలేదని ఆరోపించారు.తమ స్థానికత ఆధారంగా ఉద్యోగ, ఉపాధ్యాయులను తిరిగి వారి సొంత జిల్లాలు, జోన్లకు కేటాయించి సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో 317 జీవో బాధితుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైతి ఐలయ్యతో పాటు మల్లేశం, మల్లికార్జున్, సునీత, స్వప్న, రజిని, బాలరాజు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు

మెదక్ జిల్లా చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో అక్టోబర్ 2న మహాత్మా గాంధీ మరియు లాల్ బహుదూర్ శాస్త్రి గారి జయంతుల సందర్భంగా వారి విగ్రహానికి





చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు వారు చేసిన సేవలను మరోసారి గుర్తు చేసుకుంటూ వారి మార్గాలలో యువత నడవాలని అనంతసాగర్ గ్రామ సర్పంచ్ వెంకటేశం గారు శ్రీధర్ వెల్లడించారు ఈ సందర్భంగా పలు స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టారు మాకే బాత్ ఏక్ పెడ్ కార్యక్రమాన్ని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ఎల్లప్పుడూ తోడుగా చూస్తామని పాలకమండలి వెల్లడించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేశం గారు శ్రీధర్ ఉపసర్పంచ్ చిక్కుడు స్వామి పంచాయతీ కార్యదర్శి సునంద రాజ్ వార్డు సభ్యులు వెంకటేశం గారి సిద్ధిరాములు వెంకటేశం గారి సిద్ధిరాములు సడక్ పాషా కంబాల నరసమ్మ సత్యనారాయణ మాసాయిపేట్ శ్రీనివాస్ గిరిజ మహిళా మండల్ సభ్యురాలు స్వప్న అంగన్వాడి టీచర్ చంద్రకళ వివిధ పార్టీ కార్యకర్తలు పెద్దలు పాల్గొన్నారు

## మద్యపానం మానేస్తామని యువత ప్రతిజ్ఞ



గాంధీ జయంతి సందర్భంగా పరిగి మండలం రాఘవపూర్ గ్రామంలో యువకులు స్వచ్ఛందంగా మద్యపానం మానేస్తామని మాజీ సర్పంచ్ జగన్,మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈరోజు నుండి ఇకమీదట మేము చనిపోయినంత వరకు మద్యపానం తీసుకోమని దైవసాక్షిగా ప్రతిజ్ఞ చేశారు. ఎవరి ప్రోద్బలం లేకుండా మనసు పూర్తిగా మానేస్తున్నామని వారన్నారు.గ్రామస్తులు మమ్మల్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

# పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారు..?

- ఇప్పుడు జర్నలిస్టుల సమస్యలపై ఎందుకీ గగ్గోలు..?
- ఇళ్ల స్థలాల నుంచి సంక్షేమ నిధుల వరకు..
- అక్రిడిటేషన్ నుంచి ఎంపానల్‌మెంట్ వరకు పాత పాలనపై ప్రశ్నల వర్షం




జర్నలిస్టుల సమస్యలపై ఇప్పుడు గళమెత్తుతున్న నాయకత్వంపై పలు జర్నలిస్టు వర్గాల్లో ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా పదేళ్లపాటు అధికారంలో ఉన్న సమయంలో పరిష్కారం కాని సమస్యలు.. ఇప్పుడు అధికారం మారిన తర్వాతే ఎందుకు ప్రధాన అజెండాగా మారాయనే చర్చ మొదలైంది. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, సంక్షేమం, అక్రిడిటేషన్, ఎంపానల్‌మెంట్, భద్రత వంటి అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్న వారు.. తమ పాలనా కాలంలో ఈ సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలను కూడా ప్రజల ముందు ఉంచాలని పలువురు జర్నలిస్టులు కోరుతున్నారు.ఇళ్ల స్థలాలు.. పదేళ్లలో ఎందుకు పరిష్కారం కాలేదు?జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల అంశం కొత్తది కాదు. ఏళ్లుగా ఈ డిమాండ్ కొనసాగుతూనే ఉంది. అయితే పదేళ్లపాటు అధికారంలో ఉన్న సమయంలో సమస్యకు శాశ్వత పరిష్కారం ఎందుకు చూపలేకపోయారనే ప్రశ్న ఇప్పుడు ప్రధానంగా వినిపిస్తోంది.ప్రస్తుతం ఇళ్ల స్థలాల అంశాన్ని ముందుకు తెచ్చి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ప్రయత్నించడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు కూడా వస్తున్నాయి. సుప్రీంకోర్టు తీర్పులు, ప్రభుత్వ నిబంధనలు, భూముల లభ్యత, న్యాయపరమైన పరిమితులు వంటి అంశాల నేపథ్యంలో ఈ సమస్యకు పరిష్కారం అంత సులభం కాదని తెలిసినప్పటికీ.. జర్నలిస్టులను ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెచ్చగొట్టడం సరైన విధానమేనా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.అదే సమయంలో.. “మీరు పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు ఇవ్వలేదు? ఇప్పటికైనా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించే కార్యాచరణ ఏమిటి?” అనే ప్రశ్నకు స్పష్టమైన సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని జర్నలిస్టు వర్గాలు అంటున్నాయి.రూ.100 కోట్ల సంక్షేమ నిధి.. జర్నలిస్టులకు దక్కింది ఎంత?జర్నలిస్టుల సంక్షేమం కోసం భారీ మొత్తంలో నిధులు కేటాయించామని గత పాలకులు ప్రకటించిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఆ నిధుల్లో వాస్తవంగా ఎంత సమకూరింది? ఎంత ఖర్చయింది? ఎన్ని కుటుంబాలకు ప్రయోజనం కలిగింది? అనే వివరాలను ప్రజల ముందుంచాల్సిన అవసరం ఉందని జర్నలిస్టులు కోరుతున్నారు.ప్రత్యేకంగా కరోనా సమయంలో వేలాది మంది జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని సంఘాలు చెబుతున్న నేపథ్యంలో.. ఆ సమయంలో ప్రభుత్వం, జర్నలిస్టు సంఘాల నాయకత్వం తీసుకున్న చర్యలపై కూడా సమగ్ర వివరాలు వెల్లడించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.నిధుల ప్రకటన ఒకటి.. వాటి అమలు మరోటి అయితే.. జర్నలిస్టుల సంక్షేమం ఎలా సాధ్యమవుతుంది? అనేది ప్రశ్న.

### అక్రిడిటేషన్.. అర్హతలపై ఎందుకీ వివాదం?

జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల మంజూరులో పారదర్శకత, అర్హతలు, నిబంధనల అమలుపై ఎప్పటి నుంచో చర్చ జరుగుతోంది.పదేళ్ల కాలంలో ఎన్ని అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేశారు? ఏ నిబంధనల ఆధారంగా మంజూరు చేశారు? చిన్న, మధ్యతరహా పత్రికలకు ఎంత ప్రాతినిధ్యం కల్పించారు? ఫ్రీలాన్స్ జర్నలిస్టులకు ఎలాంటి అవకాశం ఇచ్చారు? అనే ప్రశ్నలకు గణాంకాలతో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.కొన్ని సందర్భాల్లో ఒక సంఘానికి చెందిన వారికి ప్రాధాన్యత.. మరో సంఘానికి చెందిన వారికి అన్యాయం జరిగిందన్న ఆరోపణలు వినిపించాయి. అయితే ఇలాంటి ఆరోపణలు వాస్తవమా? కాదా? అన్నది సంబంధిత రికార్డులు, నిబంధనల ఆధారంగా స్పష్టమవ్వాలి.అక్రిడిటేషన్ కార్డు ఒక సంఘానికి చెందిన వారికి మాత్రమే దక్కే హక్కు కాదు.. అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు సమానంగా అందాల్సిన గుర్తింపు.

### “సభ్యత్వం” పేరుతో వివక్ష జరిగిందా?

జర్నలిస్టు సంఘాలు, ప్రెస్‌క్లబ్‌ల సభ్యత్వాల విషయంలో కూడా గతంలో వివిధ ఆరోపణలు, వివాదాలు వెలుగులోకి వచ్చినట్లు జర్నలిస్టు వర్గాల్లో చర్చ ఉంది.కొంతమంది రిపోర్టర్లకు సభ్యత్వాలు ఎందుకు దక్కలేదు? అర్హత ఉన్నవారిని సంస్థల నుంచి దూరంగా ఉంచిన సందర్భాలు ఉన్నాయా? రాజకీయ లేదా వ్యక్తిగత అనుబంధాలు సభ్యత్వాలపై ప్రభావం చూపాయా? వంటి ప్రశ్నలకు సంబంధిత సంఘాల నాయకత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని పలువురు అంటున్నారు.అదేవిధంగా ప్రెస్‌క్లబ్‌లు, జర్నలిస్టు సంస్థలకు సంబంధించిన భూములు, ఆస్తులు, ఇతర వ్యవహారాలపై ఎప్పుడైనా ఆరోపణలు వచ్చినట్లయితే.. వాటిపై పారదర్శకమైన విచారణ జరిగిందా? అన్న అంశం కూడా చర్చకు వస్తోంది.

### ప్రెస్ అకాడమీ.. విల్లాలు.. ఫామ్‌హౌస్‌లు.. అసలు నిజమేంటి?

జర్నలిస్టు సంస్థలు, ప్రెస్‌క్లబ్‌లు, ప్రెస్ అకాడమీకి సంబంధించిన కొన్ని వ్యవహారాలపై సామాజిక మాధ్యమాల్లో, జర్నలిస్టు వర్గాల్లో పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరికి వ్యక్తిగత ప్రయోజనాలు కల్పించారనే ఆరోపణలు, సంస్థల పేరుతో ఆస్తులు లేదా ఇతర ప్రయోజనాలు పొందారనే విమర్శలు కూడా ఉన్నాయి.

అయితే ఇవన్నీ ఆరోపణలే అయితే.. వాటికి ఆధారాలేమిటి? నిజమైతే బాధ్యత ఎవరిది? నిజం కాకపోతే ఆ ఆరోపణలు చేస్తున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు? అనే ప్రశ్నలు సహజంగానే తలెత్తుతున్నాయి. దాదాపు 90 శాతం మంది జర్నలిస్టులకు తెలియని అంశాలు ఉన్నాయంటూ మాట్లాడటం కాకుండా.. సంబంధిత పత్రాలు, లెక్కలు, నిర్ణయాలు బహిరంగం చేస్తే అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయి.

### జర్నలిస్టుల భద్రత.. ఇప్పుడు మాత్రమే గుర్తొచ్చిందా?

జర్నలిస్టులపై కేసులు, బెదిరింపులు, రాజకీయ ఒత్తిళ్లు, విధి నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులపై ప్రస్తుతం పలువురు నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అయితే గతంలో అధికారంలో ఉన్న సమయంలో జర్నలిస్టులపై నమోదైన కేసులు, ఎదురైన బెదిరింపులు, విధి నిర్వహణలో వచ్చిన సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు? జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేకంగా ఏ విధానాలు రూపొందించారు? అనే వివరాలను కూడా ప్రజల ముందుంచాలని జర్నలిస్టులు కోరుతున్నారు.జర్నలిస్టుల భద్రత అనేది ప్రభుత్వం మారినప్పుడల్లా గుర్తుకు వచ్చే అంశం కాకుండా.. నిరంతర విధానంగా ఉండాల్సిన అవసరం ఉంది.ఎంపానల్‌మెంట్.. చిన్న పత్రికలకు నిజంగా న్యాయం జరిగిందా?ప్రభుత్వ ప్రకటనల ఎంపానల్‌మెంట్ విషయంలో చిన్న, స్థానిక పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలు కూడా చాలాకాలంగా కొనసాగుతున్నాయి.గత పదేళ్లలో ఎన్ని పత్రికలు ఎంపానల్‌మెంట్‌లోకి వచ్చాయి? చిన్న పత్రికలకు ఎన్ని అవకాశాలు కల్పించారు? స్థానిక పత్రికలకు ఎలాంటి ప్రాధాన్యం ఇచ్చారు? ఎంపానల్‌మెంట్ నిబంధనలు అందరికీ సమానంగా వర్తించాయా? అనే ప్రశ్నలకు అధికారిక గణాంకాలతో సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది.పెద్ద సంస్థలకు మాత్రమే అవకాశాలు దక్కుతూ.. చిన్న పత్రికలు, స్థానిక మీడియా సంస్థలు వెనుకబడితే.. జర్నలిజం రంగంలో సమాన అవకాశాలు ఎలా సాధ్యమవుతాయన్న ప్రశ్న కూడా ముందుకు వస్తోంది.అధికార పార్టీతో అనుబంధమా.. జర్నలిస్టు సంఘాల స్వతంత్రత ఎక్కడ?అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు కొన్ని జర్నలిస్టు సంఘాలపై అప్పుడప్పుడూ వినిపిస్తుంటాయి.జర్నలిస్టు సంఘాల ప్రధాన లక్ష్యం జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, భద్రత కోసం పోరాడటమే తప్ప.. ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా లేదా వ్యతిరేకంగా వ్యవహరించడం కాదనే అభిప్రాయం పలువురిలో ఉంది.ప్రభుత్వం ఏదైనా.. పార్టీ ఏదైనా.. జర్నలిస్టుల సమస్యలపై ఒకే ప్రమాణంతో ప్రశ్నించే ధైర్యం ఉండాలి. అప్పుడే జర్నలిస్టు సంఘాల విశ్వసనీయత నిలబడుతుందని పలువురు జర్నలిస్టులు అభిప్రాయపడుతున్నారు.పాత ప్రశ్నలకు కొత్త సమాధానాలు ఎప్పుడు?జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, సంక్షేమ నిధులు, అక్రిడిటేషన్, ఎంపానల్‌మెంట్, ప్రెస్‌క్లబ్ సభ్యత్వాలు, జర్నలిస్టుల భద్రత.. ఇవన్నీ వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాలకు సంబంధించిన అంశాలు కావు. వేలాది మంది జర్నలిస్టుల జీవనోపాధి, భవిష్యత్తుకు సంబంధించిన సమస్యలు.అందుకే గతంలో ఎవరు అధికారంలో ఉన్నారు? ఇప్పుడు ఎవరు అధికారంలో ఉన్నారు? అనే దానికంటే.. ఎవరు ఏం చేశారు? ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకున్నారు? ఎంత నిధి కేటాయించారు? ఎంత ఖర్చు చేశారు? ఎన్ని సమస్యలు పరిష్కరించారు? అనే విషయాలను రికార్డులతో ప్రజల ముందు ఉంచాల్సిన అవసరం ఉంది.జర్నలిస్టుల నుంచి ఒక్కటే డిమాండ్.. రాజకీయాలు కాదు, పరిష్కారం కావాలిప్రభుత్వాలు మారుతున్నాయి.. రాజకీయ పార్టీలు మారుతున్నాయి.. కానీ జర్నలిస్టుల సమస్యలు మాత్రం ఏళ్ల తరబడి కొనసాగుతూనే ఉన్నాయి.ఇళ్ల స్థలాల విషయంలో స్పష్టమైన విధానం కావాలి. సంక్షేమ నిధులకు పారదర్శకమైన లెక్కలు కావాలి. అక్రిడిటేషన్‌లో అర్హతలకు ప్రాధాన్యం కావాలి. ఎంపానల్‌మెంట్‌లో చిన్న పత్రికలకు సమాన అవకాశాలు కావాలి. జర్నలిస్టుల భద్రతకు శాశ్వత విధానం కావాలి.అధికారంలో ఉన్నప్పుడు మౌనం.. అధికారం కోల్పోయిన తర్వాత ఉద్యమం అనే ధోరణి జర్నలిస్టుల సమస్యలకు పరిష్కారం చూపదు.ఇకనైనా వ్యక్తిగత విమర్శలు, రాజకీయ ఆరోపణలను పక్కనపెట్టి.. గత పదేళ్ల పాలనలో జర్నలిస్టుల కోసం ఏం చేశారో, ప్రస్తుతం ప్రభుత్వం ఏం చేస్తుందో, భవిష్యత్తులో ఏం చేయబోతున్నారో స్పష్టమైన కార్యాచరణతో ప్రజల ముందుకు రావాల్సిన సమయం వచ్చింది.జర్నలిస్టుల సమస్యలు రాజకీయ మైలేజీ కోసం కాదు.. వారి భవిష్యత్తు కోసం పరిష్కారం కావాలి. ప్రశ్నలు ఎన్నైనా ఉండొచ్చు.. కానీ చివరకు సమాధానం ఒక్కటే ఉండాలి --- జర్నలిస్టుల సంక్షేమం కోసం నిజంగా ఏం చేశారు?

## గాంధీ మార్గంలో నడవడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి: మాస్టర్ అహ్మద్ ఖాన్

- సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు...
- మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన క్రీడాకారులు..





షాద్ నగర్: గాంధీ జయంతి సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలోని సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద ‘న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ’ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ నాయకత్వంలో కుంగ్ ఫు విద్యార్థులు క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.
?ఈ సందర్భంగా అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ... సత్యం. అహింసలనే పరమ ఆయుధాలుగా మలుచుకుని ప్రపంచ చరిత్రలోనే చెరగని ముద్ర వేసిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. స్వాతంత్ర్య పోరాటంలో ఆయన చూపిన శాంతియుత మార్గం నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో శాంతియుత వాతావరణంలో జీవించడమే మనం ఆ మహనీయునికి ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థులు. వారి తల్లిదండ్రులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## కాసాల ఘనంగా 157వ జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

- గాంధీజీ సిద్ధాంతాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం గ్లోబల్ ట్రస్ట్ గాంధీ సమ్మిదాన్ ఉమ్మడి
- మెదక్ జిల్లా అధ్యక్షులు బైసాని వెంకటేశం గుప్తా



హత్నూర మండలం కాసాల గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బైసాని వెంకటేశం గుప్తా ముఖ్య అతిథిగా హాజరై, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా అధ్యక్షులు బైసాని వెంకటేశం గుప్తా మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ 157వ జయంతిని పురస్కరించుకుని పట్టణ ప్రజలందరికీ. సత్యం, అహింస, శాంతి అనే ఆయుధాలతో భారత స్వాతంత్ర్య సంగ్రామంలో దేశ ప్రజలను ఏకతాటిపైకి తెచ్చిన గాంధీజీ పోరాట పటిమ ప్రతి ఒక్కరికీ నిరంతరం స్ఫూర్తిదాయకమని అన్నారు.
అలాగే గాంధీజీ సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని, శాంతియుత మార్గంలో గాంధీజీ కలలు కన్న సమసమాజ స్థాపన చేయాలన్నారు స్వచ్ఛమైన సమాజ నిర్మాణం కోసం ‘పట్టణ ప్రగతి’, ‘పల్లె ప్రగతి’ వంటి విప్లవాత్మక కార్యక్రమాలను చేపట్టాలంటూ గుర్తుచేశారు
అనంతరం , ప్రజలందరికీ గాంధీ జయంతి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ వేడుకల్లో భారతీయ కిసాన్ హత్నూర మండల ప్రధాన కార్యదర్శి వీ మల్లారెడ్డి కొలకూరి జైపాల్ రెడ్డి సిహెచ్ గంగారం ఈ కార్యక్రమంలో ఆందోళ రాములు ఆందోల్ లక్ష్మణ్ అందోల్ రామకృష్ణయ్య అందోల్ పాండు అందోల్ చంద్రయ్య అందోల్ ఆశయ బడెంపేట ప్రభు చెరువు ముందటి ఆశయ అలీ ఆంజనేయులు షేక్ అలీ దావీదు భాస్కర్ గోపాల్ నవీన్ అచ్చిని అశోక్ పాతూరి రమేష్ ఆటో యూనియన్ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు .

## తపస్ ఆధ్వర్యంలో లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి



తపస్ చేగుంట మండల శాఖ ఆధ్వర్యంలో లాల్ బహుదూర్ శాస్త్రి జయంతిని పి.ఎం.శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్సు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ సందర్భంగా తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యోద్యమం లో ప్రముఖ పాత్ర వహించాడు అని, మొదట రైల్వే మంత్రిగా, హోంమంత్రిగా, భారతదేశానికి రెండవ ప్రధానమంత్రిగా పనిచేసే భారతదేశానికి సేవలందించారని, అతను 1965 ఇండో-పాకిస్థాన్ యుద్ధ కాలంలో దేశాన్ని నడిపించిన గొప్ప వ్యక్తి అని, అతని నినాదం “జై జవాన్ జై కిసాన్”, యుద్ధ సమయంలో బాగా ప్రాచుర్యంలోనికి తెచ్చి, ప్రజల హృదయాలలో గుర్తుండిపోయిన వ్యక్తి అని, దేశాన్ని రక్షించడానికి జవాన్ ఎంత ముఖ్యమో, భారతదేశానికి అన్నం పెట్టడానికి రైతు అంత ముఖ్యమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్, తంగేళ్లపల్లి కృష్ణమూర్తి, తపస్ జిల్లా నాయకులు పూల బోయిన దేవానంద్,సుమతి, పట్లూరి యాదగిరి, రమేశ్ పి ఆర్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు చల్లా రామకృష్ణ, బాలు, సి అర్ పి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా పరిగి లో స్వచ్ఛభారత్





### జిల్లా ఎండోమెంట్ ధార్మిక సెల్ జాయింట్ కన్వీనర్ జాకా సురేష్ బాబు

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవా ప్రస్థానంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా బీజేపీ వికారాబాద్ జిల్లా ఎండోమెంట్ ధార్మిక సెల్ ఆధ్వర్యంలో పరిగిలోని శ్రీ పోచమ్మ దేవాలయంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంలో ఆలయ పరిసరాలను శుభ్రపరిచి,పరిశుభ్రత -- ప్రజాసేవ ధార్మిక క్షేత్రాల పరిరక్షణ పట్ల అవగాహన కల్పించడం జరిగింది.ఈకార్యక్రమంలో బీజేపీ వికారాబాద్ జిల్లా ఎండోమెంట్ ధార్మిక సెల్ జాయింట్ కన్వీనర్ జాక సురేష్ బాబు, ఎండోమెంట్ ధార్మిక సెల్ కో-కన్వీనర్ నరేంద్రనాథ్, ఎండోమెంట్ సభ్యులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలు భావితరాలకు మార్గదర్శకం

### మున్సిపల్ వైస్ చైర్మన్ హనుమంతు కమల్



మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా పరిగి పట్టణ కేంద్రంలోని గాంధీ చౌక్‌లో మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించిన మున్సిపల్ వైస్ చైర్మన్ హనుమంతు కమల్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సత్యం, అహింస, శాంతి, సహనం అనే విలువలను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి మహాత్మ గాంధీ మహనీయుడని అన్నారు. స్వాతంత్ర్య సమరంలో గాంధీజీ చూపిన అహింసా మార్గం, ప్రజలను ఏకం చేసిన నాయకత్వం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు.గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన, సమానత్వం కలిగిన, సామాజిక న్యాయంతో కూడిన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.గాంధీజీ ఆలోచనలు, ఆదర్శాలు నేటి సమాజానికి మాత్రమే కాకుండా భావితరాలకు కూడా మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు.

## ఔత్సాహిక క్రీడాకారులను ప్రోత్సహిస్తాం పద్మారావు గౌడ్

సికింద్రాబాద్ బన్సీలాల్ పేట్ లోని అరుణ్ జ్యోతి కాలనీకి చెందిన టైక్వాన్ డో క్రీడాకారుడు అబ్దుల్ ఫహద్ జాతీయ స్థాయిలో రాణించి రజిత పతకాన్ని సాధించిన సందర్భంగా శుక్రవారం సికింద్రాబాద్ లోని మోండా మార్కెట్ లోని నివాసంలో శాసనసభ్యులు తీగుల్ల పద్మారావు గౌడ్ ను కలిశాడు. అబ్దుల్ ఫహద్ ను పద్మారావు గౌడ్ అభినందించి భవిష్యత్తులో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. ఔత్సాహిక క్రీడా కారులను ప్రోత్సహిస్తామని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.



ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
శనివారం అక్టోబర్ 03, 2026
www.trinetnews.com

# కల్యాణలక్ష్మి పథకంతో పేద కుటుంబాలకు అండ: లక్ష్మణ్ బాబు

**• మల్లంపల్లిలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం.. 200 మంది మహిళలకు చీరల పంపిణీ**

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేద కుటుంబాల్లోని ఆడపిల్లల వివాహాలకు ఆర్థికంగా అండగా నిలిచాయని బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. శుక్రవారం మల్లంపల్లి మండల కేంద్రంలో ఆయన ఆధ్వర్యంలో కేసీఆర్‌కు కృతజ్ఞత కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సమయంలో మల్లంపల్లి మండలం భాగ్య తండాలో జరిగిన అగ్నిప్రమాదంలో పేద గిరిజన కుటుంబం సర్వం కోల్పోయిన ఘటనను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లగా, అప్పట్లో ఆయన స్వయంగా రూ.50 వేల ఆర్థిక సాయం అందించి, ఆ కుటుంబంలోని ఆడబిడ్డ వివాహాన్ని జరిపించారని తెలిపారు.

ఆ ఘటన నుంచి స్ఫూర్తి పొంది పేదింటి ఆడపిల్లల వివాహాలు తల్లిదండ్రులకు భారంగా మారకూడదనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కల్యాణలక్ష్మి పథకాన్ని ప్రారంభించారని లక్ష్మణ్ బాబు పేర్కొన్నారు. అలాగే గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి స్వయం పాలనకు అవకాశం కల్పించారని తెలిపారు.



కార్యక్రమంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, భూపాలపల్లి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు నాయక్, ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత, ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి పాల్గొని మాట్లాడారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం 200 మంది పేద మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులు, స్థానిక ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జర్నలిస్టుల డిమాండ్ల దినోత్సవం సందర్భంగా నిరసన

**• ఆర్డీవో కార్యాలయం నుంచి గాంధీ పార్క్ వరకు ర్యాలీ.. కలెక్టర్‌కు వినతిపత్రం**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఀఖఔజీ–×జీఖ) ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 2న దేశవ్యాప్త 'జర్నలిస్టుల డిమాండ్ల దినోత్సవం' సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

జిల్లా అధ్యక్షుడు ఎం.డి. షఫీ అహ్మద్, ప్రధాన కార్యదర్శి చిదురాల వాసుదేవ, యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం నుంచి గాంధీ పార్క్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపి వినతిపత్రం సమర్పించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కు కూడా వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లోనూ యూనియన్ సభ్యులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రధాన డిమాండ్లు

నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, మీడియా సిబ్బంది రక్షణకు ప్రత్యేక జాతీయ చట్టం తీసుకురావాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. రద్దయిన వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాల స్థానంలో చట్టబద్ధమైన హక్కులను పునరుద్ధరించాలని, నూతన వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు.



రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లు లేదా ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ఉద్యోగుల తరహాలో హెల్త్ కార్డులు అందించి క్యాష్‌లెస్ వైద్య చికిత్స సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా రంగాల్లో చోటుచేసుకుంటున్న మార్పులను పరిగణనలోకి తీసుకుని నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని యూనియన్ ప్రతినిధులు పేర్కొన్నారు. అలాగే జర్నలిస్టులు విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న భద్రతా సమస్యలకు పరిష్కారంగా ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు.



### భారీగా పాల్గొన్న జర్నలిస్టులు

కార్యక్రమంలో ఀఖఔజీ–×జీఖ జిల్లా అధ్యక్షుడు ఎం.డి. షఫీ అహ్మద్, ప్రధాన కార్యదర్శి చిదురాల వాసుదేవతో పాటు సీనియర్ జర్నలిస్టులు కోటేశ్వరరావు, గుర్రం శ్రీధర్, జాలిగాం శ్రీనివాస్, దూడబోయిన రాకేష్, ఎనగందుల శంకర్, చుంచు రమేష్, ఆలుగొండ రమేష్, మురళి, శివ, సతీష్, బిక్కునూరి సుమన్, బత్తిని వెంకటేశ్వర్లు, గోల్కొండ రాజు, ఎం.డి. రఫీక్, నాగరాజు, రమేష్, నూతి ప్రణయ్, బాలు,హబీబ్ ఖాన్, హరీష్ గౌడ్, పొన్నాల స్వామి, నాగపురి హరినాథ్, కనకం సంజీవ్, ఆవుల ఎంకన్న, సతీష్ గౌడ్, బక్కి నవీన్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా తెలంగాణ న్యూస్ కార్యాలయం ప్రారంభం

**• అంబర్‌పేట ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం**

ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పత్రికా, ఎలక్ట్రానిక్, యూట్యూబ్ న్యూస్ ఛానళ్ల పాత్ర కీలకమని అంబర్‌పేట ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ అన్నారు. అంబర్‌పేట అలీ కేఫ్ చౌరస్తా, దుర్గానగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రజా తెలంగాణ న్యూస్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వ యంత్రాంగానికి మధ్య మీడియా వారధిగా పనిచేస్తుందని అన్నారు. ప్రజా సమస్యలు, సామాజిక అంశాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వాస్తవాలను పరిశీలించి ప్రజలకు



చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం పత్రికా మీడియాతో పాటు ఎలక్ట్రానిక్ మీడియా, యూట్యూబ్ న్యూస్ ఛానళ్లు ప్రజలకు సమాచారాన్ని వేగంగా అందిస్తున్నాయని తెలిపారు. అయితే వార్తలను ప్రసారం చేసే సమయంలో వాస్తవ నిర్ధారణకు ప్రాధాన్యతనిస్తూ, బాధ్యతాయుతమైన జర్నలిజాన్ని పాటించాలని సూచించారు. ప్రజా తెలంగాణ న్యూస్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ ఎం.డి. సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ, సమాజానికి ఉపయోగపడే సమాచారాన్ని అందించడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల గొంతుకగా నిలుస్తూ, వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకువెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పద్మావతి డి.పి. రెడ్డి, దుర్గా ప్రసాద్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అప్రోజ్ పటేల్, అజార్, సీపీఎం గోల్నాక ఇన్‌చార్జ్ రాయిస్, యూసుఫ్ బాబా, సుల్తాన్, యాదగిరి, బి.వి. రమణ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాలు భావితరాలకు మార్గదర్శకం

**గ్రామ సర్పంచ్ ఎస్.యాదవ రెడ్డి**



గాంధీ చూపిన మార్గం అనుసరించిన విధానాలు అందరికీ ఆదర్శనీయమని పూడూరు మండలం అంగడి చిట్టెంపల్లి గ్రామ సర్పంచ్ ఎస్.యాదవ రెడ్డి అన్నారు.మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా అంగడి చిట్టెంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించినారు.అనంతరం గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సత్యం, అహింస, శాంతి, సహనం అనే విలువలను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి మహాత్మ గాంధీ అన్నారు.గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన, సమానత్వం కలిగిన, సామాజిక న్యాయంతో కూడిన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## గుడిలో గ్రామసభ నిర్వహించిన సెక్రెటరీ





పరిగి మండలం మిట్ట కోడూరు గ్రామంలో గ్రామసభ నిర్వహణ వివాదాస్పదంగా మారింది.మిట్ట కోడూరు గ్రామానికి సంబంధించిన ఏడు మంది వార్డు సభ్యులు కార్యాలయం ముందు నిరసన తెలిపారు.వార్డు సభ్యులు గ్రామస్తులు మాట్లాడుతూ... గ్రామపంచాయతీ కార్యాలయానికి తాళం వేసి పంచాయతీ సెక్రెటరీ గుడిలో గ్రామసభ నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు.గ్రామసభ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేయాలని అలాకాకుండా గ్రామ సెక్రెటరీ ఏకపక్షంగా ముగ్గురు వార్డు మెంబర్లు, కొంతమంది గ్రామస్తులతో కలిసి గుడిలో నిర్వహించడం ఏమిటని వారన్నారు.గ్రామ ఎజెండా ప్రకారం గ్రామపంచాయతీ కార్యాలయంలో చర్చించవలసిన వీధి దీపాలు, పారిశుద్ధ్యం, నీటి సమస్య ,ఇందిరమ్మ ఇండ్లు లాంటి గ్రామ సమస్యలు చర్చించుట గురించి వదిలేసి గుడి దగ్గర గ్రామ సభ పెట్టడం ఏమిటని వారన్నారు.వెంబడే అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వార్డు మెంబర్లు ,గ్రామస్తులు కోరారు.

## డెక్కన్ పేపర్ మిల్ డస్ట్ తో కళ్ళకు ముప్పు, కళ్ళు పోయే ప్రమాదం

**గ్రామ ప్రజల ఆవేదన, పట్టించుకోని అధికారులు**





చేగుంట మండల్ పొలంపల్లి డెక్కన్ పేపర్ మిల్ నుండి వస్తున్న నల్లటి బూడిద,డస్ట్ కారణంగా పొలంపల్లి గ్రామ ప్రజల కళ్ళకు తీవ్ర ముప్పు ఏర్పడింది, రోడ్లు, ఇళ్లపైపేరుకుపోతున్న ఈ డస్ట్ గాలిలో కలిసి కళ్ళలోపడుతుందని గ్రామస్తుల ఆవేదనకళ్లల్లోమంటలు, దురద, నీరుకారడం పెద్దలకు చిన్నలకు కంటిలోపడడంతో వృద్ధులు, మహిళలు బయటకు రాలేని పరిస్థితి,నిర్లక్ష్యం చేస్తే కంటి చూపు దెబ్బతినే ప్రమాదం ఉందనిడాక్టర్లు హెచ్చరించారు,

**గ్రామ ప్రజల డిమాండ్,**

వెంటనే కాలుష్య నియంత్రణ మండలి (పిసిబి) అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించాలి. మిల్ యాజమాన్యం డస్ట్ ఫిల్టర్లు ఏర్పాటు చేయాలని, బాధితులకు వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. నష్టపోయిన బాధ్యతలకు నష్ట పరిహారం చెల్లించాలి, లేదంటే గ్రామ పంచాయతీ పాలకవర్గంతో డెక్కన్ పేపర్ మిల్ ను ముట్టడిస్తాం డెక్కన్ పేపర్ మిల్ ను ఇక్కడి నుండి తొలగించాలని వారి డిమాండ్ చేశారు,

## నల్లా నరసింహులు త్యాగాలు మరువలేనివి సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్

నల్లా నరసింహులు త్యాగాలు మరువలేనివని సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎస్సి ఎస్టి బిసి మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ తెలిపారు. శుక్రవారం సికింద్రాబాద్ పద్మశాలి సంఘం కార్యాలయంలో నల్లా నరసింహులు శతజయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరై ఆయనా చిత్రపటానికి ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ..నల్లా నరసింహులు సాధారణ పద్మశాలి కుటుంబం నుంచి వచ్చి తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన యోధుడిగా గుర్తింపు పొందారని, ఆయనను ప్రజలు విప్లవ సింహం, తెలంగాణ టైగర్ వంటి పేర్లతో స్మరించుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మ నరేందర్, తిరందాస్ యాదగిరి, మంద ఈశ్వర్, దాస రాజేశ్వర్, ఒగ్గు శ్రీధర్, వైట్ల వెంకటాద్రి, చింతకింది మల్లేష్, చిదురాల శ్రీనివాస్, కర్నాటి వెంకటేష్, చింతకింది సాయికిరణ్, జపేట రాజు, తౌటం సతీష్, దిండి గల శ్రీకాంత్, తిరుమల రవి, కర్నాటి ఆనంద్, తిరుమల సంతోష్, ఆనందాస్ కరుణాకర్, కందగట్ల రోహిత్ తదితరులు పాల్గొన్నారు.





# ఏళ్ల నాటి విద్యుత్ సమస్యకు పరిష్కారం

**క్రాస్‌రోడ్ పరిధిలో నూతన డీటీఆర్ ఏర్పాటు**



ఏటూరునాగారం మండల కేంద్రంలోని 15వ వార్డు క్రాస్‌రోడ్ పరిధిలో ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న విద్యుత్ సరఫరా సమస్యకు పరిష్కారం లభించింది. మంత్రి సీతక్క ఆదేశాలతో, డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

15వ వార్డు సభ్యుడు నాగవత్ కిరణ్ స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో 100 హెచ్‌పీ ట్రాన్స్‌ఫార్మర్, 8 విద్యుత్ స్తంభాలతో నూతన డీటీఆర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నూతన డీటీఆర్ ఏర్పాటుతో క్రాస్‌రోడ్ పరిధిలో విద్యుత్ సరఫరా సమస్యలు తగ్గి ప్రజలకు మెరుగైన విద్యుత్ సౌకర్యం అందుతుందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.



ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన 15వ వార్డు సభ్యుడు నాగవత్ కిరణ్‌ను కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు అభినందించారు. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్న కిరణ్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ గెలుపే లక్ష్యం..!

**పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి**





మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం వికారాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు యు.రమేష్ కుమార్ ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణ కేంద్రంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, భారతీయ జనతా యువ మోర్చా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గణేష్ కుండే హాజరయ్యారు.వారితో కలిసి బీజేపీ పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మారుతి కిరణ్ బూనేటి మాట్లాడుతూ... మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలి అని అన్నరూ. ముఖ్యంగా వికారాబాద్ జిల్లా నుంచి భారీ ఎత్తున పట్టభద్రుల ఓటు బ్యాంకును నమోదు చేయించాలి.ప్రతి అర్హుడైన పట్టభద్రుడిని కలిసి ఓటరుగా నమోదు చేయించే బాధ్యతను మనమంతా తీసుకోవాలి అని తెలిపారు. క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేసి వికారాబాద్ జిల్లా నుంచి భారీ సంఖ్యలో పట్టభద్రుల ఓట్లను నమోదు చేయించి ఎమ్మెల్సీ గెలుపు కోసం కృషి చేయాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

త్రినేత్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
బిజినెస్
తెలుగు దిన పత్రిక
శనివారం అక్టోబర్ 03, 2026
www.trinetnews.com

# 33 ఏళ్ల సేవకు వీడ్కోలు.. వాలే నందయ్య పదవీ విరమణ



కాకతీయ యూనివర్సిటీలో 33 సంవత్సరాల పాటు వివిధ హోదాల్లో సేవలందించిన శ్రీ వాలే నందయ్య బుధవారం పదవీ విరమణ చేశారు.సెప్టెంబర్ 30న కాకతీయ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ హాల్లో నిర్వహించిన పదవీ విరమణ కార్యక్రమానికి యూనివర్సిటీ రిజిస్ట్రార్ శ్రీ రామచంద్ర అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ కె. ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు.శ్రీ వాలే నందయ్య కాకతీయ యూనివర్సిటీలో తొలుత జువాలజీ విభాగంలో స్టోర్ కీపర్గా ఉద్యోగంలో చేరి, అనంతరం మైక్రోబయాలజీ విభాగంలో ల్యాబ్ అసిస్టెంట్గా సేవలందించారు.సుదీర్ఘకాలం యూనివర్సిటీకి సేవలందించిన అనంతరం ఆయన పదవీ విరమణ పొందారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ కె. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. వాలే నందయ్య పదవీ విరమణ పొందడం బాధాకరంగా ఉన్నప్పటికీ ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ అనివార్యమన్నారు. ఆయన కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో శేష జీవితం గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ అనంతరం కూడా యూనివర్సిటీకి ఆయన సలహాలు, సూచనలు అవసరమని తెలిపారు.వాలే నందయ్య మిత్రుడు, శ్రేయోభిలాషి, హనుమకొండ జిల్లా జంగమ సమాజం వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ బాబు ఆయనను పదవీ విరమణ సన్మాన పత్రంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాలే నందయ్య శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో డాక్టర్ సంజీవ్ కుమార్, మఠం రాజేష్, ఉమేష్, ఉమా, గిరిజ, సూర్యతో పాటు వాలే నందయ్య కుటుంబ సభ్యులు, కాకతీయ యూనివర్సిటీ సహచర ఉద్యోగులు పాల్గొని ఆయనకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

# సేవా సంకల్ప్ అభియాన్‌లో స్వచ్ఛ హాస్పిటల్

- సేవా సంకల్ప్ అభియాన్‌లో స్వచ్ఛ హాస్పిటల్
- ఎల్కతుర్తి పీహెచ్‌సీలో శుభ్రత కార్యక్రమం:శ్రీకాంత్ యాదవ్



సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో శుక్రవారం "స్వచ్ఛ హాస్పిటల్" కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పీహెచ్‌సీ పరిసరాలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాల్లో పరిశుభ్రమైన వాతావరణం ఉండటం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ముఖ్యమన్నారు.ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను పాటిస్తూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లెపాటి మధుకర్, కుడితాడు చిరంజీవి, మండల ప్రధాన కార్యదర్శులు అల్లి కుమార్, చిదురాల వెంకటేష్, కంచర్ల శంకరయ్య, ముషీకే వెంకటేష్, జనగాని కిష్టయ్య, ఆడెపు శ్రీ వర్ధన్, రగోతం రెడ్డి, నాంపల్లి మమత అశోక్, కోడం రమేష్, గణేష్ శ్రీనివాస్, ఠాకూర్ శ్యామ్ సింగ్, కొమ్మ నిరంజన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కనుకుంట్ల రమాచారి, చీరాల రంజిత్ కుమార్, కొమ్మిడి లచ్చిరెడ్డి, హింగే దేవరావు, బిట్ల లింగయ్య, గూడెల్లి శ్రీనివాస్, పెరుగు మధు, పోలు బిక్షపతి, గొర్రె ప్రవీణ్, చిన్న మాధవ్ రావు, పంద్రాల రాజయ్య, తాడూరి నరేంద్ర చారి, గన్నబోయిన నాగరాజు, పోలు శివసేన తదితరులు పాల్గొన్నారు.

# దేవత్‌పల్లిలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

- గాంధీజీ ఆశయాలే ఆదర్శం ముదిగొండ ఏసు



దేవత్‌పల్లి గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను గ్రామ పంచాయతీ సర్పంచ్ ముదిగొండ ఏసు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ దేశానికి అందించిన సేవలను స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ ముదిగొండ ఏసు మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన సత్యం అహింస శాంతి సోదరభావం మార్గాలు నేటి సమాజానికి ఎంతో ఆదర్శప్రాయమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి గ్రామంలో ఐక్యత పరిశుభ్రత సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలని సూచించారు.గ్రామ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములై పరస్పర సహకారంతో ముందుకు సాగాలని కోరారు.కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జక్కుల సత్యనారాయణ గ్రామ కార్యదర్శి పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు వివిధ వార్డుల సభ్యులు అంగన్వాడీ కార్యకర్తలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.అదేవిధంగా గ్రామానికి చెందిన మహిళలు యువకులు వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు గాంధీ జయంతి సందర్భంగా గ్రామంలో పరిశుభ్రత పచ్చదనం ప్రజల మధ్య సోదరభావం సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించారు మహాత్మా గాంధీ కలలు కన్న స్వచ్ఛమైన శాంతియుతమైన సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఏసు అన్నాడు మహాత్మా గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు

# గాంధీ జయంతి సందర్భంగా వెల్దండలో ప్రత్యేక గ్రామ సభ



మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వెల్దండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక గ్రామ సభను ఘనంగా నిర్వహించారు.

ఈ గ్రామ సభకు గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధికి, పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. గ్రామంలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణ, మంచినీటి సరఫరా తదితర అంశాలపై సభలో చర్చించారు.అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్ ముదిరాజు, మండల పశువైద్యాధికారిణి వనజ, పంచాయతీ కార్యదర్శి ఎ.గిరి గౌడ్ ,వార్డు సభ్యులు పాలాది మల్లీశ్వరి రంగనాథం, పసునోజు వాణి పురుషోత్తం, గోసుల కొండల్, గుద్దటి కిష్టల్, ముదికొండ కవిత రమేష్, మారేపల్లి మంజుల శ్రీను,జంగిలి సునీత,ఆనంద్,పిల్లిదేవేందర్,బాదేపల్లి రమేష్, రేవల్లి మానస రాజు ,ఎస్ శేఖర్,రవీందర్ రెడ్డి, ఎండి రషీద్, భారత్ గౌడ్,కొయ్యల పుల్లయ్య, తిరుపతి రెడ్డి, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నామానాయక్ తండలో వికసిత్ భారత్ గ్రామసభ



నామానాయక్ తండ గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ వద్యా రాజేందర్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్--వీబీజీ రామ్‌జీ బడ్జెట్ ప్రణాళికలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. గ్రామ అభివృద్ధి ప్రజల అవసరాలు మౌలిక వసతుల కల్పన చేపట్టాల్సిన అభివృద్ధి పనులు భవిష్యత్ ప్రణాళికలపై గ్రామసభలో విస్తృతంగా చర్చించారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన పనులను గుర్తించి వాటికి ప్రాధాన్యత క్రమంలో ప్రణాళిక రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు.గ్రామస్థుల నుంచి వచ్చిన సూచనలు అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి ప్రణాళికను రూపొందించాల్సిన అవసరంపై చర్చించారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని ప్రతి ఒక్కరి సూచనలు సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ సమస్యలు ప్రజల అవసరాలు అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై గ్రామస్థులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని గ్రామ సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలని సమావేశంలో సూచించారు.

ఈ గ్రామసభలో వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి అంగన్వాడీ టీచర్లు గ్రామ పెద్దలు మహిళలు యువకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.గ్రామ అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు అధికారులు గ్రామ ప్రజలు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు

# ఘనంగా గాంధి జయంతి వేడుకల్

ఆమనగల్లు మున్సిపాలిటీలో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలను స్మరించుకుంటూ జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన . కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి. మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మ. మాట్లాడుతూ.. గాంధీజీ చూపిన సత్యం, అహింస, స్వచ్ఛత, గ్రామ స్వరాజ్యం వంటి మహోన్నత ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. గాంధీజీ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో.. మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు,

# కాక్రోచ్ జనతా పార్టీ ప్రచారం కోసం సొంత డబ్బా భజనలు వదిలి. ప్రజల కోసం పనిచేయండి.

**బొద్దింకల ద్వారా తయారవుతున్న చిప్స్ అమ్మకాలను అరికట్టేలా చూడండి. తద్వారాఅమాయక ప్రజల ఆరోగ్యాలు కాపాడండి.**

ప్రచారం కోసం వెంపర్లాడుతున్న సీజేపీ కాక్రోచ్ జనతా పార్టీ తమ ప్రచారం కోసం చేసుకునే సొంత పనులు ప్రక్కకు పెట్టి, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు తీసుకుంటే బాగుంటుందని బడుగు బలహీన వర్గాల ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. అనేక వ్యాధులతో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి వైద్యం చేయించుకోలేక కోట్లాదిమంది ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకువెళ్లి, డాక్టర్లు రిఫర్ చేసే టెస్టులు చేయించుకునే ఆర్థిక స్తోమత లేక, ఏం చేయాలో పాలు పోక అధిక వడ్డీలకు అప్పులు చేసి అధిక రేట్లతో ఉన్న ఎమ్మార్పీ మందులు కొనివైద్యం చేయించుకుంటున్నారు. జీవనాధారమైన మందులు ఎమ్మార్పీ పేరుతో అధిక రేట్లకు అమ్ముతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేయడాన్ని అత్యున్నత న్యాయస్థానం కూడా ప్రశ్నించి ప్రభుత్వానికి సూచనలు చేయడం కూడా జరిగింది.

కోట్లాదిమంది ప్రజలకు ఉపయోగపడే జీవనాధారమైన మందుల విషయంలో కాక్రోచ్.జనతా పార్టీ ఉద్యమాలు చేసి ఎమ్మార్పీ పేరుతో అత్యధిక రేట్లకు విక్రయిస్తున్న మెడికల్స్ తయారీ కంపెనీలపై చర్యలు తీసుకునే విధంగా ఉద్యమించి ప్రజలకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

అలాగే తమ ఆర్థిక ప్రయోజనాల కోసం బొద్దింకల శరీరాలతో అనేక రకాల చిప్స్ లు తయారుచేసి ప్రజలకు అంటగట్టి కొత్త కొత్త వ్యాధులు రావడానికి కారణమవుతున్న బొద్దింకల (చిప్స్) వ్యాపారులపై చర్యలు తీసుకునే విధంగా బొద్దింకల జనతా పార్టీ ఉద్యమాలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# జై జవాన్ జై కిసాన్ సృష్టికర్త మాజీ ప్రధాని స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి మహాత్మ గాంధీ లజయంతి సందర్భంగా ఆ మహనీయు లకు ఉభయ తెలుగు రాష్ట్ర ప్రజలం దరం ఘన నివాళులు సమర్పిద్దాం.

మన దేశం కోసం తమ సర్వస్వం త్యాగం చేసిన భారతీయ వీర జవాన్లకు, దేశం కరువుతో ఇబ్బందులు పడుతున్న సమయంలో కోట్లాదిమంది భారతీయులకు తమ కష్టంతో ఆకలి తీర్చిన రైతన్నలకు గుర్తింపుగా జై జవాన్ జై కిసాన్ నినాదంతో ఇరువురి రుణం మనం తీర్చుకోవాలని ఎలుగెత్తి చాటిన భారత మాజీ ప్రధాని స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి గారికి తెలుగు ప్రజలందరి తరపున ఘన నివాళులు సమర్పిస్తున్నట్లు గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల రవికుమార్ తెలిపారు.




పంచాయతి వార్డు మెంబర్ సైతం తన వాహనంగా కారు మెయింటైన్ చేస్తున్న మనదేశంలో, భారత ప్రధాన మంత్రిగా పదవి బాధ్యతలు నిర్వహించిన లాల్ బహదూర్ శాస్త్రికి సొంత కారు లేకపోవడం మాజీ ప్రధాని శాస్త్రి గారి నిజాయతీకి నిదర్శనంగా నిలుస్తోంది. కేవలం దేశ సౌభాగ్యం కోసం నిరంతరం కృషిచేసిన త్యాగధనులు మాజీ ప్రధాని స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి గారికి ఘనంగా శ్రద్ధాంజలి ఘటిస్తూ ఆ మహనీయుని బాటలో నేటి యువతరం నడవాలని ప్రజలుకోరుతున్నారు.

అలాగే జాతిపిత మహాత్మా గాంధీ జన్మదినం సందర్భంగా గాంధీజీగారికి శ్రద్ధాంజలి ఘటి స్తున్నట్లు రవికుమార్ తెలిపారు.

# ఇందిరానగర్‌లో గ్రామ సభ: ఆరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం ఇందిరానగర్ గ్రామంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్, అగ్రికల్చర్ ఏ.డీ ఆదిరెడ్డి, అగ్రికల్చర్ ఏఈఓ పూర్ణచందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏ.డీ ఆదిరెడ్డి మాట్లాడుతూ రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలను ప్రోత్సహించడం ద్వారా అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవచ్చని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులు అందించే సూచనలు, సలహాలను పాటిస్తూ పంటల ఎంపిక, సాగు విధానాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంబాల రాజు, ఉపసర్పంచ్ కోరే లావణ్య, వార్డు సభ్యులు కడారి సుధాకర్, నక్క రాకేష్, కడారి విమేజా, పంచాయతీ కార్యదర్శి గబ్బేటి స్వామి, అంగన్వాడీ టీచర్ ఏడ్ల రజిత, మహిళా సంఘం సీఏ తాడూరి సుమలత, రేషన్ డీలర్ కడారి రాజారాం, ఆశా వర్కర్లు కడారి మాధవి, రాజేశ్వరి, శ్యామల, సాత్తూరి ఐలయ్య, గొర్రె శ్రీనివాస్, తిరుపతి, సాయికుమార్, బొంకూరి ప్రవీణ్, సిబ్బంది కృష్ణాకర్, దశరథం తదితరులు పాల్గొన్నారు.

# చల్లవనికుంటలో ఘనంగా గాంధీజీ జయంతి



చల్లవనికుంట గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్ చందునాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ చందు నాయక్ మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ దేశానికి అందించిన సేవలు సత్యం అహింస శాంతి స్వచ్ఛత వంటి మహోన్నత ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.గాంధీజీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు మహిళలు యువకులు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీజీకి ఘనంగా నివాళులర్పించారు.

# బిలోలిలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



లోకేశ్వరం మండలంలోని బిలోలి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి సర్పంచ్ టీ. నివేదిత రాజశేఖర్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన అహింస, సత్యాగ్రహ మార్గాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి. ప్రత్యూష, ఉపసర్పంచ్ కడారి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు...

# పెద్ద సినిమాల పోటీలోనూ మా సినిమా అద్భుతాలు సృష్టిస్తుందనే నమ్మకం ఉంది: 'బా బా బ్లాక్ షీప్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నిర్మాత వేణు దోనేపూడి

అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించేలా డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రూపొందుతోన్న న్యూ ఏజ్ క్రైమ్ కామెడీ 'బా బా బ్లాక్ షీప్'. దోనేపూడి చక్రపాణి సమర్పణలో చిత్రాలయం స్టూడియోపై వేణు దోనేపూడి నిర్మిస్తున్న ఈ మూవీకి గుణి మంచికంటి దర్శకత్వం వహిస్తున్నారు. అక్టోబర్ 9న సినిమా రిలీజ్ అవుతుంది. టిను ఆనంద్, ఉపేంద్ర లిమాయె, జార్జ్ మరియన్, అక్షయ్ లగుసాని , విష్ణు ఓయ్, కార్తికేయ, విస్మయ శ్రీ, మాల్వీ మల్హోత్రా, కశ్యప్, శుభలేఖ సుధాకర్, రాజారవీంద్ర తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ సందర్భంగా..

ప్రముఖ నటుడు ఉపేంద్ర లిమాయె మాట్లాడుతూ.. "ముందుగా నా ప్రాణస్నేహితుడు సందీప్ రెడ్డి వంగాకు నా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. నన్ను నా సొంత వాయిస్‌తో తెలుగు ఇండస్ట్రీకి పరిచయం చేసింది ఆయనే. ఆయన చెప్పిన మాటలు అక్షరాలా నిజమయ్యాయి. ఆ తర్వాత హిట్ మెషిన్ అనిల్ రావిపూడి గారి 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంలో నటించే అవకాశం వచ్చింది. నేను ఎక్కడికి వెళ్లినా తెలుగు ప్రేక్షకులు నాపై కురిపించిన ప్రేమాభిమానాలు మర్చిపోలేను. వైశాఖ్, గుణి వచ్చి వినిపించిన 'బా బా బ్లాక్ షీప్' కథ నాకు చాలా విభిన్నంగా, ఆసక్తికరంగా అనిపించింది. నేను నా పాత్ర కంటే కథకే మొదటి ప్రాధాన్యత ఇస్తాను. కంటెంట్ బాగుంటేనే సినిమా ఒప్పుకుంటాను. తెలుగులో ఇది నా మొదటి పూర్తి స్థాయి పాత్ర. అందుకే ఈ మూవీ నా హార్ట్‌కి ఎంతో దగ్గరైంది. చిత్రాలయం లాంటి గొప్ప చరిత్ర ఉన్న బ్యానర్‌లో ఈ ప్రాజెక్ట్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. విష్ణు, సమృద్ధి, మాళవిక, అక్షయ్ వంటి తెలుగు యువ నటీనటులతో కలిసి పనిచేయడం ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. దర్శకుడిగా గుణికిది మొదటి చిత్రమే అయినప్పటికీ కథను రాసుకున్న విధానం, దాన్ని తెరకెక్కించిన తీరు అద్భుతంగా ఉన్నాయి. సాధారణంగా సమాజంలో కూడు, గుడ్డ, గూడు ప్రాథమిక అవసరాలుగా భావిస్తారు.. కానీ దక్షిణాదిలో ముఖ్యంగా తెలుగు వారికి సినిమా కూడా ఒక ప్రాథమిక అవసరం. అంతటి సినిమా ప్రేమికులైన మీరంతా థియేటర్లలో 'బా బా బ్లాక్ షీప్' చూసి తప్పకుండా ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నాను" అన్నారు.

నటుడు విష్ణు ఓయ్ మాట్లాడుతూ "మా 'బా బా బ్లాక్ షీప్' ట్రైలర్ లాంచ్‌కు సహకరించిన వారికి ధన్యవాదాలు. ఈ సినిమా కథ విన్నప్పుడు నేను ఎంతగానో ఎంజాయ్ చేశాను. ఇందులో నా జోడీగా నటించిన నేపాల్ నటితో పాటు పలువురు





ప్రతిభావంతులైన నటీనటులు నటించారు. ముఖ్యంగా జాతీయ అవార్డు గ్రహీత ఉపేంద్ర లిమయే గారితో కలిసి పనిచేయడం గొప్ప అనుభవం. థియేటర్ నేపథ్యం ఉన్న ఆయన నటన ఒక మాస్టర్‌క్లాస్ లాంటిది. అలాగే నా చిరకాల మిత్రుడు అక్షయ్ లగుసాని ఈ చిత్రంలో అద్భుతంగా నటించాడు. రాబోయే రోజుల్లో అతను మరింత పెద్ద స్థాయికి వెళ్తాడనే నమ్మకం నాకుంది. మేఘాలయలో షూటింగ్ చేస్తున్నప్పుడు అక్కడి వాతావరణం, ప్రజలు మాకు ఎంతగానో సహకరించారు. సినిమాటోగ్రాఫర్ అజయ్ విజువల్స్ పరంగా ఎక్సలెంట్ వర్క్ చేశారు. నా మంచి స్నేహితులైన దర్శకుడు గుణి, నిర్మాత వేణు గార్ల కలయికలో వస్తున్న ఈ తొలి ప్రయత్నం అక్టోబర్ 9న విడుదల కానుంది. ఈ సినిమా తప్పకుండా ఘన విజయం సాధించాలని కోరుకుంటూ అందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు" అని చెప్పారు.

నటి మాల్వీ మల్హోత్రా మాట్లాడుతూ "'బా బా బ్లాక్ షీప్' 'అనేది చాలా ఫన్, కొంచెం వైల్డ్‌గా ఉండే ఒక ఆసక్తికరమైన ట్రైలర్. దర్శకుడు గుణి నాకు ఈ కథ చెప్పినప్పుడు నేను ఎంతో ఎగ్జైట్ అయ్యాను. ట్రైలర్‌లో నా పాత్రను పెద్దగా చూపించలేదు కానీ, థియేటర్లో సినిమా చూసినప్పుడు మీకు ఒక మంచి సర్‌ప్రైజ్ దొరుకుతుంది. ఇందులో నా పాత్ర పేరు 'రమ', కొంచెం గ్రే షేడ్స్ ఉండే పాత్ర అది. ఈ మూవీ రెగ్యులర్ హీరో, హీరోయిన్ కథలా కాకుండా.. ప్రతి పాత్రకూ ఎంతో ప్రాధాన్యత ఉండే సినిమాగా రూపొందింది. ప్రతి ఒక్కరూ తమ పాత్రలను చాలా చక్కగా చేశారు. ముఖ్యంగా దర్శకుడు గుణి విజన్‌ను నమ్మి ఈ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్లిన నిర్మాత వేణు గారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు. మేము ఈ సినిమాను మేఘాలయలోని అత్యంత అద్భుతమైన ప్రదేశాలలో షూట్ చేశాం. బహుశా పూర్తిగా అక్కడ చిత్రీకరించిన తొలి తెలుగు సినిమా ఇదే కావచ్చు.. ఈ సినిమా కోసం అంకితభావంతో పనిచేసిన సాంకేతిక నిపుణులకు, నటీనటులందరికీ ధన్యవాదాలు. అక్టోబర్ 9న మీరంతా కుటుంబంతో, స్నేహితులతో కలిసి థియేటర్లలోనే చూసి ఆదరించాలని కోరుకుంటున్నాను" అన్నారు.

నటి సమృద్ధి ఆర్యాల్ మాట్లాడుతూ "సినిమా కంటే కూడా, ఈ మూవీ యూనిట్‌తో వర్క్ చేస్తూ నేను పొందిన అనుభవం నాకెంతో ప్రత్యేకం. నటీనటులు, దర్శకుడు, నిర్మాతలు.. ఇలా ప్రతి ఒక్కరూ చాలా ఆప్యాయంగా చూసుకున్నారు. ఎక్కడా నేనొక కొత్తదాన్నని భావన కలగనివ్వలేదు. తెలుగులో నాకు ఇది మొదటి సినిమా. భాష రాకపోవడం వల్ల మొదట్లో తెలుగు డైలాగ్స్ చెప్పడం కష్టంగా అనిపించి చాలా కష్టపడ్డాను. కానీ డైలాగులు బట్టీ పట్టి మరీ పూర్తి చేశాను. అనుకున్న దానికంటే చాలా బాగా వచ్చింది. ఓవరాల్‌గా ఇదొక అద్భుతమైన అనుభవం, భవిష్యత్‌లో ఈ టీమ్‌తో మళ్లీ కలిసి పనిచేయాలని కోరుకుంటున్నాను" అన్నారు.

నటుడు అక్షయ్ లగుసాని మాట్లాడుతూ "నేను ఈ సినిమాతో పాటు మరో రెండు సినిమాలు కూడా చేస్తున్నాను. రాబోయే నాలుగు నెలల్లో అవి కూడా విడుదల కానున్నాయి. మీ అందరి సపోర్ట్, ఆశీస్సులు ఇలాగే ఉండాలని కోరుకుంటున్నాను. అలాగే మా ట్రైలర్‌ను లాంచ్ చేసి మాకు సపోర్ట్ అందించిన నాగ్ అశ్విన్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. ఇక సినిమా విషయానికొస్తే.. మేఘాలయలో ఎంతో ఇష్టపడి, కష్టపడి ఈ చిత్రాన్ని షూట్ చేశాం.. మేఘాలయ ప్రభుత్వం, నిర్మాత వేణు గారు ఎంతగానో సపోర్ట్ చేశారు.. ప్రతిరోజూ ఏదో ఒక కొత్త సమస్య ఎదురయ్యేది. మాతో పాటు పరుగులు పెడుతూ శ్రమించిన వేణు సారికి థాంక్యూ సో మచ్. దర్శకుడు గుణి, డైరెక్షన్ డిపార్ట్‌మెంట్, నటీనటులందరికీ ధన్యవాదాలు. అక్టోబర్ 9న విడుదలవుతున్న 'బా బా బ్లాక్ షీప్' సినిమాను మీరంతా థియేటర్లలోనే చూసి మాకు సపోర్ట్ చేయాలని కోరుతున్నాను" అన్నారు.

నిర్మాత వేణు దోనేపూడి మాట్లాడుతూ "ఈ సినిమా కోసం ఎంతో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క టెక్నీషియన్‌కు, నటీనటులకు నా కృతజ్ఞతలు. జాతీయ అవార్డు గ్రహీత ఉపేంద్ర లిమయే గారితో కలిసి ప్రయాణించడం నాకు గర్వంగా, ఎంతో గౌరవంగా ఉంది. అలాగే చెన్నై నుంచి వచ్చిన జార్జ్ మరియన్ గారు సహా ఇతర కమిట్‌మెంట్స్ వల్ల ఈ రోజు రాలేకపోయిన ఇతర ఆర్టిస్టులకు ధన్యవాదాలు. చివర నిమిషంలో పిలిచినా వచ్చి ఈవెంట్‌ను విజయవంతం చేసిన మా హీరోయిన్లు మాల్వీ మల్హోత్రా, సమృద్ధి ఆర్యాల్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు. వారితో పాటు మూవీ టీమ్ అంతా ఎంతో అంకితభావంతో పనిచేశారు. సాంకేతిక నిపుణుల విషయానికొస్తే, అద్భుతమైన విజువల్స్ అందించిన డీఓపీ అజయ్ మనసుపెట్టి పనిచేశారు. అలాగే స్టీఫెన్, ఆర్యాధ్ ఆనంద్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సంగీతం సినిమాకు ప్రాణం పోశాయి. మా సినిమా అక్టోబర్ 9న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఆ సమయంలో ఇతర పెద్ద సినిమాలు వస్తున్నా.. గతంలో కూడా ఇలాంటి పోటీలో మంచి కంటెంట్ ఉన్న చిన్న సినిమాలు అద్భుతాలు సృష్టించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. మా సినిమా కూడా అలాంటి విజయమే సాధిస్తుందని బలంగా నమ్ముతున్నాం. ముఖ్యంగా ఈ మూవీకి సహకారం అందించిన మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ కె.సంగ్మా గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. షూటింగ్ కోసం అక్కడికి వెళ్లినప్పుడు వారి ప్రభుత్వం, స్థానిక యంత్రాంగం మాకు ఎంతో అండగా నిలిచింది. విదేశాలకు వెళ్లకుండా మన దేశంలోనే మేఘాలయ లాంటి అద్భుతమైన ప్రదేశాలను ప్రజలకు చూపించి, అక్కడి పర్యాటకాన్ని ప్రోత్సహించాల్సిన బాధ్యత మనపై ఉంది. దీనికోసం మేము ప్రత్యేకంగా ఒక కాంటెస్ట్ కూడా నిర్వహిస్తున్నాం. అది రేపు అనౌన్స్ చేస్తాం. అందులో గెలిచిన వారు తమ సొంత ఖర్చు లేకుండా మా మూవీ టీమ్ తరపున మేఘాలయ ట్రిప్‌కు వెళ్లే అవకాశాన్ని కల్పిస్తున్నాం.. చివరగా, మా ట్రైలర్‌ను లాంచ్ చేసి మాకు మద్దతుగా నిలిచిన దర్శకుడు నాగ్ అశ్విన్ గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీరందరూ కుటుంబంతో కలిసి థియేటర్లలో ఈ సినిమాను చూసి ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.

దర్శకుడు గుణి మంచికంటి మాట్లాడుతూ "ముందుగా నిర్మాత వేణు గారికి చాలా పెద్ద థాంక్స్. ప్రస్తుతం ఉన్న కాంపిటీషన్‌లో ఒక డెబ్యూ డైరెక్టర్‌కు సినిమా రావడం చాలా కష్టమైన విషయం. కానీ వేణు గారు నేను చెప్పిన ఒక్క నరేషన్‌తోనే ఈ సినిమాను ఓకే చేశారు. ఆ తర్వాత నెల రోజుల్లోనే టీమ్ మొత్తాన్ని సమకూర్చుకుని, మరో మూడు నెలల్లోనే ప్రీ-ప్రొడక్షన్, లొకేషన్ రెక్కీ అన్నీ పూర్తి చేసుకుని షూటింగ్‌కి వెళ్లాం. మేఘాలయలో దాదాపు 28 రోజుల పాటు షూట్ చేశాం.. ముఖ్యంగా నా రైటింగ్ డిపార్ట్‌మెంట్‌కి, రైటర్ అజయ్‌కి కృతజ్ఞతలు. మీరు ట్రైలర్, టీజర్‌లో చూసిన ఫన్ వెనుక తను ఒక బలమైన పిల్లర్‌లా నిలబడి స్క్రీన్‌ప్లే నుంచి షూట్ వరకు నాతోనే ప్రయాణించాడు. అలాగే ఎడిటర్ విజయ్ రేయింబవళ్లు తేడా లేకుండా అసిస్టెంట్ డైరెక్టర్‌లా శ్రమించాడు. రీసెంట్‌గా 'ఇరుముడి'తో హిట్ కొట్టిన ప్రొడక్షన్ డిజైనర్ సాహి సురేష్ గారు, ప్రతి పాత్రని స్టడీ చేసి కాస్ట్యూమ్స్, జ్యువెలరీ సమకూర్చిన కాస్ట్యూమ్ డిజైనర్ ప్రియాంక గారికి థాంక్స్. ఉపేంద్ర లిమయే గారు సహా ఈ మూవీలోని నటీనటులందరికీ నా కృతజ్ఞతలు. ఇది రొటీన్ హీరో, హీరోయిన్, విలన్ తరహా సినిమా కాదు. ఇందులో కనిపించే ప్రతి పాత్ర ఎంతో కీలకం. మేఘాలయ లాంటి సవాలుతో కూడిన లొకేషన్లలో ఇంత తక్కువ సమయంలో పూర్తి చేయగలిగామంటే దానికి నటీనటులందరి సహకారమే కారణం. అక్టోబర్ 9న థియేటర్లలోకి వస్తోంది. కుటుంబ సమేతంగా వెళ్లి చూసి ఆనందించదగ్గ చక్కని క్లీన్ సినిమా ఇది. మీరంతా థియేటర్లలో చూసి ఆదరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అన్నారు.

నటీనటులు :
టీను ఆనంద్, ఉపేంద్ర , జార్జ్ మరియన్, అక్షయ్ లగుసాని, కార్తికేయ, అభినవ్, హర్ష, కిషోర్ కృష్ణ, విస్మయశ్రీ, మాల్వీ మల్హోత్రా, సమృద్ధి, విష్ణు ఓయ్, కశ్యప్, రాజా రవీంద్ర, కె.ఎల్.దామోదర్ ప్రసాద్, అనీష్ కురివిల్లా, కాదంబరి కిరణ్ తదితరులు

సాంకేతిక బృందం :
బ్యానర్ : చిత్రాలయం స్టూడియోస్
నిర్మాత : వేణు దోనేపూడి
సహ నిర్మాత: కొండల్ జిన్నా
దర్శకత్వం : గుణి మంచికంటి
క్రియేటివ్ ప్రొడ్యూసర్: శ?వేత దోనేపూడి
సంగీతం : ఎలక్ట్రానిక్ కిలి, ఆనంద్ (రాతీష్మఇసశీ)
ఆర్ట్ : సాహి సురేష్
ఎడిటింగ్ : విజయ్ ముక్తవరపు
కెమెరామెన్ : అజయ్ అబ్రహం జార్జ్
కో డైటరెక్టర్ : కిషోర్ కృష్ణ
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వైశాఖ్ నాయర్, శ్రీద దోనేపూడి
కాస్ట్యూమ్స్ : ప్రియాంక శ్రీనివాస్
కొరియోగ్రఫీ : జెడి. మాస్టర్
యాక్షన్స్ : వింగ్ చున్ అంజి
పి.ఆర్.ఒ : మోహన్ తుమ్మల

# 'తత్వం'లో క్లైమాక్స్‌ను ఎవరూ గెస్ చేయలేరు: హీరో దినేష్ తేజ

అర్జున్ కోలా దర్శకత్వంలో దినేష్ తేజ్, దష్విక.కె హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం 'తత్వం' త్రయతి ఇషాని క్రియేషన్స్, ఎస్.కె.ప్రొడక్షన్స్ సంయుక్త నిర్మాణంలో శ్రీమకుర్తి వంశీ కృష్ణ , శ్వేత పసుపులేటి ఈ చిత్రాన్ని నిర్మించారు. మర్డర్ మిస్టరీ జానర్ సినిమాల్లో ఉండే ఉత్కంఠ, స్క్రీన్‌ప్లేతో ఓ వైవిధ్యమైన కథాంశంతో ప్రేక్షకులకు థ్రిల్ కలిగించే అంశాలతో రాబోతున్న చిత్రం 'తత్వం'. ఇటీవల విడుదల ఈ చిత్రం ట్రైలర్‌కు, పాటలకు అనూహ్యమైన స్పందన వచ్చింది. రేపు ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో దినేష్ తేజ బుధవారం పాత్రికేయులతో ముచ్చటించారు. థ్రియేటికల్ విడుదలకు సిద్దమైంది.

తత్వం సినిమాను ఒప్పుకోవడానికి రీజన్ ఏమిటి?
ఈ సినిమాలో ఎవరూ గెస్ చేయలేని ట్విస్టులు.. క్లైమాక్స్‌లో ఉండే ఎమోషన్.. తనకు తాను ఏమీ తెలుసుకున్నాడు తనకు ఏమీ తత్వం బోధపడింది అనే పాయింట్‌తో పాటు టోటల్ ఈ మర్డర్ మిస్టరీ థ్రిల్లర్ కొత్తగా అనిపించింది. రేపు థియేటర్‌లో జనాలు కూడా అదే ఫీలవుతారు.

ఇది ఎలాంటి కథ?
మూడనమ్మకాలకు నమ్మకం మధ్య ఓ సన్నని గీత ఉంటుంది. దాని చుట్టే ఈ కథ తిరుగుతుంది. 2000వ సంవత్సరంలో నడిచే కథ ఇది.

ఈ సినిమా సమయంలో మీకు యాక్సిడెంట్ జరిగిందని తెలిసింది?
ఈ సినిమాకు జరిగిన నెగెటివ్‌లతో అన్నీ ఈ సినిమాకు దిష్టి పోయింది అనుకుంటున్నాం. మా సినిమా కంటెంట్ చాలా గట్టిది. ఈ సినిమా ప్రమోషన్ ట్రిప్‌లో నాకు హీరోయిన్‌కు యాక్సిడెంట్ జరిగింది. నాకు ఇది సెకండ్ లైఫ్. దే వన్ రోజు కథ విన్నప్పుడు నాలో ఎలాంటి నమ్మకం ఉందో ఈ రోజుకు అంతకు మించి ఈ చిత్రం విజయంపై విశ్వాసం ఉంది. ఆడియన్స్‌కు సినిమా తప్పకుండా నచ్చుతుంది.



అందరూ నన్ను నీ ఫ్రెండ్ ఎప్పుడూ నీ ట్రైమ్ ఎప్పుడూ అంటుంటారు.. తప్పకుండా ఈసినిమాతో ఆ రోజు వస్తుంది. నిజాయితీగా నా పని నేను చేసుకుంటూ మంచి సినిమాల్లో నటిస్తాను. కొత్తదనం ఉన్న సినిమాలు తెలుగు ఆడియన్స్ ఆదరిస్తుంటారు. తప్పకుండా ఈ సినిమాను కూడా అదే కోవలో విజయాన్ని ఇస్తారని అనుకుంటున్నాను. ఈ సినిమాకు కథే మా ధైర్యం, ఆడియన్సే మా బలం. ఇలాంటి సినిమాలు విజయం సాధిస్తే మా అందరిలో కూడా నమ్మకం కలుగుతుంది. ఈ సినిమా క్లైమాక్స్ అందరి మనసులను తాకుతుంది

మీరు ఎదురుచూస్తున్నకమర్షియల్ సక్సెస్ ఈ సినిమాతో వస్తుందని అనుకుంటున్నారా?
కమర్షియల్ సక్సెస్ ఒక్కటే చూడటం లేదు. కొన్ని సినిమాలు చేస్తున్నప్పుడు.. ఈ కథ చెప్పాలని అనిపించి చేసిన సినిమా. ఇది కూడా నావెల్టీ కథ కాబట్టి చేశాను. ఇది నటుడిగా నాకు పూర్తి సంతృప్తి నిచ్చిన సినిమా ఇది. ఇలాంటి కథలు చేయడం వల్ల ఆడియన్స్‌లో మంచి రెస్పెక్ట్ వస్తుంది.

మీకు ఈ సినిమాలో పాత్ర పర్సనల్‌గా ఎంత వరకు శాటిస్‌ఫాక్షన్ ఇచ్చింది?
పర్సనల్‌గా నేను ఏ రోల్ చేసిన పూర్తి సంతృప్తిగానే చేస్తాను. హండ్రెడ్ పర్సెంట్ న్యాయం చేస్తాను.

వెబ్‌సిరీస్‌లు ఒప్పుకోవడం లేదా?
ఓటీటీ వెబ్‌సిరీస్ ఆఫర్లు వచ్చాయి. అంత శాటిస్‌ఫాక్షన్ కథలు రాలేదు. అందుకే ఒప్పుకోలేదు.

ప్రస్తుతం చేస్తున్న సినిమాలు?
హుషారు -2తో పాటు విజయనగరం బ్యాక్‌డ్రాప్‌తో ఓ యాక్షన్ డ్రామా చేశాను. సతీష్ వేగేశ్న కథా కేళి ఉంది

తత్వంతో మీకు ఎలాంటి గుర్తింపు వస్తుందని అనుకుంటున్నారు?
ఈ సినిమా తరువాత కొత్త కథలతో వచ్చే రచయితలకు నేను కూడా ఒక ఆప్షన్‌గా ఉంటానని నమ్మకం ఉంది. ఈ సినిమాకు ఫేస్ చేసిన స్ట్రగుల్స్ ఏ సినిమాకు ఫేస్ చేయలేదు.. దర్శక, నిర్మాతలు కూడా ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఈ సినిమాను ఈ స్టేజ్ వరకు తీసుకొచ్చారు.

# సినిమాలే తక్కువ.. ఇక అంత రెమ్యునరేషన్ ఎలా?: శ్రీనిధి శెట్టి

వెంకటేష్‌కు జోడీగా స్వర్గనా నవ్వులు పంచడానికి సిద్ధమయ్యారు నటి శ్రీనిధి శెట్టి. త్రివిక్రమ్ దర్శకత్వంలో రానున్న 'ఆదర్శ కుటుంబం: హౌస్ నెం.47' లో వీరిద్దరూ భార్యాభర్తలుగా కనిపించనున్నారు. అక్టోబర్ 9న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో.. ఓ ఇంటర్వ్యూలో శ్రీనిధి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు."వెంకటేష్ చాలా సరదాగా ఉంటారు. అన్నీ సమయానికి జరగాలని కోరుకుంటారు. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. సింగిల్ టేక్‌లోనే డైలాగ్ చెప్పేస్తారు. ఈ సినిమాకు నేనే డబ్బింగ్ చెప్పాను. ప్రతి పదాన్ని రాసుకొని ప్రాక్టీస్ చేశాను. నేను మొదట్లో సాఫ్ట్‌వేర్ జాబ్ చేసి నటనపై ఆసక్తితో ఇండస్ట్రీలోకి వచ్చాను. ఇష్టంతో పరిశ్రమకు వచ్చినప్పుడు.. కష్టాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి. తల్లి పాత్రలో నటించడం వల్ల నాకెరీర్‌పై ప్రభావం పడుతుందని అనుకోను. కథ బాగుంటే ఏ పాత్ర అయినా అంగీకరిస్తాను. 'ఆదర్శ కుటుంబం' చూశాక.. నేను ఈ పాత్రలో ఎందుకు నటించానో మీకే అర్థమవుతుంది. 15 ఏళ్ల తర్వాత నేను నటించిన సినిమాలు చూసినప్పుడు గర్వంగా ఉండాలి. నేను చాలా ఎక్కువ రెమ్యునరేషన్ తీసుకుంటానని చాలా రూమర్స్ వచ్చాయి. అంత పారితోషికం తీసుకునేంత సినిమాలు నేనేం చేయలేదు. 10 రెట్లు ఎక్కువ తీసుకున్నట్లు వచ్చిన రూమర్స్ చూసి నవ్వుకున్నాను" అని శ్రీనిధి చెప్పారు.



# త్వరలో స్ట్రీమింగ్ కు రాబోతున్న వరుణ్ సందేశ్, శ్వేత బసుప్రసాద్ ఆహా ఒరిజినల్ "నా వైఫ్ మిస్సింగ్"



ఎప్పటికప్పుడు ఎగ్జైటింగ్ కంటెంట్ తో సబ్ స్క్రైబర్స్ ను ఎంగేజ్ చేస్తోన్న ఆహా ఓటీటీ ఇప్పుడు మరో ఎగ్జైటింగ్ సిరీస్ ను మన ముందుకు తీసుకొస్తోంది. వరుణ్ సందేశ్, శ్వేత బసు ప్రధాన పాత్రల్లో ఆహా ఒరిజినల్ "నా వైఫ్ మిస్సింగ్" త్వరలో స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. ఈ సిరీస్ తెలుగుతో పాటు తమిళంలోనూ సబ్ స్క్రైబర్స్ కు అందుబాటులో ఉండనుంది.

ప్రతి కేసుకు ఒక కథ ఉంటుంది, ఈ కేస్ లో నిజం ఏంటి అనే క్యాప్షన్ తో "నా వైఫ్ మిస్సింగ్" అప్డేట్ ఇచ్చింది ఆహా. తన భార్య మిస్సయ్యిందంటూ వరుణ్ సందేశ్ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వడాన్ని గతంలో రివీల్ చేసింది ఆహా. ఇప్పుడా కేసులో ఉన్న నిజం ఏంటో ఈ సిరీస్ లో చూడాలనే క్యూరియాసిటీ ఆడియెన్స్ లో క్రియేట్ అవుతోంది. త్వరలో "నా వైఫ్ మిస్సింగ్" స్ట్రీమింగ్ డేట్ ను ఆహా ఓటీటీ అనౌన్స్ చేయబోతోంది. కొత్త బంగారులోకం వంటి సూపర్ హిట్ సినిమా చేసిన పెయిర్ వరుణ్ సందేశ్, శ్వేతబసు ప్రసాద్ లాంగ్ గ్యాప్ తర్వాత చేస్తున్న ప్రాజెక్ట్ ఇదే కావడం విశేషం.

# గ్రామ అవసరాలకు అనుగుణంగా పనుల నిర్వహణ,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**





గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులు గుర్తించి చేపట్టేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు.. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలో స్వచ్ఛత హి సేవ లో భాగంగా ఏర్పాటుచేసిన గ్రామ సభకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపు, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ ఈ గ్రామసభలలో గ్రామాభివృద్ధి, ఉపాధి హామీ పనుల ప్రణాళిక, గ్రామానికి అవసరమైన మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై చర్చించి కార్యాచరణ రూపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వీబీ–జీ రామ్ జీ పథకానికి సంబంధించిన నూతన మార్గదర్శకాలు, ఉపాధి హామీ పనుల ప్రణాళిక, గ్రామ అవసరాలకు అనుగుణంగా పనుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రతి జాబ్‌కార్డు కలిగిన కుటుంబానికి ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల అభివృద్ధికి ఉపయోగపడే పనులను ప్రాధాన్యతతో చేపట్టాలని అధికారులకు సూచించారు. గతంలో ఉపాధి హామీ పథకంగా అమలైన కార్యక్రమం ప్రస్తుతం వీబీ–జీ రామ్‌జీ పథకం కింద అమలవుతోందని తెలిపారు. గ్రామసభలో స్థానిక అవసరాలకు అనుగుణంగా పనులను గుర్తించి పనుల నిర్వహణకు అవసరమైన తీర్మానం చేయాలని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు, నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని వాటర్ హార్వెస్టింగ్, చెక్‌డ్యామ్‌లు, ఫీడర్ ఛానళ్ల శుభ్రత, ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలు, రూఫ్‌టాప్ వాటర్ హార్వెస్టింగ్ వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ భవనం వద్ద వర్షపు నీటిని సంరక్షించే నిర్మాణాలు ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామాలలోని ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి, ఇంటి నుంచి వెలువడే వాడుక నీటిని భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామాల పారిశుద్ధ్యంతో పాటు భూగర్భ జలాల పెంపునకు దోహదపడుతుందని వివరించారు. జాబ్‌కార్డు కలిగిన కూలీలకు నిరంతరం ఉపాధి కల్పించడం ద్వారా గ్రామీణ కుటుంబాలకు ఆదాయం లభించడంతో పాటు గ్రామ పంచాయతీలకు మెటీరియల్ కాంపోనెంట్ నిధులు సమకూరుతాయని, నిధులను గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. గ్రామీణ ఉపాధి, నీటి సంరక్షణ, పారిశుద్ధ్యం, జీవనోపాధి మౌలిక వసతుల అభివృద్ధికి గ్రామసభల ద్వారా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని, పిల్లల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు.

అనంతరం వేలాల గ్రామ సమీపంలోని గోదావరి నది తీరంలో పుష్కర ఘాట్ ఏర్పాటు పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. గోదావరి పుష్కరాలు 2027 ఏర్పాట్లకు సంబంధించి క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. సుమారు 14.30 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న గోదావరి పుష్కర ఘాట్, సుమారు 3 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టే అభివృద్ధి పనులు, సి సి రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదించిన ప్రాంతాలను పరిశీలించారు. పుష్కరాల సందర్భంగా భక్తులకు అవసరమైన మౌలిక వసతులు, రహదారులు, పారిశుద్ధ్యం, త్రాగునీరు తదితర సౌకర్యాల కల్పనకు సంబంధించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. వి బి జి రామ్ జి పథకంలో గుర్తించిన 375 రకాల పనులలో గ్రామానికి అవసరమైన పనులను గ్రామసభ ద్వారా గుర్తించి ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని సూచించారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా పనుల ప్రణాళిక రూపొందించాలని, ఉపాధి కల్పనతో పాటు గ్రామంలో శాశ్వత సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రస్తుత వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జల సంరక్షణ, నీటి నిల్వలు, నీటి వనరుల అభివృద్ధికి సంబంధించిన పనులను గుర్తించి చేపట్టాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. గ్రామంలోని గట్టు మల్లన్న స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామిని దర్శించుకున్నారు. పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందుకుగాను అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో టేకుమట్ల, వేలాల సర్పంచ్ లు బల్ల వెంకటేష్, దేగ స్వప్న, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు.

# మురిమడుగు గ్రామంలో ట్రెంచ్ తవ్వకాలను వెంటనే నిలిపివేయాలనీ సిపిఐ ఏం డిమాండ్

అక్టోబర్ 2 మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని మురిమడుగు గ్రామంలో 1980 నుంచి నివాసం ఉంటున్న ఎస్సీ కుటుంబాల జీవనాన్ని చిన్నాభిన్నం చేయడం సరికాదు

ఆందోళన చేస్తున్న ప్రజలకు సీపీఐ ఎం నాయకుల సంఘీభావం మురిమడుగు



మురిమడుగు గ్రామంలో అటవీ శాఖ అధికారులు చేపడుతున్న ట్రెంచ్ తవ్వకాల వల్ల దశాబ్దాలుగా అక్కడ నివాసం ఉంటున్న ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కుటుంబాల జీవన విధానం తీవ్రంగా దెబ్బతింటోందని ప్రజల నివాసాలు మరియు జీవనోపాధికి ఇబ్బందులు కలిగించే విధంగా చేపడుతున్న పనులను వెంటనే నిలిపివేయాలని సీపీఐ ఎం నిర్మల్ మంచిర్యాల జిల్లా నాయకులు డిమాండ్ చేశారు మురిమడుగు గ్రామంలో 1980 సంవత్సరం నుంచి నివాసం ఉంటున్న ఎస్సీ కుటుంబాలు తమ జీవనోపాధిని కొనసాగిస్తూ అక్కడే జీవిస్తున్నారని నాయకులు తెలిపారు. అలాంటి ప్రజల నివాసాలు, రాకపోకలు, జీవనోపాధికి ఇబ్బందులు కలిగే విధంగా అటవీ అధికారులు ట్రెంచ్‌లు తవ్వడం సమంజసం కాదన్నారు అటవీ పరిరక్షణ పేరుతో గ్రామాల్లో తరతరాలుగా నివసిస్తున్న పేద ప్రజల జీవనాన్ని చిన్నాభిన్నం చేయడం సరికాదని అన్నారు అటవీ సంరక్షణతో పాటు అక్కడ నివసిస్తున్న ప్రజల చట్టబద్ధమైన హక్కులు, జీవనోపాధి, నివాస భద్రత కూడా పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు ట్రెంచ్ తవ్వకాల వల్ల తమకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ గ్రామ ప్రజలు గత మూడు రోజులుగా ఆందోళన చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు

ఈ నేపథ్యంలో ఆందోళన చేస్తున్న మురిమడుగు గ్రామ ప్రజలను సీపీఐ ఎం నిర్మల్ మంచిర్యాల జిల్లా నాయకులు కనికరం అశోక్, కొండగొర్ల లింగన్న, తొడసం శంబు ఆత్రం బాపురావు సోని లక్ష్మణ్ తదితరులు సందర్శించి వారి ఆందోళనకు సంఘీభావం తెలిపారు

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అటవీ శాఖ అధికారులు ప్రజలతో చర్చించకుండా ఏకపక్షంగా పనులు చేపట్టడం వల్ల గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి గ్రామస్తులతో చర్చించి వారి అభ్యంతరాలను పరిష్కరించిన తర్వాతే ఏదైనా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు 1980 నుంచి అక్కడ నివసిస్తున్న కుటుంబాల పరిస్థితి, వారి నివాసాలు జీవనోపాధి రాకపోకలు మరియు అందుబాటులో ఉన్న ప్రభుత్వ రికార్డులను సమగ్రంగా పరిశీలించాలని కోరారు. ప్రజల హక్కులకు భంగం కలిగించే చర్యలను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని అన్నారు

సీపీఐ ఎం డిమాండ్లు

మురిమడుగు గ్రామంలో జరుగుతున్న ట్రెంచ్ తవ్వకాలను వెంటనే నిలిపివేయాలి

1980 నుంచి అక్కడ నివసిస్తున్న ఎస్సీ కుటుంబాల నివాస జీవనోపాధి పరిస్థితులను అధికారులు పరిశీలించాలి గ్రామ ప్రజలతో అధికారులు ప్రత్యక్షంగా చర్చించి సమస్యకు పరిష్కారం చూపాలి

ప్రజల రాకపోకలు నివాసాలు, జీవనోపాధికి ఇబ్బందులు కలిగించే చర్యలను నిలిపివేయాలి అటవీ హక్కులు మరియు ఇతర చట్టబద్ధమైన హక్కులపై గ్రామ ప్రజలకు స్పష్టత కల్పించాలి సమస్య పరిష్కారం అయ్యే వరకు గ్రామంలో బలవంతపు చర్యలు చేపట్టకూడదు ప్రజల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే గ్రామ ప్రజలతో కలిసి సీపీఐ ఎం ఆధ్వర్యంలో మరింత విస్తృతమైన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు ఈ యొక్క కార్యక్రమంలో

సీపీఐ ఎం నిర్మల్ మంచిర్యాల జిల్లా కమిటీలు సభ్యులు మరియు జన్నారం మండల నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రారంభమైన బొడ్డెమ్మ వేడుకలు

**-బతకమ్మ బిడే బొడ్డెమ్మ**

**--బొడ్డెమ్మ పండుగలో బాలికల దే సందడి**

**--తెలంగాణలో ఘనంగా బొడ్డెమ్మ సంబరాలు**



తెలంగాణప్రాంతంలో బొడ్డెమ్మ పండుగకు ఒక విశిష్టమైన ప్రాధాన్యత ప్రాశస్త్యం కలిగి ఉన్న బొడ్డెమ్మ వేడుకలు శుక్రవారంతో ఆరంభమయ్యాయి. ప్రతి సంవత్సరము భాద్రపద బహుళ సప్తమి నుండి అమావాస్య వరకు ఈ వేడుకలు జరుగుతాయి. ఈ సంవత్సరం శుక్రవారం నుండి ఈనెల పదవ తారీకు వరకు ఈ వేడుకలు జరగనున్నాయి. మహాలయ అమావాస్య రోజున బొడ్డెమ్మను సాగనంపి బతకమ్మ పండుగను ఆరంభించడం తెలంగాణలో సంప్రదాయంగా వస్తుంది. అత్యంత పవిత్రంగా పూజించి ఆడుకొనే ఈ బొడ్డెమ్మకు విశిష్టమైన స్థానం ఉన్నది. ఒక చెక్క పీటపై పుట్టమన్ను, చెరువు మట్టితో ఐదు సోపానాలతో శ్రీ చక్రం తరహాలో పేర్చుతారు. ఎర్రమన్నుతో అలికి బియ్యప్పిండితో ముగ్గులు వేసి పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. ఆపైన గౌరమ్మను పెట్టి పూలు ఉంచి పూజిస్తారు. అమ్మవారి ప్రతిరూపముగా పూజాధి కార్యక్రమాలను నిర్వహించి, సాయంత్రం వేళలో ఇంటి ముందర అలాగే ముఖ్య కూడళ్ళ వద్ద అమ్మాయిలు బాలికలు ఆటపాటలతో ఆనందోత్సవాలతోఆడుకుంటారు. బొడ్డెమ్మ బొడ్డెమ్మ కాల్ అంటూ బతకమ్మ తరహాలో పాటలు పాడుతూ వలయాకారంగా తిరుగుతూ చప్పట్లు చరస్తూ లయబద్ధంగా శ్రావ్యంగా పాటలతో బొడ్డెమ్మ వేడుకలను నిర్వహిస్తారు. ఆ తదుపరి తమ వెంట తెచ్చుకున్న చిరుప్రసాదాలను పంచుకొని ఆరగిస్తారు. ఇలా ప్రతినిత్యము బొడ్డెమ్మను అలంకరించకని సాయంత్రం వేళలో ఆటపాటలతో ఆడుకొని తొమ్మిదవ రోజున చెరువులో నిమజ్జనం గావిస్తారు. అదే రోజు బతుకమ్మ పండుగను ఆరంభించడం జరుగుతుంది. ఇలా తెలంగాణలో బతుకమ్మ పండుగ విశిష్టమైన స్థానం ఎంతగా ఉందో బొడ్డెమ్మ పండుగకు కూడా అంతే ప్రాధాన్యత ఉంది. అయితే బొడ్డెమ్మ వేడుకలను క్రమేణ గ్రామీణ ప్రాంతాల్లో కొంత కనుమరుగవుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. అయినప్పటికీని తరతరాల

# గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు ఆచరణీయం,

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**



జాతిపిత మహాత్మాగాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు ఆచరణీయమని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారని, సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహం వంటి ఆచరణీయ సిద్ధాంతాలను అనుసరించి స్వతంత్రాన్ని సాధించారని తెలిపారు. మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం, సత్యనిష్ఠ, నిరాడంబర జీవనం, దేశ సేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయమని తెలిపారు. సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావం పెంపొందించడంతో పాటు ప్రజాసేవలో నిజాయితీ, బాధ్యత, పారదర్శకత వంటి విలువలను పాటించాలని, గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన, సమానత్వం కలిగిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో గణంగా మహాత్మా గాంధీ 157 వ జయంతి వేడుకలు ఆర్కేపూడి గాంధీ



కూకట్పల్లి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ మరియు ఆల్విన్ కాలనీ ఫేజ్ 2 కాలనీలలో గాంధీ విగ్రహంల వద్ద మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా సత్యం, అహింస అనే ఆయుధాలతో స్వాతంత్ర్యాన్ని సాధించిన మహనీయుడు, జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా తాజా మాజీ కార్పొరేటర్లు శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ నార్నె శ్రీనివాస రావు తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ,గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ,జాతిపితకు ఘన నివాళ్లు అర్పించి ,గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలియచేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాన్ని అందించిన జాతిపిత, దేశ ప్రజలకు గాంధీజీ అందించిన ఆశయాలు, సిద్ధాంతాలు, కార్యాచరణ, విజయాలను స్ఫూర్తిగా ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ..మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పిస్తున్నాం అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు. ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారు అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలు. కొల్లాయి కట్టి, చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటిన గొప్ప మహానుభావుడు అని పి ఏ సి చైర్మన్ గాంధీ గారు కొనియాడారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు ఎల్లవేళలా అనుసరణీయమని తెలిపారు. దేశ పురోగతికి ఆయన అందించిన సేవలు, ఆశయాలను ప్రతి ఒక్కరూ పునికిపుచ్చుకోవాలని, నేటి యువత ఆయన బాటలో నడవాలని, ఆయన ఆశయాలను కొనసాగించాలని

పి ఏ సి చైర్మన్ గాంధీ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ,మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌టిఐ కమిటీ సభ్యుల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**



సమాచార హక్కు చట్టం--2005ను మంచిర్యాల జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడం, సమాచార హక్కు చట్టం అమలుకు సంబంధించి జిల్లా స్థాయిలో సమన్వయం, పర్యవేక్షణ, అమలు ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి సమన్వయ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీలో ఇద్దరు ఆర్‌టిఐ కార్యకర్తలను నామినేషన్ రోటేషన్ పద్ధతిలో సభ్యులుగా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాకు చెందిన ఆసక్తి, అర్హత కలిగిన ఆర్‌టిఐ కార్యకర్తలు జిల్లా స్థాయి సమన్వయ కమిటీలో సభ్యులుగా సేవలందించేందుకు తమ దరఖాస్తులను ప్రజా సమాచార అధికారి / జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా కలెక్టర్ కార్యాలయం, మంచిర్యాలలో ఈ నెల 6వ తేదీ లోగా వ్యక్తిగతంగా సమర్పించవలసి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, సూచనలకు అనుగుణంగా ఇద్దరు ఆర్‌టిఐ కార్యకర్తలను కమిటీ సభ్యులుగా నామినేట్ చేయడం జరుగుతుందని, జిల్లాలోని ఆర్‌టిఐ కార్యకర్తలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని నిర్ణీత గడువులోగా తమ దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు.

# దేవత్‌పల్లిలో విద్యుత్ స్తంభాల నిర్వహణ పనులు





దేవత్‌పల్లి గ్రామంలో విద్యుత్ స్తంభాలు విద్యుత్ లైన్ల నిర్వహణ పనులు చేపట్టారు. గ్రామంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా విద్యుత్ స్తంభాల వద్ద అవసరమైన మరమ్మతులు నిర్వహణ పనులు కొనసాగుతున్నాయి. పాతబడిన విద్యుత్ పరికరాలు లైన్లను పరిశీలిస్తూ అవసరమైన చోట్ల సిబ్బంది పనులు చేపడుతున్నారు.

గ్రామ ప్రజలకు సురక్షితమైన నిరంతర విద్యుత్ సరఫరా అందించడంతో పాటు భవిష్యత్‌లో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా సంబంధిత సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ నిర్వహణ పనులను పూర్తి చేస్తున్నట్లు గ్రామపంచాయతీ ప్రతినిధులు తెలిపారు. విద్యుత్ స్తంభాల వద్ద పనులు జరుగుతున్న సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిన్నపిల్లలను పనులు జరుగుతున్న ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ నిర్వహణ పనులను గ్రామపంచాయతీ సర్పంచ్ ముదిగొండ ఏసు, ఉపసర్పంచ్ జక్కుల సత్యనారాయణ పర్యవేక్షించారు. వార్డు సభ్యులు ముదిగొండ రేణుక

# గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కు సహకరించిన కేంద్రానికి ధన్యవాదాలు తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అందిస్తున్న సహకారాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించిన సీఎం చంద్రబాబు**

**రాయలసీమ అభివృద్ధికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలను వివరించిన ముఖ్యమంత్రి**

**అనంత్ అంబానీని ఆంధ్రప్రదేశ్ ముద్దు బిడ్డగా భావిస్తున్నామని వేదిక మీద ప్రకటించిన సీఎం చంద్రబాబు**

**రాయలసీమ పండించిన పండ్ల ఉత్పత్తులను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రిలయెన్స్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ అనంత్ అంబానీకి అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**అమరావతి, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 02:**
అన్నమయ్య జిల్లాలోని మదనపల్లెలో రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు గ్లోబల్ హార్టికల్చర్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు,
కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రిలయెన్స్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ అనంత్ అంబానీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలన్న గాంధీజీ మాటల్ని నిజం చేస్తూ రాయలసీమలో చారిత్రక కార్యక్రమం ప్రారంభించుంటున్నామని చెప్పారు. ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సహకారంతో కరవుసీమను



రూ.1 లక్ష కోట్లతో గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్ గా తయారు చేస్తున్నామని సీఎం వివరించారు. రిలయన్స్ సంస్థ సహకారంతో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ కు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఐఐఎంలో మేనేజ్మెంట్ నిపుణులు తయారవుతారు, ఐఐటీలో సాంకేతిక నిపుణులు తయారవుతారని సీఎం పేర్కొన్నారు.ఐఎస్బీలో పారిశ్రామిక వేత్తలో నైపుణ్యాలు పెంచుకుంటారుజ్ ఐఎస్ఏలో వ్యవసాయంలో లీడర్లు తయారవుతారని సీఎం చెప్పుకొచ్చారు. మదనపల్లెలో ఏర్పాటు చేస్తున్న ఐఎస్ఏలో ఉద్యాన రంగానికి కీలకం అవుతుందన్నారు. రైతుల ఆదాయం పెరిగి రాయలసీమ రైతులకు ప్రయోజనం కలుగుతుందని సీఎం అన్నారు. సీమ దశాదిశా మార్చే గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్ ప్రపంచానికే ఫ్రూట్ బౌల్ గా మారుతుందన్నారు. కేంద్ర సహకారంతో రూ.40 వేల కోట్లు, ప్రైవేటు పెట్టుబడులు రూ.60 వేల కోట్ల వ్యయం చేసేలా ప్రణాళికలను రూపొందించినట్లు సీఎం తెలిపారు. ఉమ్మడి ప్రకాశం సహా రాయలసీమలోని మొత్తం 10 జిల్లాల్లో 5,860 గ్రామాలు 201 క్లస్టర్లుగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు.సీమ కష్టాలు తీర్చేలా డ్రిప్ ఇరిగేషన్ లాంటి టెక్నాలజీని అందించామని తెలిపారు. జల సంరక్షణా చర్యలతో భూగర్భజలాలు పెరిగేలా కార్యాచరణ చేపట్టాం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆధునిక దేవాలయాలైన సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతీ ఎకరాకూ సాగు, తాగునీరు అందిస్తున్నాం అని సీఎం వివరించారు. రూ.3500 కోట్లు వ్యయం చేసి హంద్రీనీవా కాలువ పూర్తి చేసి కుప్పం వరకూ నీళ్లు తీసుకెళ్లాం అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి మార్కాపురానికి, పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి వరకూ నీరు ఇచ్చాం అని వివరించారు.
రూ.35 వేల కోట్లతో 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులు 3 ఏళ్లలో పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.
తిరుమల శ్రీవారిపై భక్తితో ఈవీ బస్సులు కూడా అనంత్ అంబానీ సమకూర్చారని చెప్పారు. సీడ్ టు షిప్మెంట్ సహా అగ్రిటెక్ లాజిస్టిక్స్, అగ్రి ఇన్ ఫ్రా లాంటి విధానాల ద్వారా రైతులకు సహకారం అందిస్తాం అని అన్నారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రైతులకు పూర్తి మద్దతు లభిస్తుందని ఆశాభావం చంద్రబాబు వ్యక్తం చేశారు.

**నన్ను ఆంధ్ర బిడ్డగా భావించండి: అనంత్ అంబానీ**
ఆంధ్ర భూమి.. సువర్ణ భూమి.. నన్ను ఆంధ్ర బిడ్డగా భావించండి. రాష్ట్రానికి నేనేం చేయగలనో గైడ్ చేయాలి' అని సీఎం చంద్రబాబును రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ అనంత్ అంబానీ (ూాఋుఙ్ ూాఎిఋఅఙ) కోరారు. గ్లోబల్ హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

# బాపు బొమ్మ సాక్షిగా.. బరితెగించిన మందు మాఫియా!

**గాంధీ జయంతికే ఎసరు: డ్రైడే నాడు 'బ్లాక్' దందా.. క్వార్టర్ రూ.250!**

**వైన్‌షాపులకే తాళాలు.. గల్లీల్లో మాత్రం ఏరులై పారుతున్న మద్యం..**

**అడిగిందే తడవు.. ఏ బ్రాండ్ కావాలన్నా ఇళ్లలోనే డంప్‌లు**

**నిఘా వ్యవస్థకు నెలనెలా 'మామూలేనా'?**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 02:**
జాతిపిత మహాత్మా గాంధీ జీవితాంతం మద్యం మహమ్మారికి వ్యతిరేకంగా పోరాడారు. సమాజం మద్యానికి దూరంగా ఉండాలన్న ఆయన ఆశయాలను గౌరవిస్తూ ప్రభుత్వం ఏటా అక్టోబర్ 2న డ్రైడే ప్రకటిస్తుంది. కానీ రాజధాని నగరంలో క్షేత్రస్థాయి పరిస్థితి చూస్తే ఆ బాపు ఆశయాలు బస్తీ సందుల్లో బూడిదపాలవుతున్నాయి. అధికారికంగా వైన్‌షాపులు, బార్లకు తాళాలు పడినా.. గల్లీల్లో మాత్రం మద్యం వ్యాపారం మూడు పువ్వులు ఆరు పెగ్గులుగా సాగుతోంది. బోర్డులకే డ్రైడే పరిమితమైందని, తమ దందాకు కాదంటూ అక్రమార్కులు యథేచ్ఛగా బరితెగించి విక్రయాలు సాగిస్తున్నారు.

**ప్రభుత్వ ధరకు రెట్టింపు దోపిడీ.. క్వార్టర్‌కు రూ.250 వసూలు!**
డ్రైడే వచ్చిందంటే చాలు మద్యం ప్రియుల బలహీనతే పెట్టుబడిగా అక్రమార్కులు కాసుల వర్షం కురిపించుకుంటున్నారు. సాధారణ రోజుల్లో ఎమ్మార్పీ రూ.180 ఉండే ఆర్డినరీ క్వార్టర్ బాటిల్ ధరను ఏకంగా రూ.250కి పెంచేశారు. ఇక ప్రీమియం బ్రాండ్లపై అయితే అదనంగా రూ.100 నుంచి రూ.150 వరకు బాదేస్తున్నారు. రూ.170 ఉండే బీరును సైతం రూ.260 నుంచి రూ.300 వరకు అమ్ముతున్నారు. షాపులు ఎక్కడా తీయరని, దొరకడమే ఎక్కువని, నచ్చితే తీసుకోవచ్చుంటూ కస్టమర్ల ముఖం మీదే ఖరాఖండీగా చెబుతూ నిలువుదోపిడీకి తెరలేపారు.

**ఏ బ్రాండ్ అడిగినా రెడీ.. లోకల్ టు ఇంపోర్టెడ్ దాకా ఇంట్లోనే స్టాక్!**




ఈ అక్రమ విక్రయాల్లో కేవలం చౌకబారు మద్యం మాత్రమే దొరుకుతుందనుకుంటే పొరపాటే. రెగ్యులర్ వైన్‌షాపుల్లో కూడా దొరకని స్థాయిలో రకరకాల బ్రాండ్లు ఈ రహస్య అడ్డాల్లో గుట్టలుగా పోసి ఉంచారు. రాయల్ స్టాగ్, ఇంపీరియల్ బ్లూ, బ్లెండర్స్ ప్రైడ్, సిగ్నేచర్ వంటి పాపులర్ విస్కీలతో పాటు మ్యాన్షన్ హౌస్ బ్రాందీ, ప్రీమియం బీర్లు, విదేశీ బ్రాండ్లు సైతం అడిగిందే తడవుగా చేతికి అందుతున్నాయి. ముందురోజే వైన్‌షాపుల సిండికేట్లతో కుమ్మక్కై కార్టన్ల కొద్దీ సరుకును తరలించి, నివాస గృహాల అటకలు, కిరాణా దుకాణాల వెనుక గదులు, పాత గోదాముల్లో డంప్ చేసి ఆర్డర్ రాగానే క్షణాల్లో బయటకు తీస్తున్నారు.

**బస్తీలే అడ్డాలు.. సింగరేణి కాలనీ, నందనవనం కేంద్రంగా పక్కా నెట్‌వర్క్!**
నగరంలోని మురికివాడలు, బస్తీ ప్రాంతాలనే ఈ మాఫియా తమ సురక్షిత స్థావరాలుగా మార్చుకుంది. సింగరేణి కాలనీ, నందనవనం, చంపాపేట్ సమీపంలోని లక్ష్మీనరసింహ నగర్, యాదగిరి నగర్ వంటి ప్రాంతాల్లో ఈ అక్రమ దందా విచ్చలవిడిగా కొనసాగుతోంది. చిన్న చిన్న అద్దె గదులు, ఇరుకైన సందుల్లోని పెంకుటిళ్లను గోదాములుగా వాడుకుంటూ, కేవలం తెలిసిన కస్టమర్లకే ఫోన్లలో సమాచారం ఇస్తూ వ్యవహారం నడిపిస్తున్నారు. ఎక్కడికి రావాలో సంకేతాలు ఇచ్చి, నగదు తీసుకోగానే నల్ల కవర్లలో బాటిళ్లు పెట్టి గుట్టుచప్పుడు కాకుండా పంపించేస్తున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా పాత బైకులు, ఆటోల సీట్ల కింద దాచి బస్తీ సరిహద్దులు దాటించే డెలివరీ నెట్‌వర్క్ కూడా నడుస్తుండటంతో చీకటి పడేకొద్దీ అనుమానాస్పద వ్యక్తుల రాకపోకలు పెరిగి స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.

**ఎక్సైజ్ నిఘా నిద్రపోతోందా..**
ప్రతి ఏటా డ్రైడేకి ముందు ఎక్సైజ్ శాఖ ప్రత్యేక నిఘా, చెక్‌పోస్టులు, విస్తృత గస్తీ అంటూ ఆర్భాటంగా ప్రకటనలు జారీ చేస్తుంది. మరి క్షేత్రస్థాయిలో కళ్లముందే ఇంత బహిరంగంగా గల్లీగల్లీకీ మద్యం దొరుకుతుంటే ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్, లోకల్ పోలీస్ యంత్రాంగం ఏం చేస్తోందన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. వైన్‌షాపుల నుంచి ముందురోజే వందల పెట్టెల మద్యం బస్తీలకు ఎలా తరలిపోయిందో డిపో అధికారులు గుర్తించలేకపోవడం, స్థానికంగా ఇంత పెద్దఎత్తున సరుకు నిల్వ ఉన్నా ఇంటెలిజెన్స్‌కు సమాచారం లేకపోవడం వెనుక లోతైన లోపాలు కనిపిస్తున్నాయి. స్థానిక సిబ్బందికి నెలవారీ మామూళ్లు ముడుతుండటం వల్లే అంతా తెలిసినా కళ్లు మూసుకుంటున్నారన్న ఆరోపణలు స్థానికుల నుంచి బలంగా వినిపిస్తున్నాయి.

**వ్యవస్థ కదలాలి.. అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాలి!**
గాంధీ జయంతి నాడు డ్రైడే అనేది కేవలం ప్రభుత్వ క్యాలెండర్లకు, ప్రకటనలకే పరిమితమైతే చట్టంపై సామాన్యుడికి నమ్మకమే లేకుండా పోతుంది. బస్తీల్లోని పేద, కార్మిక వర్గాల శ్రమను దోచుకుంటూ వారి బలహీనతలను సొమ్ము చేసుకుంటున్న ఈ అక్రమ సిండికేట్‌పై ఉన్నతాధికారులు ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. స్థానిక సిబ్బంది ప్రమేయం లేకుండా ప్రత్యేక నిఘా బృందాలతో సింగరేణి కాలనీ, నందనవనం తదితర ప్రాంతాల్లో తక్షణమే మెరుపు దాడులు నిర్వహించాలి. కేవలం క్వార్టర్లు అమ్ముతున్న చిరు వ్యాపారులను మాత్రమే కాకుండా, వారికి టోకుగా మద్యం సరఫరా చేసిన వైన్‌షాపుల లైసెన్సులను రద్దు చేసి, సిండికేట్ సూత్రధారులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినప్పుడే వ్యవస్థపై భయం పుడుతుంది.

# హాలియాలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్**
హాలియా: హాలియా గ్రేటర్ వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హాలియా ప్రధాన కూడలిలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ స్వాతంత్ర్య ఉద్యమంలో చేసిన పోరాటాలు, సమాజంలో ఆయన చేపట్టిన సంస్కరణలు, అహింసా మార్గంలో దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు.
జయంతిని పురస్కరించుకుని వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ సభ్యులు అరటిపండ్లు, పాలు, బ్రెడ్ పంపిణీ చేసి సేవా కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో హాలియా గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షులు కేశ శేఖర్, కార్యదర్శి అంకిశెట్టి రమేష్, కోశాధికారి చిట్టిప్రోలు సురేందర్, జోన్ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు, రీజియన్ చైర్మన్ గందే మహేష్, జిల్లా ఇన్‌చార్జి బచ్చు సతీష్, అంతర్జాతీయ కార్యక్రమాల సమన్వయకర్త కొండూరు శోభన్ బాబు, పాంపాటి వెంకటేశం, వనిత క్లబ్ అధ్యక్షురాలు నిర్మలాదేవి, కార్యదర్శి నీలా ఉష, కోశాధికారి నీలా పద్మ, రీజియన్ కార్యదర్శి కుక్కడపు ఝాన్సీ లక్ష్మి, వనిత క్లబ్, వాసవి క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సి.సి.షరాఫ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం, విశేష స్పందన...

**- పేదలు ఉచిత వైద్య శిబిరాల ను సద్వినియోగం చేసుకోవాలి :**
**- కాచిగూడ సి.సి.షరాఫ్ మెమోరియల్ హాస్పిటల్ ట్రస్టీలు ఎన్.సుకుమార్, ఎన్. గాయత్రి**





**ట్రైనెట్ న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 02:**
ఉచిత వైద్య శిబిరాలతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుం దని, పేదలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కాచిగూడ సి.సి. షరాఫ్ మెమోరియల్ హాస్పిటల్ ట్రస్టీలు ఎన్.సుకుమార్, ఎన్.గాయత్రి అన్నారు. కాచిగూడ సి.సి.షరాఫ్ మెమో రియల్ హాస్పిటల్ వ్యవస్థాపకులు దివం గత నందిని రమేష్ గాంధీ 23వ వర్ధంతి సందర్భంగా శు క్రవారం హాస్పిటల్ లో ని ర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరా నికి విశేష స్పందన లభించింది. ఈ కార్య క్రమానికి హాస్పిటల్ ట్రస్టీలు ఎన్.సుకు మార్, ఎన్. గాయత్రిలు ముఖ్య అతిథు లుగా హాజరై హాస్పిటల్ జనరల్ మేనేజ ర్లు ఎ. సోమారెడ్డి, పిఎస్ఎన్ మూర్తి, శేషాద్రిలతో కలిసి నందిని రమేష్ గాంధీ చిత్రప టానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆసుపత్రి ప్రాం గణంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి, మాట్లాడుతూ.. పేద రోగులకు మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా కాచిగూడలోని సీసీ షరాఫ్ మెమోరియల్ ట్రస్ట్ హాస్పిట ల్ నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. అనుభవ జ్ఞులైన డాక్టర్లచే పేదలకు అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ ఆసుపత్రు ల్లో అందుతున్న మాదిరిగానే వైద్య సేవ లు అందిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఏటా మేము ఉచిత వైద్య శిబిరం పేద ప్రజలకు అందించడం ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో ము ఖ్యంగా బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వ హించి, ఆర్థోపెడిక్, జనరల్, మహిళలకు సంబంధిత వ్యాధులకు, కీళ్ల, గుండె సం బంధిత వ్యాధులకు, అనుభవజ్ఞులైన అయిన డాక్టర్ల చే వైద్య పరీక్షలు నిర్వ హించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ వైద్య శిబి రంలో సుమారుగా 800 మందికి ఉచి తంగా వైద్య సేవలు పొందారు. ఈ కార్య క్రమంలో డాక్టర్లు, హాస్పిటల్ అడ్మినిస్టేట్ ఇంచార్జ్ శివశంకర్, హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ నిర్మూలనకు ప్రపంచ దేశాలు ఏకతాటిపైకి రావాలి

**-అంతర్జాతీయ లాయర్ డా. కరణం రాజేష్ కుమార్**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 02 :**
ప్రపంచవ్యాప్తంగా సైబర్ నేరాలు తీవ్రమైన సమస్యగా మారుతున్న నేపథ్యంలో, వాటిని కేవలం తగ్గించడమే కాకుండా పూర్తిస్థాయిలో అరికట్టేందుకు ప్రపంచ దేశాలన్నీ ఏకతాటిపైకి వచ్చి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని అంతర్జాతీయ లాయర్, ఇంటర్నేషనల్ లీగల్ ప్రాసెసింగ్ యూనిట్ (ఐఎల్పీయూ) డైరెక్టర్ డా. కరణం రాజేష్ కుమార్ పేర్కొన్నారు. సైబర్ నేరాలు దేశాల సరిహద్దులు దాటి జరుగుతున్నందున ఒక్క భారతదేశం మాత్రమే కాకుండా ప్రపంచ దేశాలన్నీ కలిసి ఒక ఉమ్మడి తీర్మానం, అంతర్జాతీయ ప్రోటోకాల్ మరియు సమన్వయ కార్యాచరణ విధానాన్ని రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థికంగా వెనుకబడిన దేశాల ప్రజలు సైబర్ నేరాల వల్ల తీవ్రంగా నష్టపోకుండా ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ వంటి వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సంబంధిత ప్రభుత్వ శాఖలు, అంతర్జాతీయ సంస్థలు మరియు వివిధ దేశాలకు చెందిన సైబర్ నిపుణులు సమన్వయంతో పనిచేసి, ఆధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ ) సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సైబర్ నేరాలను ముందుగానే గుర్తించి నిరోధించే వ్యవస్థలను అభివృద్ధి చేయాలని తెలిపారు.సైబర్ క్రైమ్ ప్రభావాన్ని తగ్గించడం మాత్రమే లక్ష్యంగా కాకుండా, సైబర్ నేరాలకు అవకాశం లేకుండా చేయగల బలమైన అంతర్జాతీయ వ్యవస్థను రూపొందించే దిశగా ప్రపంచ దేశాలు ముందుకు సాగాలని డా. కరణం రాజేష్ కుమార్ అభిప్రాయపడ్డారు. సైబర్ నేరాలకు అంతర్జాతీయ సంబంధాలు, డిజిటల్ నెట్‌వర్క్‌లు సరిహద్దులు దాటిన లావాదేవీలతో సంబంధం ఉండే అవకాశం ఉన్నందున దేశాల మధ్య వేగవంతమైన సమాచార మార్పిడి, పరస్పర సహకారం మరియు సాంకేతిక సమన్వయం అత్యంత అవసరమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 2 తేదీన నిర్వహించిన "నైట్ వాక్ అవేర్‌నెస్" కార్యక్రమంలో అంతర్జాతీయ లాయర్ డా. కరణం రాజేష్ కుమార్ తన బృందంతో కలిసి పాల్గొన్నారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, డిజిటల్ లావాదేవీలు తదితర అంశాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. సురక్షితమైన డిజిటల్ వినియోగంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు.
ఈ సందర్భంగా ఐఎల్పీయూ
చీఫ్ లీగల్ అడ్వైజర్ శ్రీ రాపోలు భాస్కర్ మాట్లాడుతూ, సైబర్ నేరాల నియంత్రణ ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను అభినందిస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ, న్యాయ నిపుణులు, సాంకేతిక నిపుణులు, ప్రజలు సమిష్టిగా పనిచేసినప్పుడే సైబర్ నేరాలపై సమర్థవంతమైన నియంత్రణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బద్దం రఘువీర్ రెడ్డి, సైమన్ సుధాకర్, శ్రీరాం, వంశిక, అడ్వకేట్ రోహిణి, సురేష్‌తో పాటు ఐఎల్పీయూ సభ్యులు హైకోర్టు న్యాయవాదులు పాల్గొన్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని ఐఎల్పీయూ ప్రతినిధులు పేర్కొన్నారు.

# జాతిపిత మహాత్మాగాంధీ హింసకు పాల్పడకుండా,

**హైద్రాబాద్ , త్రినేత్ న్యూస్, అక్టోబర్,2.**
జాతిపిత మహాత్మాగాంధీ హింసకు పాల్పడకుండా, శాంతి మార్గంలో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని మన దేశం నుండి తరిమికొట్టారని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. మహాత్మా గాంధీ 157 వ జయంతి ని పురస్కరించుకుని శుక్రవారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సికింద్రాబాద్ లోని ఎమ్ జి రోడ్డులో గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పూలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ జీవితం మనందరికీ ఎంతో ఆదర్శప్రాయమైనదన్నారు.
గాంధీజీ మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి 'సత్యం', 'అహింస' అనే రెండు బలమైన ఆయుధాలను ఎంచుకున్నారని చెప్పారు. మహాత్మా గాంధీ ఆశయాలైన సత్యం, అహింస, శాంతి మార్గాలను మన జీవితంలో పాటించడమే మనం ఆయనకు అందించే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో కవాడిగూడా సర్కిల్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ పుష్పలత, హార్టికల్చర్ అధికారి రాజిరెడ్డి, మాజీ కార్పొరేటర్ లు అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, అత్తిలి అరుణ గౌడ్, టి.మహేశ్వరి, కిరణ్మయి, డివిజన్ అధ్యక్షులు అత్తిలి



శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, శ్రీనివాస్ గౌడ్, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, తలసాని ధర్మేందర్ యాదవ్, కిషోర్, ఆంజనేయులు, నార్ల దీపక్ గుప్త, గణేష్, సతీష్, శేఖర్, ఆరీఫ్, ప్రేమ్, చంద్రప్రకాష్, జయరాజ్, అబ్బాస్, రాజు, విఠల్, అడ్డు తదితరులు ఉన్నారు.

**గాంధీ హాస్పిటల్ వద్ద**
జాతిపిత మహాత్మా గాంధీ 157 వ జయంతిని గాంధీ హాస్పిటల్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరై గాంధీ విగ్రహం వద్ద పూలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కుర్మ హేమలత, పద్మారావు నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, లక్ష్మీపతి, అంబులెన్స్ సురేష్, కొత్తూరు వెంకట్, వెంకటరమణ, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, అంబికా, కౌసల్య, దుర్గ తదితరులు ఉన్నారు.

# స్వచ్ఛత--సుపరిపాలనకు ఆహార, ప్రజా పంపిణీ శాఖ ప్రత్యేక చర్యలు

**ప్రత్యేక ప్రచారం--6 కింద శుభ్రత కోసం 949 ప్రాంతాల గుర్తింపు**
**సమీక్షకు 44 వేలకుపైగా ఫైళ్లు**
**ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2 (త్రినేత్ న్యూస్):**
పెండింగ్ అంశాల పరిష్కారానికి ఆహార, ప్రజా పంపిణీ శాఖ (డీఎఫ్‌పీడీ) తన అనుబంధ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థలతో కలిసి 'ప్రత్యేక ప్రచారం--6'ను ముమ్మరంగా నిర్వహిస్తోంది. 'స్వచ్ఛతను వ్యవస్థీకరించడం--పెండింగ్ అంశాలను తగ్గించడం' అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.
కార్యాలయాల్లో పరిశుభ్రత, రికార్డుల సమర్థ నిర్వహణ, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, ఈ-వ్యర్థాలతోపాటు పనికిరాని వస్తువుల తొలగింపు, కార్యాలయ విధానాల సరళీకరణపై ఈ ప్రచారంలో ప్రధానంగా దృష్టి సారించారు. తద్వారా సమర్థమైన, ప్రజా కేంద్రీకృత పాలనను మరింత బలోపేతం చేయాలని శాఖ లక్ష్యంగా పెట్టుకుంది.
శుభ్రత కోసం 949 ప్రాంతాలు
ఆహార, ప్రజా పంపిణీ శాఖతోపాటు దాని అనుబంధ కార్యాలయాల్లో శుభ్రపరిచేందుకు మొత్తం 949 ప్రాంతాలను గుర్తించారు. కార్యాలయాల్లో స్థలాన్ని సమర్థంగా






వినియోగించడంతోపాటు ఆదాయం సమకూర్చేందుకు పనికిరాని వస్తువులు, ఈ-వ్యర్థాలను గుర్తించి తొలగించే ప్రక్రియను కూడా చేపట్టారు.
పెండింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి
పెండింగ్ వ్యవహారాలను వేగంగా పరిష్కరించే కార్యక్రమంలో భాగంగా పార్లమెంట్ సభ్యుల నుంచి అందిన 13 వినతులు, 691 ప్రజా ఫిర్యాదులు, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన ఐదు అంశాలు, ప్రజా ఫిర్యాదులకు సంబంధించిన 17 అప్పీళ్లను గుర్తించారు. వీటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.
44,175 ఫైళ్ల సమీక్ష
రికార్డుల సమగ్ర నిర్వహణ కార్యక్రమంలో భాగంగా 31,117 భౌతిక ఫైళ్లు, 13,058 ఈ-ఫైళ్లను సమీక్ష కోసం గుర్తించారు. వీటిలో కాలం చెల్లిన 3,875 ఫైళ్లను ఇప్పటికే పరిశీలించి, తొలగించేందుకు ఎంపిక చేశారు.
ప్రస్తుతం ప్రధానమంత్రి కార్యాలయానికి సంబంధించిన వినతులు, నిబంధనలు--ప్రక్రియల సరళీకరణ అంశాలు, అంతర్ మంత్రిత్వశాఖల సూచనలు ఏవీ పెండింగ్‌లో లేవని అధికారులు తెలిపారు. అయితే కొత్తగా వచ్చే అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు.
నిర్దేశిత గడువులోగా ప్రత్యేక ప్రచారం--6 లక్ష్యాలన్నింటినీ సాధించి, తమ కార్యాలయాల్లో సామర్థ్యం, పరిశుభ్రత, సుపరిపాలనను మరింత పటిష్ఠం చేస్తామని ఆహార, ప్రజా పంపిణీ శాఖ తెలిపింది.

# గాంధీజీ జీవితం ప్రపంచానికే ఆదర్శం

**ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు**

**హైదరాబాద్, అక్టోబర్ 2 (త్రినేత్ న్యూస్):**
భారత స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించి, అహింసా మార్గంలో దేశానికి స్వేచ్ఛను అందించిన జాతిపిత మహాత్మా గాంధీ జీవితం ప్రపంచానికే ఆదర్శమని పలువురు వక్తలు పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని శ్రీ త్యాగరాయ గానసభ, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం గానసభలోని కళావేదికలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.
'ఎందరో మహానుభావులు--మధుర స్మృతులు' కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ సభకు ప్రముఖ సాహితీవేత్త, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు ఆచార్య నాళేశ్వరం శంకరం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీ త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళా వి.ఎస్. జనార్దనమూర్తి సభకు అధ్యక్షత వహించారు.




స్వర కేసరి శ్రీనాథరావు, గాయకుడు డి.ఎం.వి. సుబ్బారావు విశిష్ట అతిథులుగా, గానసభ పాలకమండలి సభ్యుడు బండి శ్రీనివాస్ ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.
అహింస, సత్యాగ్రహం, శాంతి, సామరస్యం వంటి గాంధీజీ




సిద్ధాంతాలు నేటి సమాజానికి ఎంతో అవసరమని వక్తలు తెలిపారు. యువత మహాత్ముడి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం గాంధీజీకి ఇష్టమైన గీతాలు, దేశభక్తి గేయాలతో నిర్వహించిన సంగీత కార్యక్రమం ప్రేక్షకులను ఆకట్టుకుంది.

# ఆహార నాణ్యత విషయంలో జాగ్రత్తలు పాటించాలి

**సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, త్రినేత్ న్యూస్, అక్టోబర్ 02 :**
ఆహార నాణ్యత విషయంలో జాగ్రత్తలు పాటించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రాంతాల వారీగా అక్కడి అలవాట్లకు అనుగుణంగా బ్రేక్‌ఫాస్ట్ తయారు చేయాలని సీఎం సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ నివాసంలో హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులు కలిశారు. సీఎం సమక్షంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ కోసం హరే కృష్ణ ఫౌండేషన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. జున్నా సోలార్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, చైన్ ల్యాబ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నాగర్‌కర్నూల్, వికారాబాద్‌లలో ఆధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు ఈ సంస్థలు సహకారం అందించనున్నాయి. నాగర్‌కర్నూల్‌లో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ కోసం రూ. 5.17 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరే కృష్ణ ఫౌండేషన్‌కు జున్నా సోలార్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎండీ శేఖర్ రెడ్డి, సీఈవో అనిల్ బాబు అందించారు. వికారాబాద్‌లో ఆధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రూ. 4 కోట్ల చెక్కును హరే కృష్ణ ఫౌండేషన్‌కు చైన్ ల్యాబ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి సమంత డే, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్ కుమార్ లు అందజేశారు.
ఈ సందర్భంగా నిధులు అందించిన సంస్థల ప్రతినిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు.
కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రిన్సిపల్



సెక్రటరీ శ్రీధర్, హరే కృష్ణ ప్రతినిధి సత్య గౌర చంద్ర దాస్ స్వామీజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,
ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల ట్రాక్ రికార్డును నిర్వహించాలని ససీఎం సూచించారు.
విద్యార్థుల శారీరక పెరుగుదల, విద్యా పురోగతి వంటి అంశాలను ఎప్పటికప్పుడు రికార్డు చేయాలన్నారు. ఆహారంలో ఇచ్చే పదార్థాల క్యాలరీలను లెక్కించడానికి యాప్‌లను ఉపయోగించుకోవాలని చెప్పారు. బ్రేక్‌ఫాస్ట్ వల్ల విద్యార్థులు సమయానికి పాఠశాలకు చేరుకుంటారని సీఎం పేర్కొన్నారు. సెంట్రల్ కిచెన్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేస్తాం సీఎం స్పష్టం చేశారు.
జీవితకాలం కొనసాగే కార్యక్రమం ఇదని దీన్ని
అత్యంత జాగ్రత్త వహించాలన్నారు. నవంబర్ 30లోగా సెంట్రల్ కిచెన్లు పూర్తి అయ్యేలా చూడాలని సూచించారు. డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి సెంట్రల్ కిచెన్ల ప్రారంభం కావాలన్నారు. సెంట్రల్ కిచెన్లను విద్యార్థులు సందర్శించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ప్రధానికి అందిన జ్ఞాపికల ఈ-వేలం గడువు అక్టోబర్ 31 వరకు పొడిగింపు

**ఎనిమిదో విడత వేలంలో ఢిల్లీకి సంబంధించిన 30 జ్ఞాపికలు**
**'నమామి గంగే' ప్రాజెక్టుకు వేలం ద్వారా సమకూరే నిధులు**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2 (త్రినేత్ న్యూస్):**
ప్రధానమంత్రికి వివిధ సందర్భాల్లో బహుమతులుగా అందిన అరుదైన జ్ఞాపికలు, కళాఖండాల ఈ-వేలం గడువును అక్టోబర్ 31, 2026 వరకు పొడిగించారు. 'పీఎం మెమెంటోస్' పేరుతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఇది ఎనిమిదో విడత.



ఈసారి దేశ రాజధాని ఢిల్లీ ప్రత్యేకతలను ప్రతిబింబించే 30 విభిన్న జ్ఞాపికలను వేలంలో ఉంచారు. వీటిని కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆన్‌లైన్‌లో బిడ్లు దాఖలు చేయవచ్చు. ఈ వేలం ద్వారా సమకూరే మొత్తాన్ని 'నమామి గంగే' ప్రాజెక్టుకు అందజేయనున్నారు.
వేలంలో ఉంచిన వస్తువుల్లో వివిధ కళాఖండాలు, ఆధ్యాత్మిక వస్తువులు, హస్తకళా ఉత్పత్తులు, సంస్థలకు సంబంధించిన జ్ఞాపికలు, ప్రజా విజయాలకు గుర్తుగా అందించిన అపురూప వస్తువులు ఉన్నాయి. ఇవి ప్రత్యేకమైన జ్ఞాపకాలుగా నిలిచేలా విభిన్న కళారూపాలు, సంప్రదాయాలను ప్రతిబింబిస్తున్నాయి.

**వేలంలో ప్రత్యేక ఆకర్షణలు**
ఢిల్లీకి సంబంధించిన మొత్తం 30 జ్ఞాపికల్లో తొమ్మిది ఫొటో ఫ్రేములు, తొమ్మిది ప్రత్యేక జ్ఞాపికలు, ఆరు విగ్రహాలు, శిల్పాలు ఉన్నాయి. వీటితోపాటు రెండు ఢిల్లీ మెట్రో నమూనాలు, క్రీడలకు సంబంధించిన జ్ఞాపిక, ఒక చిత్రపటం, కళలు--హస్తకళలకు సంబంధించిన వస్తువులు తదితరాలను కూడా వేలంలో ఉంచారు.

# నీటి పొదుపు పంటల వైవిధ్యీకరణపై పల్లెర్ల రైతులకు అవగాహన



**యాదాద్రి భువనగిరి, అక్టోబరు02/త్రినేత్ న్యూస్:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామం శుక్రవారం రోజు పల్లెర్ల గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో రైతులకు ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపిక, పంటల వైవిధ్యీకరణ, తేమ సంరక్షణ, నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్స్ వినియోగం, ప్రకృతి వ్యవసాయంపై వ్యవసాయ విస్తరణ అధికారి ముప్పిడి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు. నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, పరిస్థితులకు అనుగుణంగా పప్పుధాన్యాలు,నూనెగింజలు, చిరుధాన్యాలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను అధీకృత విక్రయ కేంద్రాల నుంచే కొనుగోలు చేసి, నాణ్యత, గడువు తేదీ తదితర వివరాలను పరిశీలించడంతో పాటు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని తెలిపారు. ఎరువులు, పురుగు మందులను సిఫారసు చేసిన మోతాదులోనే వినియోగించాలని, నేలలో తేమను సంరక్షించే పద్ధతులను పాటించాలని సూచించారు. వ్యవసాయ శాఖ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తండ మంజుల నర్సింహా గౌడ్, మాజీ జెడ్పీటీసీ కోడిత్యాల నరేందర్ గుప్తా, ఉప సర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, రామలక్ష్మయ్య,మల్లారెడ్డి,నర్సిరెడ్డి,గోపాల్,ముసలయ్య,రైతులు, గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా తిమ్మాపురంలో విబిజీ రామ్ జీ గ్రామ సభ

**గాంధీ చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించిన సర్పంచ్ కొస్న లక్ష్మికిష్టయ్య యాదవ్**




**యాదాద్రి భువనగిరి, అక్టోబరు02/త్రినేత్ న్యూస్:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో గ్రామ పంచాయతీలో గాంధీ జయంతి సందర్భంగా సర్పంచ్ కొస్న లక్ష్మికిష్టయ్య యాదవ్ అధ్యక్షతన విబిజీ రామ్ జీ గ్రామసభ నిర్వహించడం జరిగింది. సభ ప్రారంభానికి ముందు గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు 2026-27 మరియు2027- 28 ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే పనుల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొస్న లక్ష్మికిష్టయ్య యాదవ్, ఉప సర్పంచ్ బట్టు మహేష్, వార్డు నెంబర్స్ బొంత సుజాత, కొస్న శైలజ, పంచాయతీ కార్యదర్శి ఆంబోజు శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ నోముల రవిందర్ రెడ్డి,విబికే ఎన్ సరిత,విబిజీ రామ్ జీ కూలీలు మరియు రైతులు ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది.


edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136